




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

4-7-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 154 పేజీలు: 10+4 వెల: 6.50









రేవంత్ మిత్ర మండలి - తెలంగాణ



ఉత్తరప్రదేశ్‌లోని మధురలో భారీ వర్షాలకు నడుములోతు నీటిలో అవస్థలు పడుతున్న ప్రజలు

# విక్రయించిన ఇడి

>> రూపాయలకు పైగా ఆస్తులను జప్తు చేసిన ఇడి తాజాగా కంపెనీ ఎండి తన అవసరాల కోసం కొనుగోలు చేసిన ప్రైవేట్ జెట్ విమానాన్ని ప్రభుత్వ రంగ సంస్థ ద్వారా ఈ వేలం ద్వారా విక్రయించగా మూడు కోట్ల రూపాయలు వచ్చింది. ఇందుకోసం మూడుసార్లు ఇడి టెండర్లను పిలిచింది. ఈ విమానాన్ని అమర్‌దీప్ కౌర్ 14 కోట్ల రూపాయ లకు ప్రిస్టేజ్ జెట్ అనే కంపెనీ నుంచి కొన్నాడు. ఇదే విమానం ద్వారా అమర్ దీప్ కౌర్ సహా కంపెనీ అధికారులు పలువురు హైదరాబాద్ నుంచి దుబాయ్ పారిపోయారు. వీరిలో కొందరిని ఇడి, మరికొందరిని సిఐడి అరెస్టు చేసింది. కాగా కంపెనికి చెందిన కొందరు మెడికల్ ఎమ్మర్జన్సీ పేరిట గత మార్చి నెలలో మొదట బేగంపేట్‌కు వచ్చారు. ఈ విషయం ఇడి అధికారులకు తెలియ గానే విమానంలో వున్న వారిని అరెస్టు చేసేందుకు వెళ్లగా వారు విమా నాన్ని దుబాయ్‌కు మళ్లించేందుకు ప్రయత్నించగా పౌర విమానయాన అధికారులు దీనిని బలవంతంగా శంషాబాద్ విమానాశ్రంలో దించేశారు. దీని తరువాత ఈ విమానంలో వున్న వారిని ఇడి అరెస్టు చేసి విమానాన్ని జప్తు చేసింది. అప్పటి నుంచి ఈ విమానం శంషాబాద్ విమానాశ్రయంలోనే వుంది. దీనిని ఇడి అధికా రులు వేలంవేయగా ఓ ప్రైవేటు కంపెనీ మూడు కోట్ల రూపాయలకు ఖరీదుచేసింది. ఈడబ్బులను ఫాల్కన్ కంపెనీబాధితులకు అందజే స్తామని ఇడి అధికారులు తెలిపారు. కాగా ఒక కేసు లో ఇడి అధికారులు ఒక విమానాన్ని వేలం వేయడం దేశంలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.

# 'సాంస్కృతిక విందు'

>> టెక్నాలజీ రంగాల్లో కుదిరిన ఒప్పందాల ద్వారా, ప్రపంచ ఆరోగ్య భద్రతకు కూడా దోహదం చేస్తాయని తెలిపారు. జపాన్ నుంచి భారత్‌కు 10 లక్షలకోట్ల పెట్టుబడులను ఆకర్షించడం, రానున్న దశాబ్ద కాలంలో దేశంలో పనిచేస్తున్న జపాన్ కంపెనీల సంఖ్యను రెట్టింపు చేయడమేనని స్పష్టం చేశారు. దేశంలో నిరంతరంగా జరుగుతున్న సంస్కరణలు వ్యాపారం చేసే సౌలభ్యాన్ని మెరుగుపరిచాయని, ఈ అవకాశాన్ని జపాన్ కంపెనీలు కూడా సద్వినియోగం చేసుకోవచ్చునని మోడీ పేర్కొన్నారు. ఇంధన ఆర్థిక భద్రతలపై ఉమ్మడి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు మోడీ పేర్కొన్నారు. "ఆర్థిక భద్రత కోసం మేమిప్పుడు ఒక ఉమ్మడి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేశాం. దీని ద్వారా, సెమీకండక్టర్లు, క్వాంటం టెక్నాలజీ, అధునాతన మెటీరియల్స్ వంటి వ్యూహాత్మక రంగాల్లో సరఫరా గొలుసులను బలోపేతం చేస్తాం. నేటి అనిశ్చిత యుగంలో, ఆర్థిక, ఇంధన భద్రత ప్రాముఖ్యతను భారత్, జపాన్ దేశాలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు దేశం అంతటా 1000 బయోగ్యాస్, సేంద్రియ ఎరువుల ప్లాంట్లను స్థాపించ డంలో భారత్ జపాన్ బయోగ్యాస్ చొరవ మాకు సహాయపడుతుంది. ఇది మా గోబర్‌ధన్ చొరవను మరింత బలోపేతం చేస్తుంది. గ్రామాల్లో సుస్థిరత, శ్రేయస్సు, గ్రామీణ జీవనోపాధికి కొత్త ఊపునిస్తుందని మోడీ పేర్కొన్నారు.

**సంతూర్ వాయించిన జపాన్ ప్రధాని**

జపాన్‌ప్రధాని గౌరవార్థం హైదరాబాద్ హౌస్‌లో ఏర్పాటుచేసిన ప్రత్యేక విందు సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేసారు. ఈసందర్భంగా ప్రధానిమోడీ భారత్‌లోని విశేష ప్రాచుర్యం ఉన్నవాయిద్యం సంతూర్‌ను వాయించాలని కోరారు. ముందు తకైయిచి కొంత తటపటా యించినా ప్రధానిమోడీ ముందుగా తాను సంతూర్‌ను వాయించి తదనం తరం తకాయిచి ప్రోత్సహించడంతో ఆమె సంతూర్‌ను వాయించి ఆనందం వ్యక్తంచేసారు. తకాయిచి సంతూర్ వాయిస్తుండగా ప్రధానిమోడీతో సహా అక్కడున్న అతిథులందరూ చపట్లతో జపాన్ ప్రధానిని అభినందించారు.

## ఉచిత పత్తి విత్తనాలకు

# 19 జిల్లాలు ఎంపిక

### 50,950 మంది రైతుల గుర్తింపు

### ప్రభుత్వ ప్రతిపాదనలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్, జూలై 3, ప్రభాతవార్త :** తెలంగాణలో పత్తి సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో పత్తి ఉత్పాదకతను భారీగా పెంచడంతో పాటు సాగు నాణ్యతను మెరుగుపరిచే లక్ష ్యంతో ప్రభుత్వం ఒక విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన రైతులకు పూర్తి ఉచితంగా బీటీ హైబ్రిడ్ పత్తి విత్తనాలన్ను అందించే భారీ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వ్యవసాయ శాఖ అధికారవర్గాల వివరాలప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా నిధులు సమకూరుస్తూ అమలు చేస్తున్న జాతీయ పత్తి ఉత్పాదకత పథకం కింద ఈ విత్తనాల పంపిణీని చేపట్టనున్నారు. రాష్ట్రంలో పత్తి రైతులను ఆదుకునేం దుకు తెలంగాణ ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పత్తి సాగుకు అత్యంత అనుకూలమైన వాతావరణం, భూములు ఉన్న 19 జిల్లాలను ఈప్రత్యేక ఉచితవిత్తనాల పంపిణీ పథకానికి ఎంపిక చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, దళారీల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు విత్తనాలు చేరేలా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంది. ఆయా గ్రామాల్లోని రైతు వేదికల ద్వారానే ఈ ఉచిత విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేయనున్నారు. ఈ పథకం కింద ఎంపికైనజిల్లాలు రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, సూర్యా పేట, యాదాద్రి భువనగిరి, నల్గొండ, ఖమ్మం, జనగామ, వరంగల్, నారాయణపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, జోగులాంబ గద్వాల, కరీంనగర్, నిర్మల్, ఆదిలాబాద్, కుమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల ఉన్నాయి. ఈ పథకం కింద అర్హులైన ఒక్కో రైతుకు గరిష్ఠంగా రెండున్నర ఎకరాల సాగుకు సరిపడా హైబ్రిడ్ విత్తనాలను పూర్తిగా ఉచితంగా ఇస్తారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 50,950మంది రైతులను లబ్ధిదారులుగా గుర్తిం చారు. వీరికోసంసుమారు 6.33 లక్షల పత్తివిత్తనాల ప్యాకెట్లను వ్యవసాయ శాఖ సిద్ధంచేసింది. దీని ద్వారా రాష్ట్రంలో అదనంగా 1.27 లక్షల ఎకరాల్లో మేలు రకం పత్తి సాగు జరగనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రైతులపై పైసా భారం పడకుండా అమలు చేస్తున్న ఈ విత్తన పంపిణీ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ.57.02 కోట్ల భారీ సబ్సిడీని భరిస్తున్నాయి. ఈ నిధులలో 60 శాతం వాటాను కేంద్ర ప్రభుత్వం, మిగిలిన 40 శాతం వాటాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నాయి. కాగా కేవలం పత్తి విత్తనాలే కాకుండా, పంట ఆరోగ్యకరంగా ఎదిగేందుకు అవసరమైన ప్లాంట్ గ్రోత్ రెగ్యులేటర్లు, పర్యావరణానికి హాని చేయని వేప నూనె ఆధారిత పురుగుమందులను కూడా రైతులకు భారీ రాయితీ ధరలపై అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# బిఆర్ఎస్ అప్పు 8లక్షల కోట్లు

>> అప్పులను సమర్థవంతంగా నిర్వహించి, రాష్ట్ర ఆర్థిక భారాన్ని తగ్గించే దిశగా ప్రజాప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ఒకవైపు నెలనెలా ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తూనే రైతు భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించడం వల్లే ఇదంతా సాధ్యమవుతోందని స్పష్టం చేశారు. "కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టుల కోసం కార్పొరేషన్ల పేరుతో భారీగా అప్పులు తీసుకున్నారు. అప్పట్లో ఆ అప్పులను రైతులే కడతారని, పన్నుల ద్వారా వసూలు చేస్తామని చెప్పారు. కానీ ఇప్పుడు ఆ అప్పులను, వడ్డీలను చెల్లించేది ఎవరు? రాష్ట్ర ప్రభుత్వం కాదా? ప్రజల పన్నులతోనే కదా ఈ భారాన్ని మోస్తున్నాం? వాటన్నింటినీ అప్పులుగా చూపించకుండా గత పాలకులు రాష్ట్రాన్ని మోసం చేశారు" అని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పారదర్శకంగా ప్రజల ముందుంచుతున్నామని, వ్యవస్థలను ప్రక్షాళన చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం చెల్లిస్తున్న ప్రతి రూపాయి వెనుక ప్రజల కష్టం ఉందని, దీనిని ప్రతి ఒక్కరూ సీరియస్‌గా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణిపై ప్రతిపక్ష నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని తప్పుబట్టారు. సింగరేణి ఆస్తులు, వనరులు రాష్ట్రానివని. పదేళ్ల మీ పాలనలో సింగరేణికి కొత్తగా ఒక్క కోల్ బ్లాక్‌నైనా తీసుకువచ్చారా అని ప్రశ్నించారు. కనీసం ఉత్పత్తి అయిపోయి మూతపడిన మైనింగ్ బ్లాకులకు బదులుగా కొత్తవి తేగలిగారా అని నిలదీశారు. భద్రాద్రి, యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులను భారీగా విస్తరించినా వాటికి అవసరమైన బొగ్గు గనులను మాత్రం ఎందుకు సమకూర్చలేదన్నారు. కేంద్రం వేలం వేసిన కోల్ బ్లాకుల్లో పాల్గొని సింగరేణికి ఆ గనులను ఎందుకు దక్కించుకోలేదని అడిగారు. రాష్ట్రంలో బొగ్గు కొరత సృష్టించి, విద్యుత్ ప్రాజెక్టులను సంక్షోభంలోకి నెట్టడమే మీ ఉద్దేశ్యంగా కన్పిస్తోందని పేర్కొన్నారు. సింగరేణి కాలరీస్‌లో 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందంటూ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమన్నారు. సింగరేణి అస్తిత్వం, కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేందుకు చేస్తున్న దుష్ప్రచారమని మండిపడ్డారు. సింగరేణి సంస్థలో ఎటువంటి అక్రమాలకు తావులేదని, సంస్థ భద్రత కోసం అత్యున్నత స్థాయి జియోఫెన్సింగ్ వ్యవస్థ ఉందని స్పష్టం చేశారు. కోయగూడెం, సత్తుపల్లి3 వంటి బొగ్గు బ్లాకులను సింగరేణికి దక్కకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడంలో గత సర్కార్ పాత్ర ఉందన్నారు. దాదాపు 65 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలున్న సత్తుపల్లి3 బ్లాకును ప్రైవేటు వారికి ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. సింగరేణిని ఆర్థికంగా దెబ్బతీసి, థర్మల్ పవర్ ప్రాజెక్టులకు బొగ్గు కొరత సృష్టించి, ప్రైవేటు వ్యక్తుల నుంచి బొగ్గు కొనుగోలు చేయాలన్నదే గత ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచన అని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తుంటే, ప్రతిపక్షాలు అబద్ధపు ప్రచారంతో సంస్థ ప్రతిష్టను మంటగలుపుతున్నారని విమర్శించారు. సింగరేణిలో వ్యవస్థలు చాలా పటిష్టంగా ఉన్నాయని, ఒక్క కేజీ బొగ్గు కూడా అక్రమంగా బయటకు వెళ్లే అవకాశం లేదు. ప్రతిపక్షాలు పదే పదే బొగ్గు మాయమైందని చేస్తున్న ఆరోపణలను ప్రభుత్వం సవాలుగా తీసుకుందన్నారు. ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని సింగరేణి విజిలెన్స్ డైరెక్టర్‌ను ఆదేశించినట్లు చెప్పారు. అలాగే సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సౌకర్యాల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేని ప్రతిపక్షం రాజకీయ లబ్ధి కోసం దిగజారి మాట్లాడుతోందని మండిపడ్డారు. గత పదేళ్లలో ఇరిగేషన్, రోడ్ల నిర్మాణాల పేరుతో ఎస్ఎస్ఆర్ రేట్లు పెంచిన మీరు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలు తినే ఆహారానికి గానీ, వారి కాస్మెటిక్ ఛార్జీలకు గానీ రేట్లు ఎందుకు పెంచలేదన్నారు. డైట్ ఛార్జీలను ఆరు నుంచి తొమ్మిది నెలల పాటు పెండింగ్‌లో పెట్టి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసిన ఘనత గత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం బాధ్యత చేపట్టిన తర్వాత హాస్టళ్ల నిర్వహణను పూర్తిగా ప్రక్షాళన చేశామని వివరించారు. పిల్లల కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామన్నారు. డైట్ ఛార్జీలను ప్రతి నెలా మొదటి వారంలోనే అందేలా స్ట్రీమ్ లైన్ చేసినట్లు వెల్లడించారు. నాణ్యతతో కూడిన దుస్తులు, షూస్, పుస్తకాలను ఓపెన్ టెండర్ల ద్వారా పారదర్శకంగా అందిస్తున్నామన్నారు. టెండర్ విలువ రూ. రూ.1,142 కోట్లు ఉంటే, గతంలో రూ.2,000 కోట్ల మేర దోపిడీ జరిగిందని ఆరోపించారని, ఇప్పుడు రూ.3,000 కోట్లు అని నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రతి పనిని పారదర్శకంగా నిర్వహిస్తోందని, నిరాధారమైన ఆరోపణలతో రాష్ట్రాన్ని, సమాజాన్ని ఇబ్బందులకు గురిచేసే కార్యక్రమాలు ఆపాలని సూచించారు. తెలంగాణ ప్రజల ఆస్తిని, కార్మికుల చెమటను కాపాడే బాధ్యత తమదని, అబద్ధాల పునాదులపై రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ప్రతిపక్ష నాయకుడిగా ఉంటూ సభకు రాకుండా, బాధ్యత లేకుండా విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని తెలిపారు.

# ఎండుతున్న వరినార్లు, నాట్లు

>> జిల్లాల్లో రైతులు నార్లు వేసినప్పటికీ, తగినంత తేమ లేక మొలకెత్తకముందే లేదా మొలకెత్తిన తర్వాత ఎండిపోతున్నాయి. రాష్ట్రంలోని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉండగా వర్షాభావ పరిస్థితులు పంటలను దెబ్బతీస్తున్నాయి. ఎగువ ప్రాంతమైన జనగామ జిల్లాలో భూగర్భ జలాలు పాతాళంలోకి పడిపోయాయి. కొన్నిచోట్ల పత్తి గింజలు మొలకెత్తిన తర్వాత వర్షాలు లేక ఎండిపోయాయి. రైతులు రెండోసారి విత్తనాలు కొనుగోలు చేసి మళ్లీ నాటాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. మరికొన్ని చోట్ల మొలకెత్తిన పంటను కాపాడుకునేందుకు సాగునీటి వనరులున్న రైతులు బోర్లు, డ్రిప్, స్ప్రింకర్లతో నానా పాట్లు పడుతుండగా, వర్షాధారంగా పంటలు వేసేవారు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. జనగామ జిల్లా సహా మహబూబాబాద్, భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో సాధారణ వర్షపాతంలో సగం కూడా నమోదు కాలేదు. జూన్‌లో అంతంత మాత్రంగా కురిసిన వానలకు కొందరు రైతులు పత్తి, మొక్కజొన్న వేసినా ఆ తర్వాత వరుణుడు మొహం చాటేయడంతో మొలకెత్తిన పంటలు సైతం ఎండిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులు ట్యాంకర్ల ద్వారా నీరు తెచ్చి ఎండిపోతున్న పంటలకు ప్రాణం పోసే ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే సిద్దిపేట జిల్లాలో రుతుపవనాల లోటు కారణంగా విత్తనాలు నాటే కార్యకలాపాలు దెబ్బతిన్నాయి. ఇక్కడ ఇప్పటివరకు కేవలం 60 వేల ఎకరాల్లో మాత్రమే సాగు జరిగింది. జూన్ 30 వరకు జిల్లాలో 49 శాతం వర్షపాతం లోటు నమోదు కావడంతో, రైతులు పంటలను మళ్లీ వేయాల్సి వస్తుందేమోనని భయపడుతున్నారు. విత్తనాలు నాటిన వారు అవి ఇంకా మొలకెత్తక వర్షం కోసం ఎదురుచూస్తున్నారు, సుదీర్ఘకాలంగా వర్షాభావం కొనసాగడం వల్ల, రెండోసారి విత్తనాలు నాటవలసి వస్తుందేమోనని రైతులు భయపడుతున్నారు. అనంతగిరి జలాశయం, రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్‌లలో సాగునీటి అవసరాలకు సరిపడా నీరు లేనందున, వరి నారుమడులు, నాట్లుతో ఎండిపోతుండటంతో పాటు, ఇతర పంటల విత్తనాలు మొలకలు రాని పరిస్థితి ఎదుర్కొంటున్నట్లు పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే జనగామ జిల్లాలో నీటి మట్టాలు తగ్గిపోవడంతో బోర్ల కింద సాగు చేసిన పత్తి, మొక్కజొన్న పంటలకు పైపులు, స్ప్రింక్లర్లు, ట్యాంకుల ద్వారా నీరు అందిస్తూ ప్రాణం పోస్తున్నారు. నర్మెట, పాలకుర్తి మండలాల్లో వర్షాలు లేక 25 నుండి 30 శాతం వరకూ మాత్రమే పత్తి విత్తగా, సగానికి పైగా మొలకెత్తలేదని రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. లింగాలఘనపురంలో మొలక దశలోనే భూమిలో ఉన్న పత్తి గింజలు రైతులు స్ప్రింక్లర్లతో తడిపి కాపాడుకుంటున్నారు. స్టేషన్‌ఘనపూర్‌లో జూన్ తొలి వారంలో వేసిన పత్తి విత్తనాలు మొలకెత్తకపోవడంతో రైతులు మళ్లీ విత్తనాలు కొనుగోలు చేసి రెండో సారి విత్తుతున్నారు. ఇదే పరిస్థితి పలు జిల్లాల్లో నెలకొనడంతో రైతాంగం తీవ్ర ఆందోళనలు చెందుతున్నారు.

# నేను పారిపోలేదే..

>> బిఆర్ఎస్ హయాంలో చేసిన మూడు రకాల అప్పులు, బకాయిలు కలిపి 8,21,651 కోట్లకు రుణం చేరిందనీ కార్పొరేషన్లు తెచ్చిన అప్పులతో మాకు సంబంధం లేదు, మేం తేలేదని చెపుతున్నారనీ ఆయన విమర్శించారు. మీరు అప్పులు తేకపోతే ప్రభుత్వ ఖజానా నుంచి ఎందుకు చెల్లించారు.. కాళేశ్వరం, పాలమూరు కోసం అప్పులు తెస్తే వాటిని రైతులతో కట్టిస్తారా? మిషన్ భగీరథ పేరుతో తెచ్చిన అప్పులు ఎవరు కడతారు..? మంచి నీళ్లు తాగుతున్న ప్రజలతో కట్టిస్తారా..? అని జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు,కనీసం మీడియాను పిలిచి కెసిఆర్ మాట్లాడాలనీ ఆయన డిమాండ్ చేశారు. నేను ప్రెస్ క్లబ్‌కు సాయంత్రం వస్తా అక్కడైనా చర్చకు సిద్ధం. రుజువు చేయపోతే ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తారా బిఆర్ఎస్ పార్టీని కెసిఆర్ రద్దు చేస్తారా అనిసవాల్ చేశారు.. నా రాజీనామా ప్రభావం రాష్ట్రమంతా ఉంది, నేను మాటకు కట్టుబడి ఉండే వ్యక్తిని అంటూ ఆయన దుయ్యబట్టారు. హరీష్ రావు వస్తానని అన్నాడు కాబట్టే అమరవీరుల స్థూపం వద్దకు వస్తానని చెప్పాననీ ఆయన వివరించారు.తెలంగాణ భవన్ కు రాలేదన్న వంక చూపించి విమర్శిస్తున్నారనీ, నేను అబద్దాలు చెప్పను, నా ఆత్మగౌరవాన్ని ప్రశ్నించలేరు అని అన్నారు. ఆత్మ గౌరవం కోసం ప్రభుత్వ ఉద్యోగానికి నేను గతంలో రాజీనామా చేశాను ఉద్యోగానికి వెళ్లకుండా ఊరు వెళ్లి వ్యవసాయం చేసుకున్నాను అని గతంను గుర్తుచేసుకొన్నారు. మీ లాగా అడ్డగోలుగా సంపాదించలేదు,అడ్డగోలు మాటలు మాట్లాడి ఆరోపణలు చేస్తే ఖబద్దార్ అని హెచ్చరించారు. పాలమూరు పౌరుషమా, కల్వకుంట్ల పౌరుషమా, తన్నీరు పౌరుషమో చెప్పాలనీ ఆగ్రహం వ్యక్తంచేశారు. నేను తోకముడిచేవాడిని కాదు, నాకు పదవులు ముఖ్యం కాదు,ఆత్మగౌరవం ముఖ్యం అని అన్నారు.

## జూపల్లి రాజీనామా చేయాల్సిందే..

>> జూపల్లి సంగతి. మొదలేమో తెలంగాణ భవన్ అన్నడు.. తర్వాత అమరవీరుల స్థూపం అన్నడు.. ఇప్పుడేమో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ అంటుండని గుర్తు చేశారు నన్ను, కెటిఆర్‌ను చర్చకు రమ్మన్నాడు.. ఇప్పుడు కెసిఆర్‌ను రావాలంటున్నాడని ఆరోపించారు.2023 డిసెంబర్ నుండి 2026 జూన్ వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్బీఎం కింద తెచ్చిన అప్పు రూ.1,86,087 కోట్లు అయితే.. ఆయన నాకు రాసిన ఉత్తరంలో రూ.1,77,058 కోట్లు అని చెప్తుండు. మరి ఆ 10 వేల కోట్లు ఎక్కడికి పోయినయని ప్రశ్నించారు.మార్చి 18, 2026 నాడు అసెంబ్లీలో నేను గట్టిగా నిలదీస్తే రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మా ప్రభుత్వం 27 నెలల్లో చేసిన అప్పు రూ. 3,47,294 కోట్లు అని అసెంబ్లీ సాక్షిగా చెప్పిండు. ఇందులో ఏది నిజం అని హరీష్ రావు ప్రశ్నించారు. సంగమేశ్వర-బసవేశ్వర ప్రాజెక్టు ద్వారా నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును అటకెక్కించి సంగారెడ్డి జిల్లాకు తీవ్ర అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ, బిసిల అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్.. ఇప్పుడు ఉన్న భూములనే లాక్కుంటోందని,మహిళలకు నెలకు రూ.2500, వృద్ధులకు రూ.4000 పెన్షన్, ఫీజు రీయింబర్స్ మెంట్, పీఆర్సీ.. ఇలా ఏ ఒక్క హామీని రేవంత్ ప్రభుత్వం నెరవేర్చలేదని,మూసీ సుందరీకరణ పేరుతో హడావుడి చేస్తున్న ప్రభుత్వం మల్లన్నసాగర్ గురించి ఎందుకు మాట్లాడటం లేదని, ఆ మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు తాగునీరు, మూసీకి నీళ్లు వెళ్తున్నాయంటే అది కేసీఆర్ , బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషే నని అన్నారు.సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టులకు నిధులు ఇవ్వకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపడుతామని మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరించారు.

## వారం - వర్జ్యం

04-07-2026, శనివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, ఆరుద్ర కార్తె
చవితి మ.12.37,
ధనిష్ఠ మ.1.41
వర్జ్యం : రా.9.19-రా.11.01
దు.కా.5.39-7.19
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** వేదిని లెక్క చేయక బాధ్యతలు నిర్వహించి మంచి వ్యక్తిగా పేరు పొందు తారు. క్రీడల యందు రాణిస్తారు.

**వృషభం:** రాబోయే కాలములో చెల్లించ వలసిన ధనమును గూర్చి, ఇప్పుడే ఘర్షణ పడవద్దు. స్థలాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** అత్యంత కఠినమైన ప్రతిష్ఠాత్మక మైన వ్యవహారాలను మధ్య వర్తులకు అప్పగిస్తారు. ఆరోగ్యం జాగ్రత్త అవసరం.

**కర్కాటకం:** ప్రముఖులను కలుసుకొని కీలక విషయాలపై చర్చిస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి.ఆస్తి వివాదాలు తీరి లబ్ధిని పొందుతారు.

**సింహం:** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. వస్త్రలాభం.

**కన్య :** మీ ఆత్మీయులతో సమాలోచనలు చేసి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారు. అధిక శ్రమ చేయకుండానే లక్ష్యసాధనను సాధిస్తారు.

**తుల:** ముఖ్యమైన పత్రములను పోగొట్టు కొనటం వంటి సమస్యలు సాంకేతిక ఇబ్బందులు సంభవించకుండా జాగ్రత్తలు పాటించండి.

**వృశ్చికం:** కొద్దిపాటి మనస్పర్థలు, చర్చలు వంటివి ఇబ్బందిని కలిగించినా, ముఖ్యమైన కార్యక్రమాలను పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** దూరప్రాంత ప్రయోజనాలు కలిసి వస్తాయి. అన్ని పనులు సకాలంలో పూర్తిచేస్తారు. వాహనసౌఖ్యం కలదు.

**మకరం:** తాత్కాలిక ప్రయోజనముల కొరకు మీకు ఇష్టంలేకపోయినా కొందరితో కలిసి పనిచేయవలసి వస్తుంది. వస్త్రలాభం.

**కుంభం:** నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వ్యవహారాలలో సన్నిహితుల సాయం అందుకుంటారు.

**మీనం:** కుటుంబంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వివిధ సమాచార సాధనము లను వినియోగించుకొని విజయాలను సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



శుక్రవారం మొదటి బ్యాచ్ అమర్‌నాథ్ యాత్రికులను జాగ్రత్తగా పరిశీలిస్తున్న సెక్యూరిటీ అధికారులు

# నేడు మిడ్జిల్‌కు సిఎం రేవంత్ రెడ్డి

>> హైదరాబాద్ నుంచి ముఖ్యమంత్రి ప్రత్యేక హెలికాప్టర్‌లో నాగర్‌కర్నూల్ జిల్లాకు బయలుదేరుతారు. 12.30కు ఉర్కొండపేట హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి ఆంజనేయస్వామి గుడికి వెళ్లి స్వామి వారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేస్తారు.ఆలయ అభివృద్ధి పనులకు సిఎం భూమి పూజ చేసి శంకుస్థాపన చేయనున్నారు. ఆలయ ఆవరణలో తన తొలి రాజకీయ ప్రయాణంలో వెంట నడిచిన ఆనాటి అనుచరులు, ముఖ్య నేతలు, ఆనాటి పెద్దలతో మాటామంతీ జరపనున్నారు. వారితో కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ఉర్కొండపేట నుంచి రోడ్డు మార్గంలో మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్‌కు సిఎం బయలుదేరుతారు.2.45 గంటలకు మిడ్జిల్ మండలం వెల్జాల ఎక్స్‌రోడ్‌కు చేరుకుని దివంగత స్థానిక సీనియర్‌నేత గోపాల్‌రెడ్డి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరిస్తారు. అక్కడి నుంచి మిడ్జిల్ బహిరంగ సభాప్రాంగణంలో వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ, శంకుస్థాపనలు చేయనున్నారు. సాయంత్రం 3.15 గంటలకు మిడ్జిల్‌లో జరిగే బహిరంగ సభలో సిఎం ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.2006లో మిడ్జిల్ జడ్పీటీసీగా గెలిచి ప్రజాప్రతినిధిగా రాజకీయాల్లో తొలి అడుగు వేసిన రేవంత్ రెడ్డి, 20 యేళ్ల ప్రజా ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటున్న వేళ అదే నేలపై ముఖ్యమంత్రిగా ప్రజలకు తన కృతజ్ఞతలు తెలపనున్నారు. జడ్పీటీసీ నుంచి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ, టిపిసిసి అధ్యక్షుడు, తెలంగాణ ముఖ్యమంత్రి స్థాయి వరకు సాగిన తన ప్రస్థానంలో మిడ్జిల్ ప్రజల ఆశీర్వాదం కీలకమని భావిస్తున్నారు.

# ఆకస్మిక విజిట్ చేస్తా

>> భవనం, జడ్జిల నివాస సముదాయ భవనాల నిర్మాణాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 16 పనులు పూర్తయ్యాయని సిఇలు రాజేశ్వర్ రెడ్డి, నర్సింగ్ రావు వివరించగా.. అక్కడ ఆర్ అండ్ బి తరుపున నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతలు చూస్తున్న ఇంజనీర్ల సంఖ్యను పెంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 డిసెంబర్ నాటికి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అట్లాగే ఉస్మానియా జనరల్ ఆసుపత్రి పనుల్లో ఇంకా వేగం పెరగాలని,ఇది కూడా డిసెంబరు 2027 వరకు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభానికి సిద్ధం అయిందని,అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్, నిమ్స్ విస్తరణ, వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మాణ పనులు వేగవంతం చేసి అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా పని చేయాలని అధికారులను ఆదేశించారు. బాసర, భద్రాచలం ఆలయ నిర్మాణ పనుల పురోగతి,గోదావరి పుష్కరాల కోసం ఆర్ అండ్ బి ఏర్పాట్లపై మంత్రి ఆరా తీశారు.సంబంధిత ఆయా శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఆర్ అండ్ బి తరుపున నిర్మాణ పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించుకొని పని చేయాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఈఎన్సి జయ భారతి,అన్ని విభాగాల సి.ఇ లు. బి.వి రావు,రాజేశ్వర్ రెడ్డి,ధర్మారెడ్డి, వసంత్ నాయక్,వనజ,రాజేందర్,నర్సింగ్ రావు పలువురు ఆర్ అండ్ బి ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ఐటిఐ, పాలిటెక్నిక్‌లు

>> యేటివ్స్ (శక్తి)గామారుస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటివరకు పరిశ్రమల శాఖ పరిధిలో ఉన్న యంగ్‌ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బాధ్య తలను నూతనంగా ఏర్పాటైన శక్తిశాఖకు బదిలీ చేసింది. రాష్ట్రం లోని అన్ని ఐటిఐలు, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు ఇకపై యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి రానున్నాయి. రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కళాశాలలనుకూడా ఈ స్కిల్స్ వర్సిటీ పరిధిలోకి తీసుకురానున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో పాలిటెక్నిక్, స్కిల్స్‌యూనివర్సిటీల్లో కొనసాగుతున్న ప్రవే శాల ప్రక్రియకు ఈ నూతన సంస్కరణలవల్ల ఆటంకం కలగదని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

**చర్లపల్లి జైలులో ఐటిఐ..**

ఖైదీలకు వృత్తి నైపుణ్యాలు నేర్పి, వారు సమాజంలోకి తిరిగి వచ్చిన తర్వాత స్వయం ఉపాధి పొందేలా చేయడమే లక్ష ్యంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శక్తి శాఖ ఆధ్వర్యంలో చర్లపల్లి సెంట్రల్ జైలు ఆవరణలో కొత్త ఐటిఐని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ కార్యపురి దాసరి హరిచందన ఉత్తర్వులు జారీ చేశారు.

# 5 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు విడుదల

### రికార్డు స్థాయిలో నిధులు: మంత్రి తుమ్మల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై3:** రైతుభరోసా నిధులు విడుదల కొనసాగుతోంది. శుక్రవారం నాలుగోరోజు 5 ఎకరాల వరకు నిధులు విడుదలయ్యాయి. ఇవాళ 4.41 లక్షల మంది రైతుల ఖాతాలకు నిధుల బదిలీ చేసింది. రైతుల ఖాతాల్లో రూ.1,188 కోట్లు జమ చేసింది. ఇప్పటివరకు 65.76 లక్షల మంది రైతులకు రైతుభరోసా నిధులు జమ అయ్యాయి. రైతు భరోసా నిధులను రైతు ఖాతాలలో వేయడంలో రేవంత్ సర్కార్ మరోసారి రికార్డు సృష్టించిందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఒక ప్రకటనలో జూన్ 30 న రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం మొదలు పెట్టిన కేవలం 4 రోజులలోనే రూ. 6590.37 కోట్లను జమ చేసినట్టు తెలిపారు.రైతుభరోసా పథకం కింద ఈ రోజు నాలుగో విడతలో 4 నుండి 5 ఎకరాలకు వరకు ఉన్నన రైతుల ఖాతాల్లో శుక్రవారం రూ. 1188 కోట్లను నేరుగా జమ చేసినట్లు వెల్లడించారు. ఈ విడతలో 4.41 లక్షల మంది రైతులు ఈ సాయాన్ని పొందారని తెలిపారు. ఇప్పటివరకు రైతుభరోసా పథకం కింద మొత్తం 65.76 లక్షల మంది రైతుల ఖాతాలకు రూ.5402.37 కోట్ల సహాయాన్ని ప్రభుత్వం విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు.

# అప్పులపై దుష్ప్రచారం..

## మంత్రి జూపల్లికి హరీశ్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 3:** మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు.. మంత్రి జూపల్లి కృష్ణారావుకు బహిరంగ లేఖ రాశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో చేసిన ప్రసంగాల వీడియోలు, ఆర్బీఐ గణాంకాలు సహా పలు ఆధారాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు పంపినట్లు వెల్లడించారు. హరీశ్‌రావు లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం.. బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ల పాలనలో తీసుకున్న రుణాలు, ప్రభుత్వ హామీతో తీసుకున్న రుణాలు కలిపి మొత్తం రూ.4.17 లక్షల కోట్లేనని అసెంబ్లీలో వివరించినట్లు తెలిపారు. ఆ లెక్కలపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని అప్పుడే ప్రకటించానని గుర్తుచేశారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబరు నుంచి 2026 జూన్ వరకు రూ.1,77,058 కోట్ల అప్పు చేసినట్లు మంత్రి జూపల్లి తన లేఖలో పేర్కొన్నారని తెలిపారు. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం 2026 జూన్ 30 నాటికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పు రూ.1,86,067 కోట్లుగా ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. మరోవైపు, 2026 మార్చి 18న అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రభుత్వం చేసిన ఎఫ్ఆర్బిఎం, ఇతర అన్ని రకాల రుణాలు కలిపి రూ.3,47,294 కోట్లుగా ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. బిఆర్ఎస్ తమ లెక్కలను మార్చడం లేదని, కాంగ్రెస్ మాత్రం సందర్భానుసారంగా అప్పుల అంకెలను మారుస్తోందని విమర్శించారు. తమ అంచనాల ప్రకారం వివిధ మార్గాల ద్వారా ప్రస్తుత ప్రభుత్వం సుమారు రూ.4.5 లక్షల కోట్ల అప్పులు చేసిందని హరీశ్‌రావు ఆరోపించారు. ఈ అంశానికి సంబంధించిన అసెంబ్లీ వీడియోలు, ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు, ఆర్బీఐ అధికారిక గణాంకాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు పంపినట్లు తెలిపారు. వాటిని పరిశీలించి వాస్తవాలను తెలుసుకోవాలని కోరిన హరీశ్‌రావు, ఇకనైనా అప్పుల అంశంలో తప్పుడు ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు.

మాసెల్ గత వారంరోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

4-7-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 154 పేజీలు: 10+4 వెల: 6.50

ఖమేనీ అంత్యక్రియలకు ఇరాన్ విస్తృత ఏర్పాట్లు 5లో

రోగికి ఒకేసారి ఐదు అవయవాల మార్పిడి సక్సెస్

# బిఆర్ఎస్ అప్పు 8లక్షల కోట్లు

## కెసిఆర్ హయాంలో అప్పుల ఊబిలో మునిగిన తెలంగాణ

## కాంగ్రెస్ వచ్చాక చేసిన రుణం రూ. 1.77లక్షల కోట్లు మాత్రమే

## సింగరేణిపై విషప్రచారం ఆపండి

## బొగ్గు ఎక్కడా మాయం కాలేదు.. ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ

## హాస్టళ్ల నిర్వహణ పూర్తి ప్రక్షాళన: డిప్యూటీ సిఎం భట్టి



శుక్రవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతున్న డి.సిఎం భట్టి. చిత్రంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**హైదరాబాద్, జూలై 3, ప్రభాతవార్త:** మిగులు రాష్ట్రాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పలా మార్చిందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క విమర్శించారు. ఎఫ్ఆర్‌బిఎం పరిమితికి లోబడి చేసిన, కార్పొరేషన్ల పేరుతో తీసుకున్న ప్రభుత్వ గ్యారంటీ రుణాలు, ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, డిస్కంల బాకీలు ఇలా అన్ని రకాల కలిపితే మొత్తం రూ. 8,21,651 కోట్ల మేర అప్పులను చేసిందని ఆరోపించారు. హైదరాబాద్ సచివాలయంలో శుక్రవారం మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ అప్పులకు సంబంధించి కేవలం రెండున్నరేళ్లలోనే తమ పభుత్వం అసలు, వడ్డీల రూపంలో రూ.2,08,681 కోట్లను బ్యాంకులకు చెల్లించిందని స్పష్టం చేశారు. కేవలం రూ. 3 లక్షల కోట్లే అప్పు చేశామని హరీష్‌రావు అబద్ధాలు చెబితే మరి ఆ భారీ మొత్తం దేనికో వారే సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. కార్పొరేట్ బ్యాంకుల వద్ద 10 నుంచి 10.5 శాతం వరకు భారీ వడ్డీతో అప్పులు తెచ్చి రాష్ట్రంపై పెనుభారం వేసిందని చెప్పారు. తమ పభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ఆ అప్పులను డెబిట్ రీస్ట్రక్చరింగ్ ప్రక్రియలోకి తీసుకువచ్చిందని చెప్పారు.

దీనివల్ల 2025-26 నుంచి 2031-32 మధ్య కాలంలో చెల్లించాల్సిన రూ.34,058 కోట్ల రుణ భారాన్ని, రూ.11,915 కోట్లకు తగ్గించామని చెప్పారు. దీని ద్వారా రాష్ట్రానికి రూ.22,142 కోట్లు ఆదా జరిగిందని అన్నారు. ఆర్థిక విధ్వంసానికి పాల్పడి అప్పులు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, ఆ అస్తవ్యస్త పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రతిష్టను కాపాడాలన్న ఉద్దేశంతోనే ఇంతకాలం మౌనంగా ఉన్నామని, కానీ అబద్ధపు ప్రచారాలు పెరగడంతో వాస్తవాలను బయటపెట్టాల్సి వచ్చిం దని తెలిపారు. అడ్డగోలుగా చేసిన >>2



శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీ ఇచ్చిన విందులో సంతూర్ వాయిస్తున్న జపాన్ ప్రధాని సనాయె తకాయిచి

## జపాన్ ప్రధానికి మోడీ 'సాంస్కృతిక విందు'

### సంతూర్ వాయించిన తకాయిచి

### 10 బిలియన్ డాలర్ల జపాన్ పెట్టుబడులు: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జులై 3:** భారత్ జపాన్ దేశాల మధ్య పెట్టుబడి భాగస్వామ్యం క్రమంగా బలపడుతోందని మోడీ అన్నారు. గడిచిన యేడాది కాలంలో సుమారు 120 కొత్త వ్యాపార ఒప్పందాలు కుదిరాయని, వీటి ద్వారా 10 బిలియన్ డాలర్లకు పైగా జపాన్ పెట్టుబడులు భారతదేశానికి రానున్నాయని స్పష్టం చేశారు. ఫైనాన్షియల్ సర్వీసెస్ ఏజెన్సీల మధ్య కుదిరిన ఒప్పందం, మూలధనం, పెట్టుబడుల ప్రవాహాన్ని మరింత సులభతరం చేస్తుందని మోడీ అభిప్రాయపడ్డారు. ఢిల్లీలోని హైదరాబాద్ భవన్‌లో జరిగిన ప్రత్యేక భేటీ అనంతరం మోడీ జపాన్ ప్రధాని సనాయే తకాయిచి గౌరవార్థం విందు ఇచ్చారు. ముందుగా జరిగిన భేటీలో ప్రధానంగా ఫార్మాస్యూటికల్స్, వైద్య పరికరాలు, బయో >>2

# వాడి వేడిగా మాటల తూటాలు

## నేను పారిపోలేదే.. నేనన్నమాటలకు కట్టుబడి ఉన్నా అంకెల గారడీ మీదే..

### హరీష్‌నుద్దేశించి మంత్రి జూపల్లి



**హైదరాబాద్,జులై 3,ప్రభాతవార్త:** నేనెక్కడికీ పారిపోలేదు. పారిపోయే లక్షణం నాకు లేదు. నా మాటకు కట్టుబడి ఉన్నాను. ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్‌లాగా కెటిఆర్, హరీశ్ వ్యవహరిస్తున్నారనీ రాష్ట్ర అబ్కారి,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సిఎల్‌పి కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ నేను నా మాటకు కట్టుబడి ఉన్నాను తాము చేసిన అప్పులు మూడు లక్షల పదిహేడు వేల పదిహేను కోట్లు అని ఒక సారి, 3,85,340 కోట్లు మాత్రమే అని మరోసారి కెటిఆర్ పరమానందశిష్యుల లెక్కల వలే చెబుతున్నారనీ, మరోవైపు హరీష్‌రావు 4 లక్షల 26 వేల 99 కోట్ల అప్పు అని ఒక సారి,4 లక్షల 17 వేల 496 మాత్రమే అని అంకెలగారడి చేస్తున్నారనీ ఆయన విమర్శించారు. అప్పులపై హరీష్ రావు, కెటిఆర్ అసెంబ్లీలో మాట్లాడిన దానికి కట్టుబడి ఉన్నారా,నా మాటకు కట్టుబడి ఉన్నా రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నా అని జూపల్లి సవాల్ విసిరారు. కెసిఆర్, కెటిఆర్ హరీష్‌రావు రాతపూర్వకంగా సమాధానం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. అప్పుల వివరాలు ఆ ముగ్గురికి వాట్సాప్, మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా సీల్డ్ కవర్‌లో పంపుతున్నాననీ తెలిపారు. >>2

## జూపల్లి రాజీనామా చేయాల్సిందే.. పూటకో సవాలా? సిఎం చేప్పేదొకటి, మంత్రి చెప్పేది మరోటి - హరీష్ రావు



**సంగారెడ్డి బ్యూరో జులై 3 ప్రభాతవార్త :** చీము, నెత్తురు ఉంటే మంత్రి జూపల్లి రాజీనామా చేయాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం సంగారెడ్డిలో సంగారెడ్డి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం, సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, మంత్రుల అబద్ధాలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఎమ్మెల్యేలు మాణిక్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, శశిధర్ రెడ్డి, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ జూపల్లి కృష్ణారావు మళ్లీ ప్రెస్ మీట్ పెట్టిండు. నిన్న వాళ్లు గోల్ కొడుదాం అనుకుంటే సెల్ఫ్ గోల్ అయిపోయిందని హరీష్ రావు అన్నారు.మొన్న సవాల్‌విసిరి నిన్న తోక ముడిచి నాకు వాట్సాప్‌లో ఒక ఉత్తరం పెట్టిండు. పూటకో సవాలు.. రోజుకో అడ్రస్ లెక్క ఉంది >>2



## నేడు మిడ్జిల్‌కు సిఎం రేవంత్ రెడ్డి

### 20 యేళ్ల రాజకీయ ప్రస్థానానికి జన్మనిచ్చిన నేలకు వందనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై3:** ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శనివారం నాగర్ కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పర్యటించనున్నారు. ప్రజా ప్రతినిధిగా తన తొలి విజయానికి వేదికైన మిడ్జిల్ మండలానికి సిఎం హోదాలో వెళ్లనున్న ఈపర్యటన రాజకీయంగా, భావోద్వేగంగా ప్రత్యేకత సంతరించుకుంది. తనకు రాజకీయ జన్మనిచ్చిన నేలపై ప్రజలకు కృతజ్ఞతలు తెలపడంతోపాటు పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేయనున్నారు. శనివారం ఉదయం 11.45 గంటలకు >>2

## 5వేల పోలీసు ఉద్యోగాల భర్తీకి అనుమతి

### ఉత్తర్వులు జారీ చేసిన సర్కార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై 3:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5వేల పోలీసు ఉద్యోగాల భర్తీకి అనుమతి ఇస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో సివిల్ ఎస్ఐ-148, సాయిధ బలగాల ఎస్ఐ-14, స్పెషల్ పోలీస్ ఎస్ఐ-12,సిపిఎల్ ఎస్ఐ-3, ఫింగర్ ప్రింట్ బ్యూరో ఎఎస్ఐ-23 పోస్టులు ఉన్నాయి. వీటితో పాటు సివిల్ కానిస్టుబుల్-3,697,సాయుధ బలగాల కానిస్టేబుల్-1052, పోలీస్ రవాణా శాఖలో పిటిఓ(డ్రైవర్లు)-20, సిపిఎల్ కానిస్టేబుల్- 24, పోలీస్ రవాణా శాఖలో మెకానిక్ (పిటిఓ) పోస్టు- 7 ఉన్నాయి. పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లో 5వేల పోస్టుల భర్తీకి అనుమతి ఇస్తూ ఆర్థికశాఖ స్పెషల్ సెక్రటరీ సిక్తా పట్నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఒకే గొడుగు కిందకు ఐటిఐ, పాలిటెక్నిక్‌లు

### మారిన కార్మిక శాఖ పేరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై3:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి రంగాల్లో పరిపాలనా సంస్కరణలకు శ్రీకారంచుట్టింది. ఇందులో భాగంగా ప్రస్తుత కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ పేరును డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్ హ్యూమన్ క్యాపిటల్ అండ్ నాలెడ్జ్ ట్రైనింగ్ ఇనిషి >>2

# ఆకస్మిక విజిట్ చేస్తా



## నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై తగిన చర్యలు

## 6న కరీంనగర్ జిల్లాలో హ్యామ్ రోడ్లకు శంకుస్థాపన: మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, జులై 3,ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆర్ అండ్ బికి చెందిన వివిధ ప్రాజెక్టుల్లో టెక్నికల్ నాలెడ్జ్ ఉండి,మనసుపెట్టి పనిచేసే కమిట్మెంట్ ఉన్న ఇంజనీర్లను నియమించాలనీ,పనుల పురోగతిలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తన దృష్టికివస్తే, ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోనని, కఠిన చర్యలు తప్పవని ఇకనుంచి ఆకస్మిక విజిట్ చేసి అధికారుల ఉదాసీతకు కఠిన చర్యలు ఉంటాయనీ ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు పనుల పురోగతిపై డా.బి.ఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సెక్రటేరియట్‌లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆ శాఖ ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై నెలలో 10 పాకేజిల పనులు ప్రారంభించేసుకొంటామని ప్యాకేజి -2లోని నల్లగొండ-మహబూబ్‌నగర్‌పనుల్లో వేగం పెంచాలని ఆయన సూచించారు. వర్షాకాలం తరువాత మూడు షిఫ్టుల్లో రోడ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.కార్మికుల సంఖ్య పెంచి, నిర్మాణ సంస్థతో సమన్వయం చేసుకుంటూ పనుల్లో వేగం పెంచాలని మంత్రి వారిని ఆదేశించారు.

ఈనెల 6న కరీంనగర్ జిల్లాలో చేపట్టే హ్యామ్, సిఆర్ఎఫ్ రోడ్ల పనులకు ఆ జిల్లా మంత్రులు,స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. అందుకు సంబంధిత ఏర్పాట్లు చూడాలని సిఇలు బి.వి రావు, వసంత్ నాయక్‌లను మంత్రి ప్రత్యేకంగా ఆదేశించారు. హైకోర్టు నూతన భవనం ఉస్మానియా ఆసుపత్రి డిసెంబరు 2027కు పూర్తిచేసి ప్రారంభోత్సవంకు సిద్ధంచేయాలని ఆయన ఆదేశించారు.రాజేంద్ర నగర్‌లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన హై కోర్టు >>2




# రాష్ట్రంలో 3 రోజులు భారీ వర్ష సూచన

## ఉత్తర, ఈశాన్య జిల్లాల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త :** తెలంగాణలో రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురవనున్నాయి. ముఖ్యంగా రాష్ట్రంలోని ఉత్తర, ఈశాన్య జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు, మెరుపులు, ఈదురుగాలుల సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం వాయువ్య బంగాళాఖాతంలో, ఉత్తర ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరానికి ఆనుకుని ఏర్పడిన అల్పపీడనం ప్రస్తుతం మరింత చురుకుగా మారింది. దీనికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి సుమారు 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని, రాబోయే రెండు రోజుల్లో ఇది మరింత బలపడే అవకాశం ఉందని పేర్కొంది. దీని ప్రభావంతో తెలంగాణలో వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. రాష్ట్రంలోని కొన్ని ఉత్తర జిల్లాల్లో ఒకటి లేదా రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 5న కూడా ఇదే పరిస్థితి కొనసాగనుంది. ఉత్తర జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఉత్తర, ఈశాన్య జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

## ఫాల్కన్ స్కాం

### కంపెనీ ప్రైవేట్ జెట్‌ను ఇ-వేలంలో విక్రయించిన ఇడి



**హైదరాబాద్, జూలై 3, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఫాల్కన్ కంపెనీ గోల్ మాల్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కంపెనీ ఎండి అమర్‌దీప్ కౌర్‌కు చెందిన ప్రైవేట్ జెట్ విమానం హాకర్ 800ఎ (ఎన్935హెచ్)ను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) అధికారులు ఈ వేలంద్వారా విక్రయించారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ కేంద్రంగా ఏర్పాటైన ఈ కంపెనీ దేశ వ్యాప్తంగా వేలాది మందిని నిండా ముంచి 850 కోట్ల రూపాయలను దోచుకుని ఉడాయించడం తెలిసిందే. దీనిపై మొదట సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి విచారించగా ఆ తరువాత సిఐడికి బదలాయించడం విదితమే. ఈ కేసును ఓవైపు సిఐడి విచారిస్తుండగా మరో వైపు మనీలాండరింగ్ కోణంలో ఇడి వేరుగా విచారిస్తోంది. ఈ క్రమంలోనే ఫాల్కన్‌కు చెందిన 200 కోట్ల >>2



# ఎండుతున్న వరినార్లు, నాట్లు

## మొలకెత్తని విత్తనాలు

## దెబ్బతింటున్న పత్తి, మొక్కజొన్న

## ట్యాంకర్లతో ప్రాణంపోసే యత్నం

## వర్షాల కోసం అన్నదాత ఎదురు చూపులు

**హైదరాబాద్, జూలై 3, ప్రభాతవార్త:** సూపర్ ఎల్‌నినో కారణంగా నైరుతి రుతుపవనాలు విస్తరించకనెలకొన్న వర్షాభావ పరిస్థితులు పంటల సాగుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. రాష్ట్రంలో రుతుపవనాల బలహీనం, వర్షాభవ పరిస్థితులు, భూగర్భ జలాలు అడుగంటి పోవడం, రిజర్వాయర్లలో నీటి నిల్వలు లేకపోవడం వంటి కారణాలతో ఖరీఫ్ పంటల సాగుకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఖరీఫ్ సీజను ప్రారంభమై నెల రోజులు దాటినా వర్షాలు ఆశించిన స్థాయిలో వర్షాలు కురియకపోవడంతో పలు జిల్లాల్లో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. రాష్ట్రంలోని ఖమ్మం, వరంగల్, జనగామ, నల్లగొండ, మహబూబాబాద్, భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ తదితర జిల్లాల్లోని పలు మండలాల్లో వర్షాభావ ప్రభావం స్పష్టంగా కన్పిస్తోంది. వర్షాలు తగినంత లేకపోవడంతో, బోర్లలో నీరు తగ్గడంతో నాట్లు వేయడా నికి సిద్ధం చేసిన నారు మడులు ఎండిపోతున్నాయి. పత్తి, మొక్కజొన్న తదితర పంటలు నీరు లేక దెబ్బతింటున్నాయి. మరోపక్క వేసిన నాట్లు నీరు లేక మొలకలు రాని పరిస్థితి నెలకొంది. చాలా >>2

వార్త

మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.

- సెయింట్ థెరిస్సా

# కాయకష్టానికి కర్పూర తైలం

విధి విధానాల మార్పులతో పాత ఉపాధి పథకం కొత్త ఉపాధి పథకంగా కొత్త పేరుతో బయటికొచ్చేసింది. ఏ పథకమైనా ఏలిన వారు ఉద్దేశ్యం ఒకటైతే దాని అమలులో విఫలమవడం తథ్యమంటూ విపక్షాల శాపనార్థాలతో వెలుగు చూడటం కద్దు! మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకాన్ని కొన్నికొత్త అంశాలు చేర్చి విబిజి రామ్‌జీ చట్టంగా జనంలోకి తెచ్చారు. కొత్త చట్టంలో రాష్ట్రాలపై పెను భారం మోపగల నిబంధనలున్నాయని ఇప్పుడువిపక్షాలు గగ్గోలు పెడుతుండటం తెలిసిందే. ఈ పథకం మార్పుతో వివిధ రాష్ట్రాలను సమాయత్తపరిచేందుకు న్యూఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విపక్షాలు గట్టిగానే ఆ పథకంలో మార్పులను సూచించారు. ప్రధానిగా మన్మోహన్ సింగ్ హయాంలో అంకురార్పణ ఈ 'ఉపాధి హామీ' చట్టాన్ని తప్పనిసరిగా మార్చాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్ణయించుకున్నాక ఉపాధి హామీ పనికాలాన్ని పెంచింది. అంతే తప్ప పథకం మెరుగుదలకు ప్రత్యేక మార్పులేవీ ఉన్నట్లు లేదు. గతంలో పదేళ్లకుపైగా ఈ పథకం గ్రామీణ ఉపాధి హామీ పథకంగా నిరంతరాయంగానే సాగినా వ్యవసాయరంగానికి తూట్లు పొడిచింది. కూలీలకు, శ్రామికులకు ఉపాధి నిధులు ముదుతున్నందున ఈ పథకం లబ్ది ద్వారా వారు ఆయా కూలీల కుటుంబాల్లో వెలుగునింపాయనడంలో ఎవరికీ ఏఅభ్యంతరం లేదు. ఈ పథకం కింద నిర్దేశిత రోజులుమాత్రమే కూలీలకు సొమ్ము ముట్టేది. గ్రామీణ ఉపాధి పనులన్నీ వ్యవసాయానికి సానుకూల పనులు కానందున వారంతా వ్యవసాయ పనుల అలవాట్ల నుంచి దూరంగా జరిగారు. కాయకష్టం చేసుకునే వారికి ఏపనైనా ఒకటే అంటుంటారు. కాగా వారు వ్యవసాయే తర పనుల అలవాట్లు తగ్గాయి. నిర్దేశిత పనుల్లోనే కాలక్షేపం చేసి వ్యవసాయ పనుల విషయంలో నైపు ణ్యత కోల్పోయారు. ఉపాధి హామీ పథకంలో ఉపాధి కూలీల వేతనాన్ని కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా భరించేది. అందుచేత రాష్ట్ర ప్రభుత్వం జోక్యం ఎలాగూ ఉండేది కాదు. చాలీచాలని నిధులతో వివిధ పథకాల నుండి సర్దుబాటు చేసే స్థాయికి చేరుకున్నారు. కేంద్రం నిధులు అందించని సమయాల్లో ఉపాధి కూలీలు ఇబ్బందిపడే వారు. తాజాగా చూస్తే ఉపాధి కూలీలకు 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం మీద భారం పడేది. మెటీరియల్ కాంపొనెంట్‌లో కూడా 25 శాతం కేంద్రం ఇచ్చేది. మార్చిన పేరెలా ఉన్నా, మార్చిన విధానాల మేరకు 60:40 నిష్పత్తిలో ఖర్చు చేయాల్సి వచ్చింది. దామాషా నిర్ణయాలలో లెక్క చూస్తే తెలంగాణ వాటాగా 2వేల కోట్ల వరకు ఆర్థిక భారం పెరుగుతుంది. అదీగాక కొత్త చట్టం విబిజి రాంజీ ప్రతిపాదించిన కొన్ని నిబంధనలలో పేదలు వ్యవసాయ కూలీలు, గ్రామీణ కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా రూపొందించారనే ఆరోపణలున్నాయి. రాష్ట్రాల అభిప్రాయం తీసుకోకుండా వారిపై ఆర్థిక భారం మోపడం సమాఖ్యస్ఫూర్తికి విరుద్ధమని తెలంగాణ ప్రభుత్వం అభిప్రాయపడ్తోంది. కొత్తచట్టం ప్రకారం కేంద్రం రాష్ట్రాలకు 60శాతం నిధులందిస్తుంది. మిగిలిన నిధులు 40 శాతం రాష్ట్రాలే భరించి 'విబిజి రామ్‌జి' పథకం విజయం పొందినట్లుగా చెప్పుకోవాలి. ఇలా అదనపు భారం భరించలేని తెలంగాణ రాష్ట్రం ఈ పథకం అమలులో మీమాంసలు వ్యక్తం చేస్తోంది. దేశ వ్యాప్తంగా ఈపథక నిర్వహణ పట్ల ఏరాష్ట్ర ప్రభుత్వమూ సానుకూలంగా లేదు. 'రామ్‌జీ' చట్టం గ్రామీణ పేదల పని హక్కును బలహీనపరచడంతోపాటు గ్రామీణ పంచాయతీల అధికారాలను తగ్గించి రాష్ట్రాల పాత్రను పరిమితం చేస్తోందన్న ఆరోపణ తెలంగాణ ప్రభుత్వానిది. తమ వంతు నిధుల బాధ్యతలను స్వీకరించకుండా తమ పాత్ర తగ్గిపోతోందనడం కరెక్ట్‌గా లేదని పథకం రూపురేఖలు, ప్రయోజనాలు సైతం మారినందున 'జీ రాంజీ'ని నిర్వహించాల్సిందేనని కేంద్రం స్పష్టం చేస్తోంది. ప్రణాళిక, పనుల ఎంపిక, నిధుల కేటాయింపు, అమలు పర్యవేక్షణ వంటి అంశాల్లో కీలకఅధికారాలను కేంద్రం వద్దనే ఉంచుకోవడం రాష్ట్రాలను కించపరచడమేనని ఆయా రాష్ట్ర ప్రభుత్వాల భావన. ఏది ఏమయినా కేంద్రం రాష్ట్రాలతో చర్చించకుండా అధిక భారం మోపడం లోపభూయిష్టమే. వీబీ -జీరామ్‌జీ పథకాల్లో రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక భారం అనే అంశం తప్పిస్తే చాలా ప్రయోజనాలున్నాయనే చెప్పాలి. గతం కన్నా ఈసారి కూలీల వేతనం పెరిగింది. అప్పట్లో ఉపాధికూలీలు ఈ పథకం ఆసరాచూసుకుని కూలీ పనులకు ఎవరూ వచ్చేవారు కాదు. వ్యవసాయానికి కూలీలు దొరికే వారు కాదు. దాంతో సాగు ఖర్చులు రైతుకి బాగా పెరిగిపోయాయి. ఇప్పుడు'ఉపాధి కూలీ రేట్లు పనిచేయదగిన పనిరోజులు కూడాపెరిగాయి. అయితే ప్రస్తుత పరిస్థితుల రీత్యా ఈ పథకానికి వ్యవసాయానికి అనుబంధంగా రూపకల్పన చేస్తే ఉభయ తారకంగా ఉంటుందని రైతు సంఘాలు కోరుతున్నాయి. బుధవారం నుంచి అమల్లోకి వచ్చిన కొత్త చట్టం 'జీ రామ్ జీ' వేతనాలు పెరిగాయి. కాబట్టి కూలీల ఉపాధి సొమ్ము కూడా వారికి అందుబాటులోనే. దీనిని వ్యవసాయదారుల పనులకు అనుసంధానిస్తే ప్రభుత్వం ఇచ్చే నెలబాటు ఖర్చుకి తోడు రైతులు కూడా మరికొంత సొమ్ము చెల్లిస్తారు. కనుక కూలీల ఆదాయం పెరుగుతుంది. వ్యవసాయానికి కూలీల లభ్యతపై నీలినీడలు ఏర్పడవు. ఉపాధిహామీ పథకంలో యేటా కనీసపనిదినాలను తాజాగా 125 రోజులకు పెంచారు. రోజువారీ వేతనం గరిష్టంగా రూ.409గా కనిష్టం రూ.300గా ఖరారయ్యాయి. ఈ నేపథ్యంలో కొన్ని రాష్ట్రాల్లో కూలీల జీతనాతాలు పెరిగినట్లే! కానీ మోయాల్సిన నిధుల భారం తలకెత్తుకుంటే రేపో మాపో రాష్ట్రాలు చేతులెత్తేస్తే కూలీల నోట్లో మన్ను తప్పదు.



సముద్రాన్ని దాటడానికి నావ వలే, స్వర్గానికి సత్యమొక్కటే సోపానంగానీ వేరొక దారిలేదు.

స్వామి వివేకానంద



నౌకకు అండగా నిలిచే నీళ్లే ఒక్కోసారి నౌకను తలకిందులు కూడా చేయగలవు.

తిరుక్కురళ్

## ప్రజావాక్కు

### నదుల అనుసంధానం అవసరం

ఉత్తరాన గంగా, దక్షిణాన కావేరి నదుల అనుసంధానం భారత జలవనరుల చరిత్రలో విప్లవాత్మక అడుగు అవుతుంది. దేశంలో నీటి కొరత కంటే నీటి అసమాన పంపిణీ ప్రధాన సమస్య. వరదల సమయంలో సముద్రంలో కలిసిపోయే మిగులు జలాలను కరువుప్రాంతాలకు మళ్లించగలిగితే సాగునీరు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారంలభిస్తుంది. వ్యవసాయ ఆధారితదేశమైన భారత్‌కు నదుల అనుసంధానం ఆర్థికాభివృద్ధికి బలమైన పునాది అవుతుంది. తుంగభద్ర డ్యామ్ 33క్రస్ట్ గేట్ల పునరుద్ధరణ ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్రజలశక్తిమంత్రి సమక్షంలోఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పాల్గొనడం సహకార సమాఖ్య స్ఫూర్తికి నిదర్శనం. 2024లో 19వ గేటు దెబ్బ తిన్నతర్వాత స్టాప్‌లాక్ గేటు ఏర్పాటు చేసి, అనంతరం రూ.51 కోట్లతో కొత్త గేట్లను ఏర్పాటు చేయడం రైతుల ప్రయోజనాలను కాపాడింది. ఈసందర్భంగా చంద్ర బాబు నాయుడు గోదావరి-కావేరి, తదుపరి గంగా-కావేరీ అనుసంధానం దేశభవిష్యత్తుకు అత్యవసరమని పేర్కొన్నారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సర్వేయర్‌లతో భూ కబ్జాలు సరి చేయండి

మండల కేంద్రాలలో ఉన్న కాలనీలలో భూమి కబ్జాలు, అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. రెవిన్యూ అధికారులు పోలీస్ సిబ్బందితో కలిసి భూమి కబ్జాల దరఖాస్తులు పరిష్కారం చేయాలి. ఎస్సి, ఎస్టీ, వికలాంగులకు సంబంధిం చిన ఇండ్ల స్థలాలు కూడా కబ్జాలు జరిగి అక్రమ మరుగుదొడ్ల నిర్మాణం చేయడం జరిగింది. కావున తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ శాఖ రికార్డ్‌లు తీసి సర్వేయర్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భూమి కబ్జాలు పెండింగ్ దరఖాస్తులు పరిష్కారం చేయాలి.

- కదురు శ్రీనివాస్, వరంగల్

### అందరినీ సమానంగా చూడాలి

నేటి సమాజంలో ఒక తల్లి తన కొడుకుల్ని ఒకరిని ఎక్కువ ఒకరిని తక్కువ చేస్తుండడం వలన కుటుంబ వైరాలు పెరిగి గొడవలు జరుగుతున్నాయి. తల్లి అందరినీ సమానంగా చూసి అందరూ ఎదిగే విధంగా చూస్తేనే ఆ తల్లి జన్మకు ముక్తి లేదంటే ఈ జగత్తులో జీవించి వృథా.

- మోతె శివకుమార్, రంగారెడ్డి జిల్లా

### మద్యాన్ని నిషేధించేదెప్పుడు?

మద్యపానం నేడు అనేక కుటుంబాల ఆనందాన్ని దూరం చేస్తున్న ఒక ప్రమాదకరమైన దురలవాటు. క్షణిక సుఖం కోసం మద్యాన్ని ఆశ్రయించే వారు తెలియకుండానే తమ ఆరోగ్యాన్ని, ఆర్థిక స్థితిని, కుటుంబ బంధాలను కోల్పోతున్నారు. మద్యం వల్ల శారీరక, మానసిక సమస్యలు పెరిగి జీవితంలో అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. కుటుంబ సభ్యులు ఆందోళనకు గురికావడంతో పాటు పిల్లల భవిష్యత్తు కూడా ప్రభావితమవుతుంది. తాత్కాలిక మత్తు ఇచ్చే మద్యం శాశ్వత నష్టాలను మిగులుస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకొని మద్యానికి దూరంగా ఉండడంద్వారా వ్యక్తి, కుటుంబం, సమాజం అభివృద్ధి పథంలో పయనించగలవు. మద్యాన్ని ఎంత త్వరగా నిషేధిస్తే అంత మంచిది.

- ఎన్. కృష్ణ, హైదరాబాద్

### జీతాల పెంపు అవసరం

దేశంలో జరిగే ప్రతీ ఆర్థిక లావాదేవీలు, ధరల పెరుగుదలలు, పన్నులు అన్నీఉద్యోగుల జీతాలు పెంచితే ఆగిపోతాయి. అందువల్ల అందరికి జీతాలు పెంచాలా అనే భావన ప్రతీ రాజకీయ నాయకుడికీ ఉంది. మరి వారు ఒక వేలు చూపితే నాలుగు వేళ్ళు వారిని వెక్కిరిస్తూ.. అయ్యా మీ విదేశాల ట్రిప్పులు, సెక్యూరిటీ ఖర్చులు, వాహనాలు మీ వేతనాలు, మీ సమావేశాల అతిఖర్చులు, మాట్లాడితే మీ తాతల విగ్రహాలు, మీ ప్రసంగాలు, మీ సినీటైపు కార్ల ఊరేగింపులు ఇంకా చాలా ఉన్నాయి. వీటికి ఖర్చు ఎక్కువే. అందుకని అయ్యా.. ఓ మోస్తారు జీతాల పెంపుదలకే తలనొప్పి వస్తే ఇక 6 నెలల ఎరియర్స్‌కు మీకు ఎలాటి ఇబ్బంది వస్తుందో ఆలోచించండి.

- గార్లపాటీ సీతారామయ్య, హైదరాబాద్

### వనరులను దుర్వినియోగం చేయొద్దు

పాలకులు పంచుతున్న ఉచితాలు దేశ ఆర్థిక పరిస్థితిని మరింత క్రుంగదీస్తున్నాయి. అధికారం కోసం ఎవరికి తోచిన విధంగా వారు ఉచితాలు ప్రకటిస్తున్నారు. ఉచిత బియ్యం, ఉచిత కరెంటు, ఉచిత బస్సు ఇలా అన్ని ఉచితాలు ఇస్తుపోతూ రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుపోతున్నాయి. అర్హులను ఆదుకుంటే పర్వాలేదు. కానీ, చాలా మంది అనర్హులు ఉచిత పథకాలవల్ల లబ్ధి పొందుతున్నారు. దాంతో ప్రభుత్వ ఖజానా ఖాళీ అవుతోంది. నిరుపేదలకు మాత్రమే ఉచితాలు ఇస్తే బాగుంటుంది. ముందస్తు ప్రణాళికతో వనరులను సమకూర్చుకోవడం, వాటిని దుబారా చేయకుండారేపటికోసం దాచుకోవాలి.

- కె. నాగేంద్ర, హైదరాబాద్

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆర్థిక విధానాలపై ఆత్మపరిశీలన?

**శక్తికి మించిన సహకారం కానీ, సహాయం కానీ చివరకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేయడం అంత మంచిది కాదు. మోయలేని భారం తలకెత్తుకుంటే మొదటికే మోసం వస్తుందన్న విషయం విస్మరించకూడదు. ఏదో ఒకటి, రెండు సందర్భాల్లో అయితే అర్థం చేసుకోవచ్చు, అభినందించవచ్చు. కానీ అదే పనిగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకుండా అందిన కాడికి అప్పులు తెచ్చి ఖర్చుపెడితే అది వ్యక్తికి కానీ, సంస్థకు కానీ, ప్రభుత్వానికి కానీ ఒకనాటికి చేతులు ఎత్తక తప్పదు. దివాలా బాటపట్టక తప్పదు. ఇదేమీ కొత్త విషయం కాదు. అందరికి తెలిసిందే. ఎన్నో సంస్థలు వ్యక్తులు చివరకు ప్రభుత్వాలకు కూడా ఒకనాడు ఎంతో దేదీప్యమానంగా వెలుగొంది ఆ బాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. ప్రపంచంలో ఎన్నో దేశాలు అవగాహన, భవిష్యత్ దృష్టి లేని నిర్ణయాలతో అతలాకుతలమై పతనాంచుకు చేరుకున్న విషయం తెలియందేమికాదు. పొరుగునున్న శ్రీలంకను తాజాగా ఉదహరించవచ్చు.**

దామెర్ల సాయిబాబ

చాలా రోజుల తర్వాత కలిసిన మిత్రుడిని పరామర్శిస్తూ ఎలా ఉన్నావు? ఏం చేస్తున్నావు అని అడిగాడట ఒక పెద్ద మనిషి. నాకేంటి హాయిగా సొంత ఊర్లో కడుపులో చల్ల కదలకుండా వ్యవసాయం చేస్తున్నానని జవాబు ఇవ్వడంతో, ఎన్ని నాగళ్ల వ్యవసాయమని ప్రశ్నించాడట. నాది మా పటేల్‌ది కలిస్తే వంద నాగళ్ల వ్యవసాయమని టకీమని జవాబు చెప్పాడట. కానీ ఆయన వేషభాషలో, వ్యవహార తీరు చూస్తే ఆ స్థాయిలో ఉన్నట్లు కన్పించకపోవడంతో ఆ వంద అరకలకు సంబంధించి రెండు వందల ఎడ్లలో నీవెన్ని ఎడ్లంటే ' దొడ్లో కాలు విరిగిన ఎద్దులేస్తే, దొంగలు కొట్టుకుపోయిన ఎద్దు దొరికితే, అత్త వారింటి నుంచి వారు ఇస్తామన్న ఎద్దును తోలుకువస్తే, షావుకారు ఎద్దు కొనుగోలుకు ఇస్తానన్న అప్పు ఇస్తే నావి నాలుగెడ్లు అవుతాయన్నాడట. అంటే ఆయన వద్ద ఉన్నది ఒకే ఒక ఎద్దు. అది కూడా కాలువిరిగి దొడ్లో పడి ఉంది. ఆయన చెప్పుకుంటున్నది మాత్రం రెండువందల ఎడ్లతో వ్యవసాయం చేస్తున్నట్లు. ఇలానే ఉంది దేశంలోని అనేక రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి. ఖజానాలో నిధులు నిల్వలేవు. ఉద్యోగుల జీతభత్యాలు నెలనెలా చెల్లించడం కోసం వెతుకులాడుకోవల్సి వస్తుంది. నిత్యం రుణాల వేటలో చాలా రాష్ట్రాలు మునిగి తేలుతున్నాయి. తెలుగు రాష్ట్రాల పరిస్థితి కూడా ఏమాత్రం ఆశాజనకంగా లేదు. అభివృద్ధిచేయాలంటే అప్పులు చేయాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. కానీ దానికి ఒక పద్ధతి, విధి విధానాలుండాలి. తీర్చే మార్గాలు ఆలోచించాలి. అవేమీ పట్టించుకోకుండా అప్పు దొరకడమే ఎంతో అదృష్టంగా భావిస్తూ అప్పుల వేటలో నిత్యం అన్వేషణలో ఉండడం ఏమాత్రం సమంజసం కాదు. శక్తికి మించిన సహకారం కానీ, సహాయం కానీ చివరకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేయడం అంత మంచిది కాదు. మోయలేని భారం తలకెత్తుకుంటే మొదటికే మోసం వస్తుందన్న విషయం విస్మరించకూడదు. ఏదో ఒకటి, రెండు సందర్భాల్లో అయితే అర్థంచేసుకోవచ్చు, అభినందించవచ్చు. కానీ అదే పనిగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోకుండా అందిన కాడికి అప్పులు తెచ్చి ఖర్చుపెడితే అది వ్యక్తికి కానీ, సంస్థకు కానీ, ప్రభుత్వానికి కానీ ఒక నాటికి చేతులు ఎత్తకతప్పదు. దివాలా బాటపట్టక తప్పదు. ఇదేమీ కొత్త విషయం కాదు. అందరికి తెలిసిందే. ఎన్నో సంస్థలు, వ్యక్తులు, చివరకు ప్రభుత్వాలకు కూడా ఒకనాడు ఎంతో దేదీప్యమానంగా వెలుగొంది ఆ బాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. ప్రపంచంలో ఎన్నోదేశాలు అవగాహన, భవిష్యత్ దృష్టిలేని నిర్ణయాలతో అతలాకుతలమై పతనం అంచుకు చేరుకున్న విషయం తెలియందేమికాదు. పొరుగునున్న శ్రీలంకను తాజాగా ఉదహరించవచ్చు. ఇప్పటికీ ఆ దేశం ఆర్థిక సంక్షోభం నుంచి కోలుకో లేకపోతున్నది. భారత్‌లో ఎన్నో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయని ఆర్థిక నిపుణులు ఎంతో కాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. డబుల్ ఇంజన్ సర్కారుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రపెద్దల సహాయ సహకారాలతోకొంత మేరకు ఆర్థికపరిస్థితి మెరుగ్గాకన్పిస్తున్నా తెలంగాణ రాష్ట్రంఅప్పుల ఊబిలో కూరుకుపోతున్నదేమోననే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. అప్పుల మీద అప్పులు తెచ్చుకుంటున్నారు. ఇష్టానుసారంగా కార్యక్రమాలకు వెచ్చిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి

## ఒక్క మాట

అప్పులు డెబ్బైవేల కోట్లరూపాయలలోపలే ఉంటే ఆతర్వాత చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు, ఇతర సంక్షేమ కార్యక్రమాలకు వెచ్చించిన నిధులతో దాదాపు ఏడెనిమిది లక్షల కోట్లకుపైగా పెరిగిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పాత ప్రభుత్వం చేసిన అప్పుల కిస్తీలు వడ్డీలతో సహా, తాముఎన్నికల్లో ప్రకటించిన హామీలను పూర్తి చేసేందుకు కొత్తగా అప్పులుచేయాల్సి వస్తున్నది. చేసిన అప్పులకు ఏటా ముప్పయ్ వేలకోట్ల రూపాయలకు పైగా వడ్డీయే చెల్లిస్తున్నారు. ఆదాయానికి వ్యయానికి మధ్య నెలకుదాదాపు రెండు వేల రెండువందల కోట్లరూపాయలకు లోటు ఉంటున్నదని ఆర్థికశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. పాతపథకాలు రద్దుచేసే పరిస్థితి లేదు. తాము ఎన్నికల్లో ప్రకటించిన పథకాలు అమలు చేయాలంటే నిధుల కొరత, దీంతో అందర్ని సంతృప్తి పరిచేందుకు విత్త మంత్రి పడుతున్న ఇబ్బందులు, చేస్తున్న విన్యాసాలు అన్నీఇన్నీ కావు. ప్రతి అవసరానికి అప్పులపైనే ఆధారపడాల్సిన పరిస్థితులు కన్పిస్తున్నాయి. జీతభత్యాలకే కాదు సంక్షేమకార్యక్రమాలకు, ఇతర నిర్మాణాత్మక పనులకు నిధులు వెతుక్కోవాల్సిన పరిస్థితులుఏర్పడుతున్నాయి. 'పిట్టను కొట్టా పొయ్యిలో పెట్టా' అన్నట్లుగా ఉంది ఆర్థికపరిస్థితి. చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో చాలాప్రాంతాల్లో కాంట్రాక్టర్లు పనులునిలిపివేశారు, మరికొన్ని ప్రాంతాల్లో పనులు నత్తనడక నడుస్తున్నాయి. ఆలస్యం అయ్యేకొద్దీ వ్యయం ఇబ్బడి ముబ్బడిగా పెరిగి ఆ భార మంతా ప్రభుత్వం మీద పడుతుంది. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నలక్షలాది బలహీన వర్గాలకు చేయూతనివ్వాల్సిందే. వారికి అన్నిరకాల సహకారాలు అందించాల్సిందే. ప్రజాస్వామ్యవాదులుఎవరూ దీనిని వ్యతిరేకించలేరు కూడా. కానీ వారి పేరు మీద జరుగుతున్న దోపిడీ మాటేమిటి? వారిని చూపి అనర్హులకు వందలాది కోట్లు అప్పగించడం ఎంతవరకు సమంజసం? అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అభివృద్ధి ముందుకు నడుపుతుంటే అవినీతి వెనక్కి గుంజుతుంటుంది. కానీ ఎక్కడ అభివృద్ధిఉంటుందో అక్కడే అవినీతి ఉంటుంది. వేలాది కోట్ల రూపాయలను వడ్డీకి తెచ్చుకుంటున్న డబ్బును ఇలాదుర్వినియోగం చేయడం ఎంతవరకు న్యాయమో పాలకులు ఒక్కసారి ఆలోచించాలి. ప్రజాసేవ కోసమే ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనట్లుగా చెప్పుకుంటున్న కొందరు నేతలు పర్సెంటేజీలు బాహాటంగా తీసుకుంటున్నారు. బహిరంగంగానే చర్చ జరుగుతున్నది. ఇక కీలక పదవుల్లో ఉన్న కొందరు అధికారుల అవినీతి అదుపు లేకుండాపోతున్నది. ఇటీవల అవినీతి నిరోధక శాఖ చేస్తున్న దాడుల్లో వందలాది కోట్లవిలువైన ఆదాయానికి మించిన ఆస్తులు వెలుగు చూస్తున్నాయి. మొన్న బుధవారం పట్టుబడ్డ ఓ అధికారి రెండు వందల కోట్ల రూపాయల అక్రమార్జనను ఏసిబి అధికారులు కనుగొన్నారు. ఆ విభాగంలో ఎంతో మంది పై అధికారులు ఉంటారు. వాళ్లందరి కళ్లుగప్పి ఇన్ని కోట్ల రూపాయలు అక్రమార్జనను ఎలాకూడగట్టగలిగాడో ఒక్కసారి ఆలోచించాలి. ఆ అధికారగణం ఏం చేస్తున్నట్లు? ఈ ఒక్క అధికారే కాదు ఏ విభాగం అధికారిపై ఆకస్మిక తనిఖీలు చేసినా వందల కోట్లఅక్రమార్జన ఆస్తులు బయటపడుతున్నాయి. దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఇక పైకి ఎన్ని చెప్పుకుంటున్నా మరెంతో గంభీరంగా ఉన్నా తెలుగు రాష్ట్రాల్లో ఆర్థిక ఇబ్బందులు ఏనాడో ఆరంభమయ్యాయి. ప్రభుత్వాలు ప్రకటించిన పథకాలు, ప్రాజెక్టులు పూర్తిచేయాలంటే ఎన్ని లక్షల కోట్లు అవసరం అవుతాయో ఆర్థికనిపుణులే చెప్పలేకపోతున్నారు. ఆ స్థాయిలో నిధులు సమకూర్చుకోగలుగుతారు? అప్పులు తేవడం, పన్నులు వేయడం తప్ప మరో మార్గం లేదు. ఇప్పటికే ప్రభుత్వం పెంచిన పన్నులు ప్రజా జీవితాన్ని దుర్భరం చేస్తున్నాయి. ఇక అప్పులే మార్గం. ఇప్పటికే లక్షలాది కోట్లు అప్పుల్లో ఉన్నాం. వెయ్యి, రెండువేల కోట్ల చేబదుళ్లకు వెతుకులాడాల్సిన పరిస్థితుల్లో లక్షలాది కోట్లు సమకూర్చుకోవడం అంటే మాటలు కాదు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రవేశపెడుతున్న పథకాల విషయంలో పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే ముఖ్యమైన ప్రభుత్వ శాఖల్లో నిజాయితీ పరులైన అధికారులను, సమర్థులను నియమించి కట్టుదిట్టం చేస్తే రెవెన్యూ రాబడి మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆ కోణంలో రాజకీయాలకు అతీతంగా కృషి జరగాలి. అప్పులు చేయడం కంటే అనవసరపు ఖర్చులు తగ్గించుకొని నిర్మాణాత్మకాభివృద్ధి కార్యక్రమాలు చేపడితే తప్ప ఎన్నివేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చినా, మరెన్నివేల కోట్ల రూపాయలు పన్నుల రూపంలో ప్రజలపై భారం మోపినా ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడే అవకాశాలు కన్పించడం లేదు. ●

# గ్లోబల్ సిటీలో ప్రజారోగ్యంతో ఆటలా?

పురుషోత్తం నారగౌని

హైదరాబాద్.. భాగ్యనగరం పర్యాటక రంగంలో ప్రపంచ పటంలో స్థానం సంపాదించుకోవాలని, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించాలని నిరంతరం తపిస్తున్న నగరం. కానీ, అదే నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, వీధి విక్రయశాలల్లో మనం తినే ఆహారం పరిస్థితి ఏమిటి? తాజాగా ఆహార భద్రతా అధికారులు జరిపిన మెరుపు దాడుల్లో వెలుగుచూసిన దృశ్యాలు చూస్తుంటే, మనం తింటున్నది ఆహారమా లేక విషమా అనే భయం కలుగుతోంది. ఒకవైపు ఫ్రాన్స్‌తో పర్యాటక భాగస్వామ్యాల గురించి చర్చలు జరుపుకుంటూనే, మరోవైపు మన నగరంలోని కనీస పరిశుభ్రతను కూడా కాపాడుకోలేకపోవడం ఏ రకమైన అభివృద్ధి? ఇది ఖచ్చితంగా మన నగరానికి పట్టిన మాయని మచ్చ. హైదరాబాద్ నగరం గ్లోబల్ వేదిక కావాలంటే, కేవలం అద్దాల భవనాలు, ఫ్లైఓవర్లు సరిపోవు. ఇక్కడికి వచ్చే పర్యాటకుడు, నివసించే సామాన్యుడు కడుపు నిండా భోజనం చేసి, ఆరోగ్యంగా బయటకు వస్తాడనే భరోసా కల్పించడం పాలకులప్రాథమిక బాధ్యత. కానీ, నేడు పరిస్థితి దానికి విరుద్ధంగా ఉంది. అధికారులు దాడులు చేసిన ప్రతిసారీ గడువు ముగిసిన నిల్వలు, కుళ్ళిన మాంసం, అపరిశుభ్రమైన వంటశాలలు, ఎలుకలు, బొద్దింకల స్వైరవిహారం దర్శనమిస్తున్నాయి. ఇదంతా ఒకేరోజులో పుట్టుకొచ్చిన సమస్యలు కావు. సంవత్సరాల తరబడి వ్యవస్థలో పెనవేసుకుపోయిన అవినీతికి, అధికారుల నిర్లక్ష్యానికి, యజమానుల దురాశకునిదర్శనం. అధికారులు తనిఖీలు చేసి, ఏదో నామమాత్రపు జరిమానాలు విధించి, మరుసటి రోజు అదే హోటల్ యజమానిని వదిలేయడం ఏ రకమైన న్యాయం? ఒక హోటల్ నిర్వహణలో నిబంధనలు పాటించకపోతే, అది ప్రజా ఆరోగ్యంతో ఆడుకోవడమే అవుతుంది. దీన్ని కేవలం ఒక'ఉల్లంఘన'గా చూడకూడదు, ఇది ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న 'నేరం'గా పరిగణించాలి. ఆయా హోటళ్ల యజమానుల వెనుక ఉన్న రాజకీయ రక్షణ, వ్యవస్థలోని లొసుగులువారిని భయం లేకుండా చేస్తున్నాయి. దాడులు జరిగినప్పుడు కొన్ని రోజులు హడావుడి చేయడం, ఆ తర్వాత మళ్లీ మామూలే అనిపించడం వల్లనే ఈ వ్యాపారస్తుల్లో ఏమాత్రం భయం ఉండటం లేదు. నిజానికి, మన నగరం ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా ఎదగాలంటే, హోటల్ పరిశ్రమలో కఠినమైన 'ఫుడ్‌సేఫ్టీ ఆడిట్' విధానాన్నితీసుకురావాలి. కేవలం దాడులు చేయడం కాదు, ప్రతి రెస్టారెంట్‌కు ఒక 'హైజీన్ రేటింగ్' ఇవ్వాలి. ఆ రేటింగ్ బోర్డును హోటల్ ముందు ప్రదర్శించడం తప్పనిసరి చేయాలి. కనీసం మూడుసార్లు నిబంధనలు అతిక్రమించిన హోటల్‌లైసెన్స్‌ను శాశ్వతంగా రద్దు చేసే చట్టాలు అమలు చేయాలి. వంటశాలలను మూసివేయ డం కాదు, ఆ అపరిశుభ్రతకు కారణమైన అవినీతి వ్యవస్థ ను మూసివేయండి. అప్పుడే నిజమైన 'గ్లోబల్ సిటీ'గా గర్వంగా చెప్పుకోగలం. ●

# సమాన విద్యావకాశాలకు పెరుగుతున్న సవాళ్లు

తరిగోపుల నారాయణస్వామి

భారతదేశంలో విద్యను సామాజిక మార్పుకు, ఆర్థిక అభివృద్ధికి, వ్యక్తిగత పురోగతికి, సమాన అవకాశాల సాధనకు అత్యంత శక్తివంతమైన సాధనంగా భావిస్తారు. ముఖ్యంగా గ్రామీణ, పేద కుటుంబాల పిల్లలకు విద్య మాత్రమే జీవితాన్ని మార్చగల సాధనం. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే ప్రవేశ పరీక్షలు, అర్హత పరీక్షలు, ఉద్యోగ పరీక్షలు, పోటీ పరీక్షలు అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించబడాలి. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, విశ్వసనీయత, నిష్పక్షపాత ధోరణి, సిలబస్‌కు నిబద్ధత అనే నాలుగు సూత్రాలు తప్పనిసరిగా పాటించాలి. అయితే ఇటీవల కొన్ని పరీక్షలలో అధికారికంగా ప్రకటించిన సిలబస్‌కు మించి, విడుదల చేసిన బ్లూప్రింట్‌కు విరుద్ధంగా, అత్యంత క్లిష్టమైన స్థాయిలో ప్రశ్నలు ఇవ్వబడుతున్నాయనే అభిప్రాయం విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలలో పెరుగుతోంది. పరీక్షా సంస్థలు ముందుగా సిలబస్‌ను ప్రకటిస్తాయి. పరీక్ష నమూనా, బ్లూప్రింట్, మార్కుల పంపిణీ, ప్రశ్నల స్థాయి వంటి అంశాలపై మార్గదర్శకాలు విడుదల చేస్తాయి. విద్యార్థులు కూడా అదే ఆధారంగా తమ ప్రణాళికలను రూపొందించుకుంటారు. పాఠ్యపుస్తకాలు చదువుతారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో సిద్ధమవుతారు. సంవత్సరాల పాటు కష్టపడతారు. అయితే చివరికి పరీక్షా మందిరంలో ఎదురయ్యే ప్రశ్నలు సిలబస్‌కు అతీతంగా లేదా ప్రకటించిన నమూనాకు భిన్నంగా ఉంటే అది విద్యార్థులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ఇది కేవలం ఒక పరీక్షలో వచ్చిననిరాశ మాత్రమే కాదు, అది వారిభవిష్యత్తుపై పడే భారమైన ప్రభావం. ప్రస్తుతం దేశంలో నిర్వహిస్తున్న కొన్ని ప్రవేశపరీక్షలు, అర్హత పరీక్షలు, పోటీ పరీక్షలు, నియామక పరీక్షలలో ప్రశ్నల స్థాయి అవసరానికి మించి పెరుగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అప్లికేషన్ స్థాయి ప్రశ్నలు అవసరమే అయినప్పటికీ అవి కూడా సిలబస్ పరిధిలోనే ఉండాలి. సిలబస్‌ను దాటి, ప్రత్యేక కోచింగ్ కేంద్రాల్లో మాత్రమే బోధించే అంశాలను పరీక్షలలో అడగడం సమాన అవకాశాల భావనకు విరుద్ధం. పోటీ పరీక్షలు ప్రతిభను పరీక్షించాలి కానీ విద్యార్థుల సామాజిక, ఆర్థిక నేపథ్యాలను పరీక్షించకూడదు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల పరిస్థితి మరింత క్లిష్టంగా ఉంటుంది. వారికి అత్యాధునిక కోచింగ్ సెంటర్లు, ప్రత్యేక అధ్యయన సామగ్రి, ఖరీదైన శిక్షణా కార్యక్రమాలు అందుబాటులో ఉండవు. వారు ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఉపాధ్యాయుల బోధనపై ఆధారపడుతుంటారు. అధికారిక సిలబస్‌నే తమ ఆయుధంగా భావించి సిద్ధమవుతారు. కానీ పరీక్షల్లో సిలబస్‌కు అతీతమైన ప్రశ్నలు ఎదురైతే వారి శ్రమ ఒక్కసారిగా విలువ కోల్పోయిన భావన కలుగుతుంది. దీనివలన గ్రామీణ విద్యార్థులు ఉన్నత విద్యా అవకాశాలకు దూరమయ్యే ప్రమాదం ఉంది. అదేవిధంగా పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు కూడా ఇలాంటి పరిస్థితుల వలన తీవ్రంగా నష్టపోతున్నారు. అనేక కుటుంబాలు అప్పులు చేసి పిల్లలను చదివిస్తుంటాయి. కోచింగ్ ఫీజు



లు, వసతి ఖర్చులు, పుస్తకాలు, ప్రయాణ ఖర్చులు భరించలేకపోయినా, పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులుఅనేక త్యాగాలు చేస్తుంటారు. కానీ సిలబస్‌కు భిన్నమైన పరీక్షా విధానం కారణంగా వారి ఆశలు నిరాశగా మారుతున్నాయి. విద్యార్థుల కృషి కంటే అదనపు వనరులు కలిగిన వారికి మాత్రమే ప్రయోజనం కలిగే పరిస్థితి ఏర్పడుతోంది. ఇది కేవలం వ్యక్తిగత నష్టం కాదు, సామాజిక అసమానతలకు కూడా కారణమవుతోంది. ఉన్నత విద్యలో ప్రవేశాలు, ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలలో అవకాశాలు, ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత వృత్తి అవకాశాలు కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. ఫలితంగా విద్యలో వైరుధ్యాలు, ఉపాధిలో వైరుధ్యాలు, ఆర్థిక అసమానతలు మరింత పెరుగుతాయి. ఇది రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాల సూత్రానికి కూడా విరుద్ధం. అర్హత పరీక్షల విషయంలో ఈ సమస్య మరింత ఆందోళన కలిగిస్తోంది. ఉపాధ్యాయఅర్హత పరీక్షలు, వృత్తి అర్హత పరీక్షలు, ఇతర అర్హత పరీక్షల ముఖ్య ఉద్దేశ్యం కనీస నైపుణ్యాలను అంచనా వేయడం మాత్రమే. కానీ అర్హత పరీక్షలను అత్యంత క్లిష్టంగా మార్చడం వలన అనేక మంది అభ్యర్థులు కనీస అర్హత మార్కులను కూడా సాధించలేకపోతున్నారు. అర్హతే సాధించలేకపోతే ఉద్యోగ అవకాశాలకు ద్వారాలు మూసుకుపోతాయి. ఉద్యోగ అవకాశాలు లేకపోతే ఆర్థిక పురోగతి ఆగిపోతుంది. ఫలితంగా సామాజిక చలనశీలత కూడా తగ్గిపోతుంది. పరీక్షలలో అనవసరమైన కఠినత విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతోంది. లక్ష్యాలను చేరుకోలేమనే భయం, కుటుంబ అంచనాలను నెరవేర్చలేమనే ఆందోళన, నిరంతర పోటీఒత్తిడి, అనిశ్చితి కారణంగా విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. పరీక్షల లక్ష్యం విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం కావాలి కానీ వారి జీవితాలను భారంగా మార్చడం కాదు. ప్రభుత్వాలు పరీక్షా సంస్థలు ఈ పరిస్థితిని అత్యంత సీరియస్‌గా పరిగణించాలి. ప్రతి పరీక్ష తప్పనిసరిగా అధికారిక సిలబస్ ఆధారంగానే నిర్వహించబడాలి. విడుదల చేసిన బ్లూప్రింట్, మార్గదర్శకాలను యథాతథంగా పాటించాలి. ప్రశ్నాపత్రాల రూపకల్పనలో సిలబస్‌కు అతీతమైన ప్రశ్నలకు అవకాశంఉండకూడదు. విద్యార్థులు చదివిన అంశాలనుంచే వివిధ స్థాయిలలో ప్రశ్నలు ఇవ్వాలి. జ్ఞాపకశక్తి, అవగాహన, అన్వయం, విశ్లేషణ వంటి స్థాయిలను పరీక్షించవచ్చుకానీ అవన్నీ సిలబస్ పరిధిలోనేఉండాలి. ప్రత్యేకంగా ప్రశ్నాపత్రాల రూపకల్పనలో ఎవరు పాల్గొంటున్నారు అనే అంశంపై కూడాపునరాలోచన అవసరం. ఆ తరగతిలో బోధించే పాఠ్యాంశాలపై ప్రత్యక్ష అనుభవం కలిగిన ఉపాధ్యాయులే ప్రశ్నాపత్రాల తయారీలో ప్రధాన పాత్ర పోషించాలి. పాఠ్యపుస్తకాల నిర్మాణం, విద్యార్థుల అవగాహన స్థాయి, తరగతి గదిలో ఎదురయ్యేసవాళ్లు, విద్యార్థులు నేర్చుకునే సామర్థ్యాలు వంటి అంశాలపై వారికి స్పష్టమైన అవగాహన ఉంటుంది. కాబట్టి వారురూపొందించేప్రశ్నాపత్రాలు విద్యార్థుల స్థాయికి అనుగుణంగా ఉండే అవకాశం ఎక్కువ. సంబంధం లేని విభాగాలకు చెందిన ప్రొఫెసర్లు లేదా కేవలం ఉన్నతస్థాయి నిపుణులు మాత్రమే ప్రశ్నాపత్రాల రూపకల్పనలో పాల్గొంటే నేలస్థాయివాస్తవాలు వారికి పూర్తిగా తెలియకపోవచ్చు. విశ్వవిద్యాలయ స్థాయి పరిజ్ఞానం, పాఠశాల స్థాయి బోధన మధ్య ఉన్న తేడాను గుర్తించకుండా ప్రశ్నలు రూపొందిస్తే విద్యార్థులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటారు. అందువల్ల బోధనలో నేరుగా పాల్గొం టున్న ఉపాధ్యాయ బృందం, అంశ నిపుణులు, పరీక్షా నిపు ణుల సమన్వయంతో ప్రశ్నాపత్రాలు రూపొందించాలి. పరీక్షలపై విశ్వాసం నిలవాలంటే పారదర్శకత అత్యంత అవసరం. బ్లూప్రింట్ ప్రకటిస్తే దానిని తప్పనిసరిగా పాటించాలి. సిలబస్ ప్రకటిస్తే దాని పరిధిని దాటకూడదు. పరీక్షల అనంతరం సమాధాన కీలు, వివరణలు, విశ్లేషణలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి. అప్పుడే విద్యార్థులు, తల్లిదండ్రులలో విశ్వాసం పెరుగుతుంది. ●

# ట్రిపుల్ తలాక్ పేరుతో లైంగిక దోపిడీని అనుమతించలేం

## అలహాబాద్ హైకోర్టు స్పష్టీకరణ..

## ఎఫ్ఐఆర్ రద్దుకు నిరాకరణ

## నేరపూరిత చర్యలను రక్షించడానికి వ్యక్తిగత చట్టాలను ఉపయోగించలేమని వ్యాఖ్య

**అలహాబాద్, జులై 3:** నికాహ్ హలాలా, ట్రిపుల్ తలాక్ వంటి పద్ధతుల ముసుగులో మహిళలపై జరిగే లైంగిక దోపిడీని అనుమతించలేమని, వ్యక్తిగత చట్టాల ముసుగులో నేరాలను రక్షి ంచలేమని అలహాబాద్ హైకోర్టు స్పష్టం చేసింది. తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని, తమ అభియోగాలను నిలిపివేయాలని కోరుతూ ఒక మహిళ మాజీ భర్త, ఒక మత గురువు (మౌలానా), బంధువులు, ఇతర నిందితులు దాఖలు చేసిన పిటిషన్లను జస్టిస్ జె.జె. మునీర్, జస్టిస్ తరుణ్ సక్సేనాతో కూడిన డివిజన్ బెంచ్ కొట్టివేస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు ఉత్తర ప్రదేశ్‌లోని అమ్రోహా జిల్లాకు సంబంధించినది. ఒక మహిళ, బాల్య వివాహం, ట్రిపుల్ తలాక్, నికాహ్ హలాలా, పునర్వివాహం అనే నెపంతో తనపై పదేపదే లైంగిక దోపిడీ జరిగిందని ఆరోపించింది. నికాహ్ హలాలా ప్రకారం, విడాకులు తీసుకున్న మహిళ తన మాజీ భర్తను తిరిగి పెళ్లి చేసుకునే ముందు, వేరొక పురుషుడిని వివాహం చేసుకుని, అతని నుండి విడిపోవాల్సి ఉంటుంది. తలాక్‌ఎబిద్దత్ అని కూడా పిలువబడే ట్రిపుల్ తలాక్ పద్ధతిలో, ఒక ముస్లిం పురుషుడు ఒకేసారి మూడుసార్లు "తలాక్" అని పలికి తన భార్యకు విడాకులు ఇస్తాడు. ఈ పద్ధతిని 2019లో భారతదేశంలో చట్టవిరుద్ధంగా ప్రకటించారు. నిందితుల పిటిషన్లను తిరస్కరిస్తూ, హైకోర్టు ఈ ఆరోపణలు అత్యంత తీవ్రమైన వాస్తవాలను వెల్లడిస్తున్నాయని, ప్రాథమికంగా చట్టానికి విరుద్ధంగా కనిపిస్తున్నాయని పేర్కొంది. ఈ కేసులో ఆరోపించబడిన పద్ధతులు సమాజంలోని 'చీకటి అధ్యాయాన్ని' సూచిస్తున్నాయని, రాజ్యాంగ విలువలు, సమానత్వం, మానవ గౌరవానికి విరుద్ధంగా ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 'ఈ చర్యలు చట్టం ముసుగులో చేసే నేరాలు మాత్రమే కాకుండా, సమాజ సామూహిక మనస్సాక్షి ని కూడా కదిలిస్తాయి' అని కోర్టు వ్యాఖ్యానించింది. నేరపూరిత ప్రవర్తన నుండి రక్షి ంచడానికి వ్యక్తిగత చట్టాలను ఒక కవచంగా ఉపయోగించలేమని కూడా అది పేర్కొంది.

# ఖమేనీ అంత్యక్రియలకు ఇరాన్‌లో విస్తృత ఏర్పాట్లు

## టెహ్రాన్‌లోని మొసల్లా మసీదులో ఖమేనీ పార్థివదేహం పేటిక



**టెహ్రాన్, జులై 3:** ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు దేశం సిద్ధమవుతోంది. 86 ఏళ్ల వయసులో ఇటీవల జరిగిన యుద్ధంలో మరణించిన ఖమేనీకి శనివారం నుంచి పలు దినాలు అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ నెల 9వ తేదీ ఖొమైనీ స్వస్థలం మొషాద్‌లో తుది క్రతువులు పూర్తిచేస్తారు. ప్రస్తుతం రాజధాని టెహ్రాన్‌లో భారీ ఎత్తున ప్రజలు పాల్గొనేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. నగరమంతా ఇస్లామిక్ రిపబ్లిక్‌కు మద్దతుగా ప్రజలు ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చే బ్యానర్లు ఏర్పాటు చేశారు. 1989లో మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా రుహుల్లా ఖొమేనీ అంత్యక్రియలకు లక్షలాది మంది హాజరైన తరహాలోనే ఈసారి కూడా భారీ జనసంద్రం తరలివస్తుందని అధికారులు భావిస్తున్నారు. టెహ్రాన్‌లోని గ్రాండ్ మొసల్లా ప్రార్థనా మందిరంలో ఖమేనీ జాతీయ పతాకంతో కప్పిన పార్థివదేహాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. యుద్ధం ప్రారంభంలో జరిగిన ఇజ్రాయెల్ వైమానిక దాడిలో మరణించిన ఖమేనీ కుటుంబ సభ్యులకు కూడా నివాళులు అర్పించారు. వారిలో ఆయన అల్లుడు, పెద్ద కుమార్తె, 14 నెలల మనవరాలు, అలాగే ప్రస్తుత సుప్రీం లీడర్ అయతొల్లా మొజ్తబా ఖమేనీ భార్య కూడా ఉన్నట్లు ఇరాన్ అధికారులు తెలిపారు. అంత్యక్రియల ఏర్పాట్ల సందర్భంగా ఇరాన్ మత పెద్దలు, ఉన్నత ప్రభుత్వ ప్రతినిధులు, విదేశీ అతిథులు ఖమేనీ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. షియా సంప్రదాయం ప్రకారం భక్తులు తమ అనంతరం "యా హుసైన్" అని అరబిక్ లిపిలో రాసిన ఎర్రజెండాను ఖమేనీ శవపేటికపై కప్పారు. ఈ జెండా అన్యాయంగా హత్యకు గురైన వారి రక్తానికి ప్రతీకగా, ప్రతీకారం తీర్చుకోవాలనే సంకల్పానికి చిహ్నంగా భావిస్తారు. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్‌కు చెందిన కీలక కమాండర్ జనరల్ అహ్మద్ వహీది కూడా నెలల తర్వాత తొలిసారిగా బహిరంగంగా కనిపించారు. ఖమేనీ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన శవపేటిక వద్ద విలపిస్తున్న ఫోటోలను ఇరానీ మీడియా రిలీజ్ చేసింది. ఖమేనీ శవపేటికను మొసల్లా మసీదులోనే మూడు రోజుల పాటు ఉంచనున్నారు. సోమవారం రాజధాని టెహ్రాన్‌లో ఖమేనీ పార్థివదేహంతో ఊరేగింపు నిర్వహించనున్నారు. ఇక మంగళవారం షియాలకు పవిత్ర నగరమైన ఖోమ్ సిటీలో ఊరేగింపు ఉంటుంది. ఆ తర్వాత జూలై 9వ తేదీన మషాద్ పట్టణంలో ఖమేనీ పార్థివదేహాన్ని ఖననం చేయనున్నారు. ప్రస్తుత సుప్రీం లీడర్ అయతొల్లా మొజ్తబా ఖమేనీ తన తండ్రి అంత్యక్రియలకు హాజరవుతారా లేదా అన్నది ఇంకా స్పష్టత రాలేదు. ఆయనపై కూడా ఇజ్రాయెల్ నుంచి ముప్పు ఉందని ఇరాన్ వర్గాలు చెబుతున్నాయి.

# ఉస్మానియాలో రోగికి ఒకేసారి ఐదు అవయవాల మార్పిడి విజయవంతం

## దేశంలోనే తొలిసారిగా సక్సెస్ చేసిన ఆస్పత్రి వైద్యులు

## డాక్టర్లు, సిబ్బందిని అభినందించిన మంత్రి దామోదర రాజనర్సింహ



అరుదైన ఘనత సాధించిన ఉస్మానియా జనరల్ హాస్పిటల్ వైద్యబృందాన్ని శుక్రవారం సచివాలయంలో ఘనంగా సన్మానించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** తొలిసారిగా ఒక ప్రభుత్వ హాస్పిటల్‌లో ఒక రోగికి, ఒకేసారి ఐదు అవయవాల (మల్టీవిసెరల్) మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి దేశ వైద్య చరిత్రలో అరుదైన ఘనత సాధించిన ఉస్మానియా జనరల్ హాస్పిటల్ వైద్య బృందాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుక్రవారం సచివాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌ప్లాంట్ బృందానికి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఉస్మానియా డాక్టర్లు తెలంగాణతో పాటు, యావత్ దేశానికే గర్వకారణమైన ఘనతను సాధించారని కొనియాడారు. ప్రపంచంలోనే అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సల్లో ఒకటిగా భావించే మల్టీ విసెరల్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను విజయవంతంగా నిర్వహించడం అసాధారణ విజయమన్నారు.

డాక్టర్ మధుసూదన్ నేతృత్వంలోని ట్రాన్స్‌ప్లాంట్ బృందం 36 గంటల పాటు శ్రమించి ఈ అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించడం అసాధారణ విజయమన్నారు. ఈ చారిత్రాత్మక విజయానికి కృషి చేసిన ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్లు, అనస్థీషియా నిపుణులు, గ్యాస్ట్రోఎంటరాలజిస్టులు, క్రిటికల్ కేర్ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ట్రాన్స్‌ప్లాంట్ కోఆర్డినేటర్లు, ఇతర సిబ్బంది అందరికీ మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అవయవదానం ద్వారా మరో ప్రాణానికి జీవం పోసిన అవయవదాత కుటుంబ సభ్యుల సేవాభావాన్ని మంత్రి ప్రత్యేకంగా అభినందిస్తూ... అవయవదానం... మహాదానం అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ సమాజంలో విస్తృతంగా చాటి చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ హాస్పిటల్స్‌ను కార్పొరేట్ హాస్పిటల్స్‌కు దీటుగా, పోటీగా వైద్య సేవలు అందించే విధంగా తీర్చిదిద్దుతున్నామని మంత్రి పేర్కొన్నారు.

రెండున్నర సంవత్సరాల్లో ఆరోగ్యశాఖలో సుమారు 15 వేల పోస్టులను భర్తీ చేశామని, తాజాగా మరో 6238 పోస్టులను మంజూరు చేశామని మంత్రి గుర్తు చేశారు. పాత భవనాలు, అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్పిటల్స్, మెడికల్ కాలేజీలకు కొత్త భవనాలు నిర్మిస్తున్నామన్నారు. రోగ నిర్ధారణ కోసం అత్యాధునిక ఎక్విప్‌మెంట్, ఆపరేషన్ థియేటర్లు అందుబాటులోకి తీసుకొస్తున్నామని, ప్రభుత్వ హాస్పిటల్స్‌లోనే ప్రజలకు అన్నిరకాల మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా డాక్టర్లు, వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేస్తూ జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తీసుకొస్తున్నారని మంత్రి దామోదర రాజనర్సింహ ప్రశంసించారు.

# కస్టడీ డెత్ కేసులో తొమ్మిదిమంది పోలీసులకు జీవితఖైదు

**ముంబయి, జులై 3:** పోలీస్ కస్టడీ మరణం కేసులో మహారాష్ట్రలోని వాసిమ్ జిల్లా, సెషన్స్ కోర్టు చారిత్రక తీర్పును వెలువరించింది. సుమారు 15 ఏళ్ల క్రితం పోలీస్ స్టేషన్‌లో విచారణ పేరిట ఒక గిరిజన యువకుడిని దారుణంగా హింసించి చంపిన కేసులో అప్పటి పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ (థానేదార్) సహా తొమ్మిది మంది పోలీసులకు కోర్టు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించింది. 2011 మే 10వ తేదీ తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో మహారాష్ట్రలోని రిసోద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే పార్ధి (గిరిజన తెగ) వర్గానికి చెందిన 23 ఏళ్ల యువకుడు బెగ్యా నైను పవార్‌ను దొంగతనం అనుమానంతో పోలీసులు అతడిని ఇంటి నుంచి అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి క్రిమినల్ రికార్డ్ లేని బెగ్యా పవార్‌ను స్టేషన్‌కు తరలించి, నేరం అంగీకరించాలంటూ అప్పటి రిసోద్ థానేదార్ మహదేవ్ మాణిక్ ధాండే, ఇతర సిబ్బంది థర్డ్ డిగ్రీ ఉపయోగించి అత్యంత అనాగరికంగా కొట్టారు. పోలీసుల అమానుష దాడి కారణంగా బెగ్యా పవార్ పరిస్థితి విషమించడంతో ఉదయం 10 గంటల ప్రాంతంలో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మరణించాడు. అనంతరం నిర్వహించిన పోస్ట్‌మార్టం నివేదికలో బెగ్యా పవార్ శరీరంపై 44 తీవ్రమైన గాయాలు, రక్తం గడ్డకట్టిన గుర్తులు, ఎముకలు విరిగినట్లు తేలడంతో పోలీసులు చేసిన అరాచకం ప్రపంచానికి తెలిసింది. ఘటన జరిగిన తర్వాత, బాధితుడి వృద్ధ తల్లిదండ్రులు రిసోద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించినప్పటికీ, నిందితులు తమ అధికారులే కావడంతో స్థానిక పోలీసులు కేసు నమోదు చేయడానికి నిరాకరించారు. దీంతో పార్ధి సామాజిక వర్గం పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగింది. ప్రభుత్వం ఈ కేసును మహారాష్ట్ర సీఐడీకి బదలీ చేసింది. నిష్పక్షపాతంగా విచారణ జరిపిన సీఐడీ అధికారులు, తొమ్మిది మంది పోలీసులపై కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు.

# పోలీసు అకాడమి ఉద్యోగుల పదవీవిరమణ

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు అకాడమిలో 43 సంవత్సరాలపాటు పనిచేసిన ఇద్దరు ఉద్యోగులు పదవీవిరమణ చేయగా వారిని అకాడమి డైరెక్టర్ అభిలాష్ బిస్త్ ఘనంగా సన్మానించారు. హిమాయత్ సాగర్‌లోని అకాడమిలో ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ బాలరాజు, రీప్రోగ్రఫీ ఆపరేటర్ ఎల్లయ్యలను అకాడమి డైరక్టర్ సన్మానించి మెమొంటోలను అందజేశారు. పోలీసు శాఖలో వారి సేవలను ఆమె కొనియాడారు. బాలరాజు ఎస్ఐగా వుంటూనే డ్రైవర్‌గా పనిచేస్తూ ఉన్నతాధికారుల ప్రయాణాలను సాఫీగా సాగేలా చూసేవారని ఆమె అన్నారు. ఎల్లయ్య ప్రింటింగ్ ప్రెస్‌లో రీప్రోగ్రఫీ ఆపరేటర్‌గా ఎంతో సేవలందించారని ఆమె తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం
ఎల్లంపేట మునిసిపాలిటీ కార్యాలయం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా
mcyellampet2025@gmail.com

క్ర.సం.1, నిట్ నం. E1/05/2026-27, వివరణ: MCY(5) లో నిర్దేశిత పని చేపట్టుట, అంచనా ధర: 51.25 లక్షలు. బిడ్స్ స్వీకరణలకు ప్రారంభ/చివరి తేదీలు & సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 04.07.2026 సా.5.00 గం. వద్ద. బిడ్ స్వీకరణకు చివరి తేదీ & సమయం: 14.07.2026 సా.5.00 గం. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్లాట్‌ఫారం అనగా https://tender.telangana.gov.in వీక్షించండి. లేదా ఎల్లంపేట మునిసిపల్ కార్యాలయం సంప్రదించండి.
సం/- కమిషనర్, ఎల్లంపేట మునిసిపాలిటీ
DIPR.No.5436-PP/CL/Advt/1/2026-27, తేది: 03.07.2026



తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ
ఇ-టెండర్ ప్రకటన

ఫైల్ నం. 1026/2026/S6 తేది: 02.07.2026.

(1) పని కొరకు ప్రచురింపబడింది. టెండర్ ID: 712846 ప్రకారం సంగారెడ్డి జిల్లా, నారాయణ్‌ఖేడ్ రేంజ్ RF జుకల్ ఖుర్ద్ యొక్క compt నం.420లో అర్బన్ పార్క్ వద్ద హరిత నిధి పథకం క్రింద ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంపై సెక్యూరిటీ రూమ్ నిర్మాణం. www.tender.telangana.gov.in లోకి లాగింగ్ ద్వారా పని వివరాలు చూడవచ్చును. క్ర.సం.1, పని పేరు: సంగారెడ్డి జిల్లా నారాయణ్‌ఖేడ్ రేంజ్ యొక్క RF జుకల్ ఖుర్ద్ యొక్క నం.420 compt లో అర్బన్ పార్క్ వద్ద సెక్యూరిటీ రూమ్ నిర్మాణం. అంచనా మొత్తం రూ.లలో: రూ.16,10,481/-. 2. టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ మరియు బిడ్ డాక్యుమెంట్ దాఖలు: 04.07.2026 ఉ.10.00 గం. నుండి 13.07.2026 మ.3.00 గం. 3. టెక్నికల్ బిడ్ తెరచు తేది: 13.07.2026 సా.4.30 గం. 4. ప్రైస్ బిడ్ తెరచు తేది: 13.07.2026 సా.4.30 గం. కార్యాలయం చిరునామా: జిల్లా అటవీ శాఖాధికారి, సంగారెడ్డి, మల్లాపూర్ × రోడ్ దగ్గర, రాంచంద్రా రెడ్డి కాలనీ, సంగారెడ్డి-502001 (కాంటాక్ట్ నం.8142412347).
సం/- జిల్లా అటవీ శాఖాధికారి, సంగారెడ్డి
DIPR.No.5428-PP/CL/Advt/1/2026-27, తేది: 03.07.2026


# బ్రిక్స్ దేశాల కార్మిక బంధం మరింత బలోపేతం కావాలి

## హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ




బ్రిక్స్ ట్రేడ్ యూనియన్స్ ఫోరం సదస్సులో ప్రసంగిస్తున్న హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, చైర్మన్ సుంకరి మల్లేశం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 3, ప్రభాతవార్త:** బ్రిక్స్ దేశాల కార్మిక సంఘాల మధ్య పరస్పర సహకారం, అనుభవాల మార్పిడి, సామాజిక న్యాయ సాధన లో బ్రిక్స్ ట్రేడ్ యూనియన్స్ ఫోరం సమ్మిట్ కీలక వేదికగా నిలుస్తుందని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శుక్రవారం ఆర్టీసీక్రాస్‌రోడ్స్ లో భారతీయ మజ్దూర్ సంఘ్ కేంద్ర కార్యాలయంలో బ్రిక్స్ ట్రేడ్ యూనియన్స్ ఫోరం సమ్మిట్ సచివాలయం ప్రారంభోత్సవ సభ చైర్మన్ సుంకరి మల్లేశం ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఆర్థికాభివృద్ధి లక్ష్యాల సాధనలో భారతీయ మజ్దూర్ సంఘ్ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.

సుంకరి మల్లేశం మాట్లాడుతూ ప్రపంచ కార్మిక రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్ అవకాశాలపై ఈ సమ్మిట్‌లో విస్తృత చర్చలు జరుగుతాయని తెలిపారు. అందరికీ సామాజిక భద్రత, మహిళలు-భవిష్యత్ ఉద్యోగాలు, భవిష్యత్తు కోసం నైపుణ్యాలు, మానవ కేంద్రిత సాంకేతి కత-కృత్రిమ మేధస్సు వంటి అంశాలు ప్రధాన అజెండాగా ఉంటాయని వెల్లడించారు. ఈ సదస్సులో 14 బ్రిక్స్ దేశాల నుండి 50 మంది అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొన నున్నారు. వీరితో పాటు దేశీయంగా బీఎంఎస్, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, హెచ్‌ఎం ఎస్ వంటి కేంద్ర కార్మిక సంఘాల ప్రతినిధులు, యజ మాన్య సంస్థల ప్రతినిధులు, కార్మిక నిపుణులు, విద్యావేత్తలు సహా సుమారు 70 మంది ప్రతినిధులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. సమ్మిట్‌కు సంబంధించిన రాకపోకలు, ప్రోటోకాల్, సమాచార వినిమయం, సమావేశాల నిర్వహణ అంతా ఈ నూతన సచివాలయం నుండే సమన్వయం చేయబడు తుందని పేర్కొన్నారు. బీఎంఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ అఖిల భారత ఉపాధ్యక్షుడు సత్యజిత్ రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్, బీఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. రామిరెడ్డి, రాష్ట్ర సంఘటనా కార్యదర్శి రామ్‌మోహన్‌రావు, రాష్ట్ర నాయకుడు టి.కృష్ణతోపాటు వివిధ కేంద్ర కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 15న ఇందిరాపార్కు వద్ద నిరుద్యోగుల మహాధర్నా

## 6న ఇళ్లు, ఇళ్ల స్థలాల కోసం కూడా..

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** ఈ నెల 15న ఇందిరాపార్కు దగ్గర నిరుద్యోగులతో మహాధర్నా నిర్వహించనున్నట్టు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం మహాధర్నాను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 60 లక్షల ఉద్యోగాలను, తెలంగాణలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్ లో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య, టి.జ్యోతి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగా రెడ్డితో కలిసి మీడియా సమావేశంలో పాల్గొ న్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన 12 యేళ్ల కాలంలో నిరుద్యోగులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు.

ఒక్క రైల్వే శాఖలోనే పది లక్షల ఉద్యోగాల ఖాళీలున్నా యన్నారు. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం అని మోసం చేస్తేనే నిరుద్యోగులంతా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్‌రెడ్డి సర్కారు కూడా నిరు ద్యోగులకు న్యాయం చేయలేదని మండిపడ్డారు. నిరుద్యోగుల డిమాండ్ మేరకు 20 వేల పోలీసు పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు చేస్తున్న పోరాటానికి తమ పార్టీ సంపూర్ణ మద్దతిస్తున్నామనీ, ఆ పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొంటామని ప్రకటించారు. గుడిసెలు వేసుకున్న పేదలకు 120 గజాల స్థలమివ్వాలనీ, పేదలకు ఇళ్ల స్థలమిచ్చి ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలని డిమాండ్‌చేస్తూ ఈ నెల 6న వామపక్షాల ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాకు పేదలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేయడాన్ని నియంత్రించేందుకు చట్టం తేవాలని డిమాండ్ చేశారు.


స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వం
క్రీడల విభాగం
(యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ క్రింద ఒక స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ)
(మానవ వనరుల విభాగం-II)
హెడ్ ఆఫీస్, J N స్టేడియం కాంప్లెక్స్,
గేట్ నెం.10, లోధి రోడ్, CGO కాంప్లెక్స్,
న్యూఢిల్లీ-110003

ఫైల్.నెం. 01-04001(03)/7/2026-66 తేదీ: 10-06-2026

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, డిప్యుటేషన్ పద్ధతిలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఫైనాన్స్) నియామకం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది

యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని స్వయంప్రతిపత్తి గల సంస్థ అయిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (SAI), పే మ్యాట్రిక్స్ లెవెల్-13Aలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఫైనాన్స్) ఒక ఉద్యోగానికి 3 సంవత్సరాల కాలానికి డిప్యుటేషన్ పద్ధతిలో దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. అర్హులైన అధికారులు నిర్దేశిత నమూనాలో దరఖాస్తులను, అవసరమైన డాక్యుమెంట్లతో పాటు, డైరెక్టర్ కార్యాలయం (హ్యూమన్ రిసోర్సెస్ డివిజన్-II), SAI, జె.ఎన్. స్టేడియం కాంప్లెక్స్, లోధి రోడ్, న్యూఢిల్లీ-110003 చిరునామాకు సమర్పించవచ్చు. దరఖాస్తులను స్వీకరించే చివరి తేదీ 10-07-2026 (సాయంత్రం 5:00 గంటలు). వివరణాత్మక ప్రకటన, అర్హత ప్రమాణాలు, నమూనా మరియు సూచనలు SAI వెబ్‌సైట్‌లో (www.sportsauthorityofindia.nic.in) పై అందుబాటులో ఉంటాయి.

CBC 47103/11/0016/2627


# ఖనిజ రవాణా వాహనాల ఓవర్‌లోడింగ్ నియంత్రణకు డ్రైవర్ రిజిస్ట్రీ

## వేబ్రిడ్జి ఆధారిత ధ్రువీకరణ

## ప్రవేశపెట్టనున్న రాష్ట్ర రవాణా శాఖ

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఖనిజ రవాణా వాహనాల ఓవర్‌లోడింగ్ నియంత్రణకు వేబ్రిడ్జి ఆధారిత ధృవీకరణ, డ్రైవర్ రిజిస్ట్రీని ప్రవేశపెట్టాలని తెలంగాణ రవాణా శాఖ నిర్ణయించింది. రవాణా శాఖ కమిషనర్ డాక్టర్ కె. ఇళంబర్తి, ఖనిజ రవాణా వాహనాలకు వేయింగ్ ధృవీకరణను బలోపేతం చేయడానికి, అటువంటి వాహనాలకు ధృవీకరించిన డ్రైవర్ రిజిస్ట్రీని ప్రవేశపెట్టడానికి తీసుకోవాల్సిన చర్యలను సమీక్షించేందుకు, గనులు భూగర్భ శాస్త్ర శాఖ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (టిజిఎండిసి)అధికారులతో రవాణా శాఖ శుక్రవారం సంయుక్త సమావేశాన్ని నిర్వహించారు. ఖనిజ రవాణాకు వే బ్రిడ్జి ఆధారిత ధృవీకరణ, ఖనిజ రవాణా (ఇసుక, రాయితో సహా 23 నోటిఫైడ్ ఖనిజాలు) వేయింగ్ వివరాలు ప్రస్తుతం లోడింగ్ పాయింట్ వద్ద క్వారీ యజమాని ద్వారా ఆన్‌లైన్‌లో స్వీయప్రకటన చేయబడుతున్నాయని, మార్గమధ్యంలో స్వతంత్ర ధృవీకరణ లేకుండానే ట్రాన్సిట్ పర్మిట్ ఆటోమేటికల్‌గా జనరేట్ అవుతోందని గుర్తించారు. స్వతంత్ర ధృవీకరణ లేని కారణంగా, అనుమతించిన పరిమితికి మించి లోడ్ మోసుకెళ్ళే వాహనాలు గుర్తించబడకుండా ఉండే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం రోడ్డుపై అడ్డగించడం మాత్రమే అందుబాటులో ఉందని, వనరులతో కూడిన గుర్తింపు మార్గంగా మిగిలిపోయిందన్నారు. వ్యవస్థను బలోపేతం చేసేందుకు, రవాణా శాఖ వాహన లేదా క్వారీ యజమానుల అధీనంలో కాకుండా, రవాణా, గనులు భూగర్భ శాస్త్ర శాఖల ఉమ్మడి యాజమాన్యం నియంత్రణలో ఉండే ఎంపానెల్డ్ వే బ్రిడ్జిల వద్ద తప్పనిసరి ట్రాన్సిట్ వేయింగ్ దిశగా అడుగులు వేయనుంది. ట్రాన్సిట్ పర్మిట్ జనరేట్ అయిన తర్వాత, కొంత శాతం వాహనాలను యాదృచ్ఛికంగా ఎంపిక చేసి, మార్గమధ్యంలో నిర్దేశిత వే బ్రిడ్జి వద్ద తప్పనిసరి వేయింగ్‌కు పంపనున్నారు. దీని గురించి డ్రైవర్‌కు ఎస్ఎంఎస్/ వాట్సాప్ ద్వారా సమాచారం ఇస్తారు. అటువంటి వేయింగ్ కోసం హాజరు కాకపోతే దానిని ఓవర్‌లోడింగ్‌గా భావించి తదనుగుణంగా చర్యలు తీసుకుంటారు. ఎంపానెల్డ్ వే బ్రిడ్జిల నెట్‌వర్క్ విస్తరించే కొద్దీ కవరేజీని క్రమంగా పెంచుతారు. ఈ విధానం టిజిఎండిసి పరిధిలోని స్టోన్‌క్రషర్ యూనిట్లకు ఇప్పటికే అమలులో ఉన్నప్పటికీ ఇదే తరహా ఏపీఐ ఆధారిత ఆటోమేటిక్ వేయింగ్ వ్యవస్థను ఆధారంగా చేసుకున్నది. సంబంధిత గనులు, రవాణా చట్టాలకు అవసరమైన సవరణలు, అలాగే గుర్తించిన ఓవర్‌లోడ్‌పై నోటీసు జారీ కోసం వాహన్‌తో అనుసంధానం చేసే అంశాన్ని పరిశీలించనున్నారు. మైనింగ్ రవాణా డ్రైవర్లలో అధిక శాతం వలస కార్మికులు ఉన్నారని, తగిన శిక్షణ, ధృవీకరణ లేకుండా ఇటువంటి వాహనాలను నడపడం ఈ కేటగిరీ వాహనాలకు సంబంధించిన రోడ్డు ప్రమాదాలకు దోహదపడే అంశంగా గుర్తించారు. ఈ వాహనాన్ని నడిపే డ్రైవర్లందరి డ్రైవింగ్ లైసెన్స్ వివరాలను నమోదు చేయాలని, ప్రతి మైనింగ్ రవాణా వాహన యజమానిని రవాణా శాఖ ఆదేశించనుంది, డ్రైవర్‌కి సంబంధించిన వ్యక్తిగత వివరాలు, లైసెన్స్ వివరాలు జాతీయ సారథి డేటాబేస్ నుండి స్వయంచాలకంగా పొందబడతాయి. వాహనాలను వాహన్‌లో "మైనింగ్ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్"గా ఫ్లాగ్ చేస్తారు, ఫిట్‌నెస్ ధృవీకరణకు డ్రైవర్ వివరాలు సమర్పించి ఉండటం తప్పనిసరి చేస్తారు. గుర్తింపు పొందిన డ్రైవింగ్ శిక్షణా సంస్థల ద్వారా నమోదైన డ్రైవర్లకు తప్పనిసరి శిక్షణను తదుపరి చర్యగా చేపడతారు. సమావేశంలో రవాణా కమిషనర్ ఇళంబర్తి, గనులు భూగర్భ శాస్త్ర శాఖ మేనేజింగ్ డైరెక్టర్ అనుదీప్, రవాణా శాఖ అదనపు కమిషనర్ రమేష్, రవాణా శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చంద్రశేఖర్ గౌడ్, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (అడ్మిన్) శివలింగయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ సోమవారానికి వాయిదా

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** బాలికపై లైంగికదాడి ఘటనకు సంబంధించి పేట్ బషీరాబాద్ పోలీసుస్టేషన్‌లో నమోదైన పోక్సో కేసులో అరెస్టయి చర్లపల్లి జైల్లో రిమాండులో ఉన్న బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై విచారణను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసింది. తనపై నమోదైన పోక్సో కేసు రాజకీయ కుట్రలో భాగమని, తాను అమాయకుడినని, ఎలాంటి తప్పు చేయలేదని భగీరథ్ హైకోర్టుకు గత మంగళవారం విన్నవించడం తెలిసిందే. అక్రమంగా నమోదైన కేసులో తనకు వెంటనే బెయిల్ మంజూరు చేయాలని అతను కోరడం విదితమే. దీనిపై బుధవారం జరిగిన విచారణ వాయిదా పడగా శుక్రవారం నాడు మరోసారి జరిగింది. తాజా విచారణలో పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు.

బండి భగీరథ్ అమాయకుడు కాదని, నిందితుడని, ఈ కేసులో అతను నేరం చేశాడనడానికి ఆధారాలు ఉన్నాయని పోలీసులు తెలిపారు. ఈ కేసులో అతనికి బెయిల్ ఇస్తే సాక్ష్యాలు తారుమారు అయ్యే ప్రమాదం వుందని, బాధితురాలిని బెదరించే వీలుందని పోలీసులు తెలిపారు.

ఇదే సమయంలో బాధితురాలి తరఫున న్యాయవాది హైకోర్టుకు హాజరయ్యారు. బాధితురాలి తరపున వాదనలు వినిపించేందుకు, అఫిడవిట్ దాఖలు చేసేందుకు సమయం కావాలని కోరారు. అన్నివర్గాల వాదనలు విన్న హైకోర్టు ఈ కేసు తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది.


బంగారం వేలం నోటీసు
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("BFL");
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి - పూణె రోడ్డు,
అకుర్ది, పూణె 411035
BAJAJ FINANCE

రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందు మూలంగా తెలియచేయునది ఏమనగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీతలకు పలుమార్లు నోటీసులు పునరావృతం చేసినప్పటికీ తిరిగి చెల్లింపు చేయడం లో విఫలమయ్యారు లేదా కావలసిన లాభం కేటాయించడం లో విఫలమయ్యారు, ఈ పేర్కొనబడిన కారణం వలన, లోన్ చెల్లింపు కోసం సెక్యూరిటీగా రుణగ్రహీత(లు) అందచేసే గోల్డ్ ఈ కింది నియమాలకు లోబడి "యథాతథంగా" వేలం వేయబడుతుంది: 1. పబ్లిక్ నోటీసు యొక్క పూర్తి వివరాలు యాక్సెస్ చేయడానికి కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. (గోల్డ్ వివరాలు & స్థూల బరువు), 2. All about our Terms and Conditions - Bajaj Finance Limited పై పూర్తి బిడ్డర్ నియమాలు ఉపలబ్ధం ఉన్నాయి 3. వేలం వేసే రోజు లేదా అంతకంటే ముందుగా ఆన్‌లైన్ ద్వారా బిడ్డర్స్ ₹ 25,000/- ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) తప్పనిసరిగా డిపాజిట్ చేయాలి; 4. వేలం వేసే వేదిక వద్ద ఉదయం 10 గంటలకి చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామా తో తప్పనిసరిగా వ్యక్తిగతంగా హాజరు కావాలి. వేలం తేదీ లో ఏదైనా మార్పు గురించి వేలం కేంద్రం లో ప్రదర్శించబడుతుంది. బిడ్ సమర్పణ పైన పేర్కొన్న నియమాలను అంగీకరించినట్లుగా పరిగణించబడుతుంది. ఏవైనా సందేహాల కోసం, wecare@bajajfinserv.in ను సంప్రదించండి.

(10-08-26): ఆర్మూర్ - అంబేద్కర్ చౌరస్తా; PB56SGL25845429. భద్రాచలం - ఆర్టీసీ బస్ స్టాండ్; PEK5SGL17900600, 25143222, 25461334, 26732292. భైంసా - నిర్మల్ రోడ్; PPA4SGL26205898, 26265908, 27005249, 27342582, 28532367, 28543001, 28464047. బోధన్ - నాందేడ్ మెయిన్ రోడ్; PEJ7SGL24487324. భూపాల్‌పల్లి - మెయిన్ రోడ్; PCW2SGL18002428, 25092380, 26251542, 26776847. చౌటుప్పల్ - మార్కెట్ ఏరియా; PCW3SGL27222523. గద్వాల్ - రాజీవ్ మార్గ్; PCW4SGL18222359, 28067112, (11-08-26) గజ్వేల్ - సిద్దిపేట్; PEJ6SGL17902757, 17982902, 26428065, 26715061, 27203114, 29080641. గోదావరిఖని - కల్యాణ్ నగర్; PEK6SGL28706422. హాలియా - దేవరకొండ మెయిన్ రోడ్; PGC7SGL24304045, 25428781, 26989384, 29125486. హుజూరాబాద్ - వరంగల్ రోడ్; PJH1SGL24099370, 27008690, 27171471, 28139480. జగిత్యాల్ - ధర్మపురి రోడ్; PCW6SGL26248018. కామారెడ్డి - నిజాంసాగర్ రోడ్; PB6QSGL24754138, 26840139, 27164271, 28247837, 28255187, 28323788, 28698970, 29111277. (12-08-26) కామారెడ్డి - విద్యా నగర్; PKQ4SGL27417751, 28947142. కరీంనగర్ - సీవీఆర్ఎన్ రోడ్; PCW8SGL25115563, 26737681. ఖమ్మం - గాంధీ చౌక్; PB54SGL23740885, 25701207, 25652155, 28262386, 28465370, 28695159, 28887430, 29089692, 29067264. ఖమ్మం - జమ్మిబండ రోడ్; PGG1SGL16626580, 16730533, 17702138, 18222814, 18296785, 23763167, 25087877, 26852017, 26753815, 26994266, 28279316. ఖమ్మం - ఖానాపురం హవేలీ; POH9SGL26953442. కొండ - మల్లెపల్లి సాగర్ రోడ్; PJV4SGL25529105, 26966482, 27541452, 28280133, 28714216. కోస్గి - శివాజీ చౌక్; PJH6SGL17760149. (13-08-26): కొత్తగూడెం - మధుర బస్తీ; PEJ5SGL26748419. మహబూబ్‌నగర్ - తెలంగాణ చౌరస్తా; PMJ9SGL24475198, 25911064, 26854916, 28485572. మహబూబ్‌నగర్ - జడ్చెర్ల; POI2SGL28857415. మంచిర్యాల - హైదరాబాద్ రోడ్; PCW9SGL17788853, 25863883, 27407304. మెదక్ - టి.ఎల్. బ్రాహ్మణ్ స్ట్రీట్; PCX2SGL23768942, 24087691. మెట్‌పల్లి - మెయిన్ రోడ్; PEF7SGL15531492, 18033931, 24074666, 28482259. (14-08-26) మిర్యాలగూడ - టీజేఎల్; PNT9SGL24407551, 25491347, 26428744, 28259178. ములుగు - గాంధీ చౌక్; PJV5SGL24406511, 26710300, 27745201, 28023355. నాగర్‌కర్నూల్ - టీజేఎల్; PNY5SGL25656774. నారాయణపేట్ - నర్సిరెడ్డి చౌరస్తా; PJH5SGL17476152, 17992463, 26800267, 29114375. నర్సంపేట్ - జై శ్రీ థియేటర్; PCX3SGL28020078. నిర్మల్ - గంగా కాంప్లెక్స్; PCX4SGL26836701. నిజామాబాద్ - కపిల హోటల్ రోడ్; PB94SGL23808559, 24658871, 24892189, 24896082, 26245355, 27376802, 28866692. (17-08-26) నిజామాబాద్ - వినాయక్ నగర్; PCX5SGL17560948, 24147460, 28041799. పరిగి - బహదూర్‌పేట్; PMK2SGL25092414, 26419659, 28747265. పర్కల్ - బస్ స్టాండ్; PJG8SGL24459290, 27737568, 27720586, 27710542, 28044143. పటాన్‌చెరు - టీజేఎల్; PY29SGL14020987, 24289817. పెద్దపల్లి - సుభాష్ నగర్; PEO3SGL17901098, 26220412, 26417923, 28319225, 28478932, 29078763. సదాశివపేట్ - రావయ్య నగర్; PCX6SGL25659722, 29127727. (18-08-26) సహద్ నగర్ - వెంకటేశ్వర కాలనీ; PCX7SGL23753964, 24250213, 26782753, 26992281, 27182988, 27352883. సంగారెడ్డి - టీజేఎల్; POA5SGL24274388, 25150597, 25837381, 26468096, 26487260. సత్తుపల్లి - సూపర్ మార్కెట్; PCX8SGL28009603. శంషాబాద్ - టీజేఎల్; POA8SGL24410423, 27528090. సిద్దిపేట్ - మెదక్ రోడ్; PGM8SGL24885443, 27410899, 27747085. సిరిసిల్ల - మెయిన్ రోడ్; PB66SGL24323254, 26233625, 28757952. సూర్యపేట్ - గాంధీ విగ్రహం; PJG4SGL24089563, 24035264, 24283094, 25532174, 26178230, 26511351, 28708990. (19-08-26) తాండూర్ - ఇందిరా చౌక్; PDA6SGL17448911, 17950064, 17956041, 24272130, 27195515, 28080365. తూప్రాన్ - రామాయంపేట్ రోడ్; PJT5SGL24247211, 26248024, 27022637, 27175397. వనపర్తి - రాజీవ్ చౌక్; PCX9SGL26461899, 28856528. వరంగల్ - స్టేషన్ రోడ్; PO4ISGL24975725. వరంగల్ - సుబేదారి; PB55SGL28068886. యెల్లందు - బుగ్గవాగు; PGC4SGL24273628, 24243321, 26429936, 28311762, 28913842, 29086341. జహీరాబాద్ - ఆర్టీసీ బస్ స్టాండ్; PER4SGL28280323.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**సిఎస్ సంజయ్‌జాజుకు ఎమ్మెల్సీ మల్క కొమరయ్య విజ్ఞప్తి**

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయ, ఉద్యో గుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుకు విజ్ఞప్తి చేశారు. కరీంనగర్- నిజామాబాద్- ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యా సంస్థలకు సంబంధించిన పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది బదలీలకు వెంటనే అనుమతులు మంజూరు చేయాలని మల్క కొమరయ్య కోరారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్‌ఎస్)ను తెలంగాణ మోడల్ స్కూల్స్, గురుకులాలు, కేజీబీవీలు, సమగ్ర శిక్ష, యుఆర్‌ఎస్‌ల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది అందరికీ వర్తింపజేయాలన్నారు. అన్ని శాఖల్లో జి.ఓ.ఎం.ఎస్. నెం.190ని సమర్థవంతంగా అమలు చేయాలని సీఎస్‌కి రాసిన లేఖలో కోరారు. డీఎస్‌సీ-2003 ద్వారా ఎంపికైన అర్హత కలిగిన ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) వర్తింపజేయాలన్నారు. తెలంగాణలోని 194 మోడల్ స్కూల్స్ రెగ్యులర్ ఉపాధ్యాయులను స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్‌లో విలీనం చేసి.. వారి వేతనాలను 010 హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని గురుకుల విద్యాసంస్థల్లో ఏకరీతి పని వేళలను, ఒకే విధమైన టైమ్‌టేబుల్‌ను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## విహెచ్‌ను పరామర్శించిన మాజీ సిఎల్పీ నేత జానారెడ్డి



**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** సోమాజిగూడలోని ఒక్క ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ కాంగ్రెస్ నేత, రాష్ట్ర ప్రభుత్వ బిసి సంక్షేమ శాఖ సలహాదారులు వి.హనుమంతరావును సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ సిఎల్పి నేత కె.జనారెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఏసియాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యూరాలజి ఎండి డాక్టర్ పూర్ణ చందర్‌రెడ్డితో మాట్లాడి విహెచ్ ఆరోగ్యపరిస్థితి తెలుసుకొన్నారు. విహెచ్‌కు దాదాపు ఇన్‌ఫెక్షన్ తగ్గిపోయిందని ఒక వారం రోజులు విశ్రాంతి తీసుకొంటే సరిపోతుందని జానాకు పూర్ణ చందర్‌రెడ్డి వివరించారు. దేశంలో జరుగుతున్న సమకాలిన రాజకీయాలు సర్ తదితర అంశాలపై ఇరువురు సీనియర్ నేతలు మాట్లాడుకొంటూ గతకాలం రాజకీయాలను జ్ఞాపకం చేసుకొన్నారు.

## 6న ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎస్సీ గురుకులా ల్లోని జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం ఈ నెల 6న స్పాట్ అడ్మిషన్లను నిర్వహించనున్నట్టు సొసైటీ ఇన్‌ఛార్జ్ కార్యదర్శి శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పాట్ అడ్మిషన్లను జిల్లా స్థాయిలో నిర్వహించనున్నట్టు ప్రకటించారు. ఎస్సీ గురుకులాల్లోని జూనియర్ కాలేజీల్లో ఇంటర్ అడ్మిషన్ల కోసం ఆర్‌జేసీ సెట్-2026ను నిర్వహించిన విషయం తెలిసిందే. ఆర్‌జేసీ సెట్ ద్వారా ఎస్సీ గురుకులాల్లోని జూనియర్ కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం ఇప్పటికే రెండు విడతల్లో అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేశారు. అయినప్పటికీ ఇంకా కొన్ని సీట్లు మిగిలి ఉన్న నేపథ్యంలో ఆయా సీట్ల భర్తీ కోసం జిల్లా స్థాయిలో ఈ నెల 6న స్పాట్ అడ్మిషన్లను చేపట్టనున్నట్టు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సొసైటీ సెక్రటరీ సూచించారు.

## కాలె యాదయ్య హఠావో.. కాంగ్రెస్ పార్టీకో బచావో

**ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తల ధర్నా**

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే కాలె యాదయ్య హఠావో కాంగ్రెస్ పార్టీకో బచావో అంటూ ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తలు గాంధీ భవన్ ఎదుట నిరసనకు దిగారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఏ పార్టీలో ఉన్నాడో కూడా చెప్పకుండా కనీసం కాంగ్రెస్ కండువా కూడా కప్పుకోవడం లేదని కార్యకర్తల ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో ఏండ్ల నుంచి పార్టీని నమ్ముకొని పని చేస్తున్న తమకు కాంగ్రెస్ పార్టీలో సరైన గుర్తింపు లేదని వాపోయారు. నిన్నగాక మొన్న వచ్చిన కాలె యాదయ్య అసలైన కాంగ్రెస్ కార్యకర్తలను కలుపుకొని పోకుండా ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాదయ్య చెర నుంచి కాంగ్రెస్ పార్టీని కాపాడాలని గాంధీభవన్ ఎదుట ఆందోళన చేపట్టారు.




సమావేశంలో మాట్లాడుతున్న జి.చెన్నయ్య

## ఆగస్టు 11 నుంచి ఉధృతంగా పోరాటాలు

**మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య**

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లక్షలాది మంది మాలలకు రాజ్యాంగబద్ధమైన విద్య, ఉద్యోగ రంగాలలో అవకాశాలు దక్కకుండా రోస్టర్ పాయింట్లు ఏర్పాటు చేసిన ప్రభుత్వం తక్షణమే రోస్టర్ పాయింట్లను సవరించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆగస్టు 11వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతంగా పెద్ద ఎత్తున పోరాటాలను నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు తదితరులతో కలిసి జి.చెన్నయ్య మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణలో మాలలకు 5 శాతం కేటాయించిన గ్రూపు-3లోని మాల, మాల అనుబంధ కులాలకు కొన్ని నోటిఫికేషన్‌లలో సున్నా పోస్టులు, మరికొన్ని నోటిఫికేషన్‌లలో 2 శాతం లోపు ఉద్యోగాలు కేటాయిం చడమంటే మాల కులాన్ని అణిచివేసే కుట్ర ఉందని ఆయన ఆరోపిం చారు. ప్రభుత్వం తక్షణమే దీనిపై స్పందించి రోస్టర్ విధానాన్ని సరిచేయాలని డిమాండ్ చేశారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో మాలలకు పూర్తిగా అన్యాయం జరిగిందని, జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వంలోని పెద్దలకు వివరించడం జరిగిందని, దీనికి అందరూ అంగీకరించినప్పటికి సవరించడానికి వచ్చిన ఇబ్బంది ఏమి వచ్చిందని, తక్షణమే సబ్‌కమిటి మంత్రులందరూ స్పందించి మాలలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బైండ్ల శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు సరళ తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి మరో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ

**త్వరలో సిఎం చేతుల మీదుగా ప్రారంభం**

**వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండలం అంజనాపురంలో నిర్మిస్తున్న ఆయిల్ పామ్ కర్మాగారం పనులు తుది దశలో ఉన్నాయని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. త్వరలో సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించే అవకాశం ఉన్నట్లు చెప్పారు. హైదరాబాద్ సచివాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆయిల్ పామ్ రైతులకు మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా మరో ఆధునిక ఆయిల్ పామ్ కర్మాగారాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. గంటకు 15 టన్నుల ఆయిల్ పామ్ గెలలను క్రష్ చేసే సామర్థ్యంతో దీన్ని సుమారు రూ.250 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నారని తెలిపారు. ఆయిల్ ఫెడ్ వారిచే నడుపబడుతున్న మిల్లులలో ఏ మిల్లులలో అయితే ఎక్కువ ఒఇఆర్ వస్తుందో దాన్ని గెలల ధరను నిర్ణయించడానికి ప్రామాణికంగా తీసుకుంటున్నామని చెప్పారు. కాని ప్రైవేట్ కంపెనీలు అన్ని మిల్లుల సరాసరి ఒఇఆర్ ని ప్రామాణికంగా తీసుకోవాలని కోర్టుకు వెళ్లడం వల్ల రైతులకు గెలల ధర తక్కువయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులను ఇబ్బందులకు గురిచేసేలా వ్యవహరిస్తే మా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడానికి అయినా వెనుకడుగు వేయదని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇప్పటికే కొత్తగూడెం జిల్లాలోని అప్పారావుపేట, అశ్వారావుపేట, సిద్ధిపేట్ జిల్లా నర్మెట్టలో ఆయిల్ పామ్ కర్మాగారాలు రైతులకు సేవలందిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 81,263 మంది రైతులు సుమారు 2.97 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో కనీసం ఒక ఆయిల్ పామ్ కర్మాగారం ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే రానున్న ఐదేళ్లలో రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో సాగు విస్తరించే లక్ష్యంతో ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గు చూపాలని సూచించారు. కొత్త కర్మాగారాల ఏర్పాటు, ప్రాసెసింగ్ సదుపాయాల కల్పనతో పాటు రైతులకు ఎకరానికి రూ.46,250 సబ్సిడీ కూడా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ.23,852గా ఉందని, ఇది పామాయిల్ చరిత్రలోనే అత్యధిక ధర అని చెప్పారు.

# 8 నుంచి పిజి ఎంట్రన్స్ పరీక్షలు

**ఇప్పటివరకు హాల్‌టికెట్లు జారీకాలేదు**

**ఆందోళనలో అభ్యర్థులు**

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 9 యూనివర్సిటీల్లో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)-2026 పరీక్షలు ఈ నెల 8 ననుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 15 వరకు పరీక్షలు కొనసాగను న్నాయి. ప్రతి రోజు మూడు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నారు. అయితే ఇప్పటి వరకు ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లను అధికారులు విడుదల చేయలేదు. మరో 4 రోజుల్లో పరీక్షలు జరగనుండగా ఇప్పటి వరకు హాల్ టికెట్లు జారీ కాకపోవడంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. హాల్ టికెట్లు జారీ అయితే తమకు ఏ పరీక్షకు ఎక్కడ పరీక్షా కేంద్రం ఉందో తెలుసుకునే అవకాశం ఉంటుందని తదనుగుణంగా రవాణా సౌకర్యాలను చూసుకోవల్సి ఉంటుందని అభ్యర్థులు అంటున్నారు.

సాధారణంగా ఏదైనా ప్రవేశ పరీక్షకు సంబంధించి పరీక్షలకు కనీసం వారం రోజుల ముందుగానే హాల్ టికెట్లను జారీ చేస్తారు. కానీ సీపీజీఈటీ-2026కి సంబంధించిన హాల్ టికెట్లు పరీక్షలు మరో 4 రోజులే ఉన్నప్పటికీ ఇప్పటి వరకు జారీ చేయలేదు. సీపీగెట్ పరీక్షల నిర్వహణ బాధ్యతను మొదటిసారిగా కాకతీయ యూనివర్సిటీకీ ఉన్నత విద్యా మండలి అప్పగించింది. గత ఏడాది వరకు సీపీగెట్‌ను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించేది.

ఈ ఏడాది ఆ బాధ్యతను కాకతీయ యూనివర్సిటీకి అప్పగించారు. సీపీగెట్-2026కి ఈ ఏడాది సుమారు 53 వేల మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మాగాంధీ. పాలమూరు, జేఎన్‌టియుహెచ్, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం, డాక్టర్ మన్మోహన్సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాల్లో పీజీ ప్రవేశాలకు సీపీగెట్‌ను నిర్వహిస్తున్నారు. ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, పీజీ ఐదేళ్ల కోర్సుతోపాటు 44 కోర్సుల్లో అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నారు.

ఈ నెల 8 నుంచి 15 వరకు ప్రతి రోజూ మూడు విడతల్లో ఆన్‌లైన్(సీబీటీ)లో పరీక్షలను నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించనున్నారు. హైదరాబాద్‌తో పాటు వరంగల్, ఖమ్మం, కోదాడ, కరీంనగర్, ఆదిలాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. హాల్ టికెట్ల జారీకి సంబంధించి సీపీగెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ రాజేందర్‌ను వార్త ప్రతినిధి సంప్రదించగా శుక్రవారం మధ్యాహ్నం నుంచి అందుబాటులోకి వస్తాయని చెప్పారు. కానీ వాస్తవానికి శుక్రవారం రాత్రి 7 గంటల వరకు కూడా హాల్ టికెట్లను అందుబాటులోకి తీసుకురాలేదు.

## సిఎం ప్రజావాణికి అందిన దరఖాస్తులు 301

**హైదరాబాద్ (బేగంపేట) జులై 3,ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీలో 301 దరఖాస్తులు అందాయి.వీటిలో పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 170దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు 27, సాంఘిక సంక్షేమ శాఖకు 17,ప్రవాసీ ప్రజావాణికి 02దరఖాస్తులు వచ్చాయి.ఇతర శాఖలకు సంబంధించి 85దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి కె.విద్యాసాగర్ దరఖాస్తులను స్వీకరించి ఎండార్స్‌మెంట్ చేసి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరిం చారు. వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న ఆయాలు, ఏ ఎన్ ఎం లు, అంగన్‌వాడీ సిబ్బంది పెద్ద సంఖ్యలో సీఎం ప్రజావాణీకి తరలివచ్చి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. పిఎఫ్ అమలు చేయాలని, వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు దరఖాస్తు అందించారు. ప్రీప్రైమరీ పిల్లలను అంగన్ వాడీలోనే కొనసాగించాలని వారు కోరారు.నూతనంగా పోస్టింగ్ అయిన స్టేట్ నోడల్ అధికారి కె.విద్యాసాగర్ ను చిన్నారెడ్డి దగ్గరుండి ప్రతి డెస్క్‌కు తీసుకునివెళ్లి అధికారులను పరిచయం చేసి ప్రజావాణీ అమలుజరుగుతున్న తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ఉమేందర్,డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై సమన్వయ మండలి వైస్‌ఛైర్మన్ మంద భీంరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సిఎం ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డా.జి.చిన్నారెడ్డి, నోడల్ అధికారి కె.విద్యాసాగర్.

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై 6న అఖిలపక్ష సమావేశం

**బిసి జెఎసి చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్**

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఈనెల 6న అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్టు బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీల బంద్‌కు సహకరించిన విద్యాసంస్థలకు, ఉద్యమకారులకు జాజుల ధన్యవాదాలు తెలిపారు. ఫీజు రీయింబర్స్ మెంట్‌ను పాత పద్ధతిలోనే అమలు చేయాలని, ఫీజుల బకాయిలు తక్షణమే విడుదల చేయాలనే ప్రధాన డిమాండ్స్‌తో ఈ నెల 2న జరిగిన కాలేజీల బందు సంపూర్ణంగా విజయ వంతమైందన్నారు. ఇదే అంశంపై ఈనెల 6న హైదరాబాదులో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నట్టు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను పూర్తిగా అమలు చేయాలని 6 నెలలుగా శాంతియుతంగా ప్రజాసంఘంగావిద్యార్థులు పెద్ద ఎత్తునపోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వంలో చలనం రావడం లేదన్నారు. ఇప్పటికే కలెక్టరేట్ల ముట్టడి, సచివాలయం ముట్టడి, నిరసన దీక్షలు చేపట్టినా ప్రభుత్వం నుండి సానుకూల నిర్ణయం రావడం లేదన్నారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలన్నీ ఒక్కటే

**ఆ పార్టీలవి పొలిటికల్ డ్రామాలే**

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్**

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న సర్కార్ అప్పుల సర్కారు.. ఇది తప్పుల సర్కారు.. ప్రజలకు, రాష్ట్రానికి తీరని నష్టం చేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలన్నీ ఒక్కటే అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు కలిసి నడుపు తున్న పొలిటికల్ డ్రామాతో రాష్ట్రం పూర్తిగా సర్వనాశనమవుతుందని విమర్శించారు. గత 10 సంవత్సరాలు బిఆర్ఎస్ రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ముంచితే, ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండున్నర ఏళ్లలోనే రూ.4 లక్షల కోట్ల అప్పులు తెచ్చి అంతకుమించి దోచుకుంటుందని ఆరోపించారు. ఈ రెండు ప్రభుత్వాలు ప్రజల రక్తమాంసాల మీద రాజకీయాలు చేస్తూ రాష్ట్రానికి తీరని నష్టం చేశాయని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ సమావేశాల్లో కేవలం అప్పుల గురించే చర్చిస్తున్నారని దుయ్యబట్టారు. మూసి ప్రాజెక్ట్ మొదటి దశ ప్రారంభం కోసమే ప్రభుత్వం రూ. 6 వేల కోట్ల అప్పు కోసం ప్రయత్నిస్తుందన్నారు. ఈ అప్పులన్నీ రాష్ట్ర అభివృద్ధి కోసం కాదు.. తమ పార్టీకి సహకరించే కాంట్రాక్టర్లకు పనులు కట్టబెట్టి, వందలాది ఎకరాల విలువైన భూములను అనుయాయులకు అప్పజెప్పి, వేల కోట్ల కమీషన్ల ద్వారా లబ్ధి పొందడానికేనని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అప్పులకు కూడా కేంద్ర ప్రభుత్వమే జామీన్ (గ్యారెంటీ)గా ఉంటూ అప్పులు ఇప్పిస్తోందనే నిజాన్ని ప్రజలకు ఎందుకు చెప్పడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన ఒకే ఒక్క అభివృద్ధి ఏంటో రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. 100శాతం రుణమాఫీ అయ్యిందని గొప్పలు చెప్పుకుంటున్న సిఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసురుతున్నా, రుణమాఫీ కాని రైతులతో నేను మాట్లాడిస్తా, మీరు వస్తారా? అంటూ ప్రశ్నించారు.

# టీచర్లకు బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనంపై ఉపాధ్యాయ సంఘాల మండిపాటు

**అవమానపరిచే నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్**

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాంశాలల్లో చదివే విద్యార్థులతోపాటు అక్కడ బోధన చేసే ఉపాధ్యాయులకు బోధనేతర సిబ్బందికి కూడా ఉదయం బ్రేక్‌పాస్ట్, మధ్యాహ్నం భోజనం అమలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై ఉపాధ్యాయ సంఘాలు మండి పడుతున్నాయి. ఈ నిర్ణయం తమను అవమానించేదిగా ఉందని.. వెంటనే దీనిని ఉపసంహారించుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. టీచర్లకు బ్రేక్‌పాస్ట్, మధ్యాహ్న భోజనం అమలు చేయడంపై పలు ఉపాధ్యాయ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం మూలంగా ఉపాధ్యాయులకు బ్రేక్‌పాస్ట్, మధ్యాహ్న భోజనం అమలుచేయనున్న నేపథ్యంలో రాష్ట్రంలోని 1.08 లక్షల మంది ఉపాధ్యాయులు, మరో 10వేల మంది బోధనేతర సిబ్బందికి అయ్యే ఖర్చును ప్రభుత్వం ప్రతినెలా భరించాల్సి ఉంటుంది.

ఈ ఖర్చును ఉపాధ్యాయులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం కోసం కాకుండా ఇతర అభివృద్ధి పనులకు ఉప యోగించాలని ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాయి. ప్రభుత్వ టీచర్లకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం అభ్యంతరకరమని ఎస్‌టీయూటీఎస్ అభిప్రాయ పడింది. పాఠ శాలల్లో విద్యార్థులకు అందించే అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాన్ని ఉపాధ్యాయులకు కూడా అమలుచేయాలని రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం పట్ల ఎస్‌టీయూ టీఎస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మధ్యాహ్న భోజన పథకం ప్రధాన ఉద్దేశ్యం పేద, బడుగుబలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారం అందించి వారి ఆరోగ్యం, హాజరు శాతం, విద్యా భివృద్ధిని మెరుగుపరచడం కోసమని సంఘం రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ అన్నారు. కాబట్టి ప్రభుత్వం తన దృష్టిని పూర్తిగా విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను మరింత మెరుగుపరచడంపైనే కేంద్రీకరించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్న ఏజెన్సీలకు గౌరవ వేతనం పెంచడంతోపాటు బిల్లులను సకాలంలో చెల్లించాలని, విద్యార్థులకు అందించే గుడ్డు ధరను ప్రస్తుత మార్కెట్ ధరకు అనుగుణంగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల సమాజంలో ఉపాధ్యాయుల గౌరవానికి భంగం కలిగే అవకాశం ఉందని, ప్రజల్లో చులకన భావం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. ఇవ్వాల్సిన డిఏలు, పిఆర్‌సి ఇవ్వకుండా దాటవేస్తూ ..అడగని ఈ ఉచిత భోజన పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ఉపాధ్యాయ లోకాన్ని అలాగే యావత్ ఉద్యోగులను ప్రలోభపెట్టడమేనన్నారు. తక్షణమే ఉద్యోగ ఉపాధ్యాయ వర్గానికి ఇవ్వాల్సిన డిఎలను ఇస్తూ, పిఆర్‌సి నివేదికను తెప్పించుకుని దానిని వర్తింపజేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సంజయ్ జాజుని కలిసిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

## డిపిసిలు ఏర్పాటు చేసి త్వరగా ప్రమోషన్లు ఇవ్వాలి

**నూతన ప్రభుత్వ సిఎస్ సంజయ్‌జాజుకు టిజిఒ విజ్ఞప్తి**

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** వివిధ ప్రభుత్వ శాఖల్లో డిపార్ట్ మెంటల్ ప్రమోషన్ కమిటీ(డిపిసి)లను ఏర్పాటుచేసి త్వరగా పదోన్నతులు కల్పించాలని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్(టిజివో) ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా (సీఎస్) బాధ్యతలు స్వీకరించిన సంజయ్ జాజుని టిజివో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా వారి నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ, ఉద్యోగులు ప్రజాపరిపాలనకు సంబంధించిన అంశాల్లో వారి సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగుల సమస్యలైన పిఆర్‌సి, హెల్త్‌కార్డులు త్వరితగతిన ఇవ్వాలని, అలాగే డిపిసిలు ఏర్పాటు చేసి ప్రమోషన్స్ ఇప్పించాలని కోరారు. సీఎస్‌తోపాటు సీఎం సెక్రటరీ శేషాద్రి, సీఎం సెక్రటరీ శ్రీధర్, సీఎం ఓఎస్డి వేముల శ్రీనివాస్‌ను కోరగా వారు సానుకూలంగా స్పందించారని టిజివో నాయకులు తెలిపారు.

## నేడు ఎఐసిసి మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కాలాంబ రాక

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** ఎఐసిసి మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కాలంబా శనివారం హైదరాబాద్‌కు వస్తున్నారు. అల్కా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద యం 10 గంటలకు జరగబోయే నేషనల్ లీగల్ కంక్లేవ్‌లో పాల్గొంటారు.5వ తేదీన ఆదివారం నాడు ఉదయం 11 గంటలకు అల్కా లాంబ గాంధీ భవన్ లో ప్రెస్ మీట్ లో మాట్లాడుతారు. అనంతరం 12 గంటలకు మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అధ్యక్షతన జరిగే మహిళ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

## ఉద్యమకారుల సంక్షేమ దిశగా కేశవరావు కమిటీ 6న తొలి సమావేశం

**హైదరాబాద్, జులై 3 ప్రభాతవార్త:** ఉద్యమకారుల సంక్షేమంపై సంప్రదింపులకు కె. కేశవరావు కమిటీ శ్రీకారంచుట్టింది. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారి సంక్షేమానికి చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి సిఫార్సులు చేయడానికి జీఓ నెం. 679 ద్వారా ప్రభు త్వం ఏర్పాటు చేసిన కమిటీ ఈ నెల 6వ తేదీ నుంచి ఉద్యమకారులతో విస్తృత స్థాయి సంప్రదింపుల కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. కె. కేశవరావు అధ్యక్షతన ఏర్పాటైన ఈ కమిటీలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ కోదండరామ్, అద్దంకి దయాకర్, రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి సభ్యులుగా ఉన్నారు. ఈ సంప్రదింపుల ప్రక్రియ దాదాపు రెండు వారాల పాటు కొనసాగనుంది.జూలై 6న జరిగే తొలి సమావేశంలో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి జెఎసి నాయకులతో కమిటీ సమావేశం కానుంది. జులై 7న కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థి జెఎసి నాయకులతో సమావేశం నిర్వహించనుంది. జులై 8న ఇతర విశ్వవిద్యా లయాల విద్యార్థి జెఎసిలు, వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులతో కమిటీ చర్చలు జరపనుంది.మిగిలిన సమావేశాల షెడ్యూల్‌ను త్వరలో ప్రకటి స్తామని కమిటీ సభ్యులు తెలిపారు. సమావేశాలకు ఆహ్వానితులకు ప్రత్యే కంగా సమాచారం అందజేస్తామనిపేర్కొన్నారు. ఉద్యమకారులు,సంబంధిత ప్రతి నిధులు ఈ సంప్రదింపుల కార్యక్రమానికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## 41,53,185 మంది చిన్నారులకు పోలియో చుక్కలు

**101.4 శాతం కవరేజీ సాధించిన వైద్య, ఆరోగ్య శాఖ**

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. రాష్ట్రంలో ఐదేళ్లలోపు 40,97,749 మంది చిన్నారులు ఉంటారని అంచనావేయగా, మొత్తం 41,53,185 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన వైద్య, ఆరోగ్య శాఖ 101.4 శాతం కవరేజీ సాధించింది. పోలియో బూత్‌లతోపాటు ఇంటింటికీ వెళ్లి మిగిలిపోయిన చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయడం ద్వారా ఆరోగ్య శాఖ తన లక్ష్యాన్ని అధిగమించింది. నిర్మాణ ప్రాంతాలు, వలస కార్మికుల కాలనీలు, హైరిస్క్ ప్రాంతాలు, బస్తీలు, చైల్డ్ కేర్ హోమ్‌లలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా వైద్య, ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టింది. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైద్యులు, అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వలంటీర్లు, ఇతర ఫ్రంట్‌లైన్ సిబ్బందిని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు. తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమం విజయవంతానికి సహకరించిన రాష్ట్ర ప్రజలకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పోలియో రహిత హోదాను కొనసాగించేందుకు ప్రభుత్వం నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని, ప్రతి చిన్నారి ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. ప్రజల సహకారం, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంకితభావంతో పనిచేయడం వల్లే ఈ విజయం సాధ్యమైందని వైద్య మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

## మహేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యే కన్నా సినిమా డైరెక్టర్‌గా పనికొస్తాడు

**ప్రభుత్వ విప్ బల్మూర్ వెంకట్ వ్యాఖ్య**

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** తెలంగాణ బిజెపి శాసనసభ పక్షనేత మహేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యే కన్నా సినిమా డైరెక్టర్‌గా పనికి వస్తాడు, ఆయన ఊహాలు, కల్పనలు చూస్తే మంచి స్క్రిప్ట్ రైటర్‌గా భవిష్యత్ ఉంటుందనిపిస్తోందని ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ అపహాస్యం చేశారు. శుక్రవారం సిఎల్‌పి కార్యాయలంలో విలేఖరులతో మాట్లా డుతూ ఎన్నికలకు నెల రోజుల ముందు మహేశ్వర్ రెడ్డి బిజెపిలో చేరి, మోదీ, అమిత్ కు మూటలు మోస్తే ఆయనకు శాసనసభా పక్ష నేత గా అవకాశం ఇచ్చారని విమర్శించారు. రాజా సింగ్ వరుసగా మూడు పర్యాయాలు గెలిచినప్పటికి ఆయన ఎల్‌పి కుర్చీని మహేశ్వర్ రెడ్డి తెచ్చుకున్నా బిజెపికి చెందిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఒక్కరు కూడా మహేశ్వర్ రెడ్డి మాటను వినరు కనీసం ప్రోటోకాల్ కోసమైన వారు పక్కన వచ్చి కూర్చోరని ఎద్దేవా చేశారు. "తెలంగాణ రాష్ట్ర బిజెపిలో సవాలక్ష గొడవలున్నాయనీ ఉన్న పది ఇరువై మందికి మీలో మీకే సఖ్యత లేదు మీ పరిస్థితి అయోమయంగా ఉంది.. ఎప్పుడు ఎవరిని ఖతం చేయాలా అని ఇంకొకరు అవకాశాలకోసం ఎదురు చూస్తున్నారు" అంటూ బిజెపి అనైక్యతను వివరించారు. జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తెలంగాణ పర్యటనకు వస్తే ఎప్పుడు వచ్చాడో ఎప్పుడు పోయాడో తెలియదనీ అన్నారు. బిజెపి ఎమ్మెల్యేల్లో నలుగురు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ లో చేరతారని సునిల్ బన్సల్ నివేదిక ఇచ్చాడనీ ఇంకో ముగ్గురు మూడో స్థానానికి పడిపోతాడని జోస్యం చెప్పాడనీ, మహేశ్వర్‌రెడ్డి కూడా నిర్మల్‌లో మూడో స్థానానికి పడిపోతాడని సునీల్ బన్సల్ నివేదిక ఇచ్చాడనీ ఆయన తెలిపారు. నిర్మల్ లో బిఆర్ఎస్ రెండో స్థానంలో ఉంటుందని మహేశ్వర్ రెడ్డి వాళ్ల ములాఖత్ గురించి చెప్పకనే చెపుతున్నాడనీ అన్నారు.

## హోటల్‌లో యువతి అనుమానాస్పద మృతి

### దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**హైదరాబాద్ (మెహిదీపట్నం), జులై 3, ప్రభాతవార్త :** అర్ధరాత్రి ఓ యువతిని హోటల్‌లో ఫ్యాన్‌కు ఉరేసి హత్య చేసిన సంఘటన లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ వెంకట రాములు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మూసాబౌలి చార్మినార్ ప్రాంతానికి చెందిన నామాల నాయుడు కూతురు రేణుక (26) పబ్ డాన్సర్. గత ఎనిమిది సంవత్సరాల క్రితం రేణుకకు వివాహం జరిగింది. ఈ క్రమంలో నాలుగు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. అయితే భార్య భర్తలకు గొడవలతో ఇద్దరు దూరం దూరంగా ఉన్నారు. అక్కడి నుంచి రేణుక తల్లిదండ్రులతో పాటు బొల్లారంకు షిఫ్టింగ్ అయింది. గత ఏడు సంవత్సరాలుగా రేణుక పబ్‌లో డాన్సర్‌గా చేస్తుంది. ఈ క్రమంలో కూకట్ పల్లి ప్రాంతానికి చెందిన సత్య పరిచయమయ్యింది. వీరి జీవితం సాఫీగా కొనసాగుతుంది. ఇది ఇలా ఉండగా గోల్కొండ ప్రాంతానికి చెందిన ఫారుఖ్ డైరీ ఫామ్ ఉంది. అప్పుడప్పుడు పబ్బుకు వెళ్లేవాడు. ఈ పబ్బులో రేణుక పరిచయమైంది. గత ఆరు నెలల నుంచి పలుమార్లు అప్పుడప్పుడు ఫారుఖ్, రేణుకలు లంగర్ హౌస్ ఆంధ్ర ఫ్లోర్ మిల్ లో ఉన్న గ్రాండ్ హోటల్ కు వెళ్లి సెక్సువల్‌గా ఉండేవారు. ఈ క్రమంలో గురువారం రాత్రి కూడా గ్రాండ్ హోటల్‌కు వచ్చి ఉన్నారు. అయితే ఫారుఖ్ సమీపంలో ఉన్న క్లాసిక్ గార్డెన్‌లో ఫంక్షన్ ఉండడంతో వెళ్లి వస్తానని చెప్పి వెళ్లాడు. తిరిగి వేకువజామున హోటల్‌కు వచ్చే సరికి రేణుక ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని పోలీసులకు తెలిపాడు. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి రేణుకది హత్యనా? ఆత్మహత్యనా? అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. వెంటనే పోస్టుమార్టం నిమిత్తం డెడ్ బాడీని లంగర్ హౌస్ పోలీసులు ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఫారుఖ్‌ను లంగర్ హౌస్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.



రేణుక (ఫైల్)

## పార్టీ, ప్రభుత్వంలో సమూల మార్పులకు ప్రధాని మోడీ కసరత్తులు

**న్యూఢిల్లీ, జులై 3:** ప్రధాని మోడీ కీలక నిర్ణయాలకు సిద్దమయ్యారు. ప్రభుత్వం పార్టీలో సమూల ప్రక్షాళన దిశగా కసరత్తు చేస్తున్నారు. ఈ నెల 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం లోగా నిర్ణయాలు అమలు చేసేందుకు సమాయత్తం అవుతున్న హైకమాండ్ భాగంగా యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. తెలుగు రాష్ట్రాల నుంచి బీజేపీ నేతలకు కొత్త బాధ్యతలు దక్కే అవకాశం కనిపిస్తోంది. పార్టీ మంత్రివర్గంలో తెలుగు రాష్ట్రాలకు ప్రాధాన్యత దక్కే విధంగా కసరత్తు కొనసాగుతోంది. బీజేపీ కొత్త జాతీయ కార్యవర్గం ఏర్పాటు పై కీలక మంత్రాంగం కొనసాగుతోంది. తాజాగా పార్టీ చీఫ్ నితిన్ నబీన్ తాజాగా అమిత్ షా నివాసంలో సుమారు మూడు గంటల పాటు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి బీజేపీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) బీఎల్ సంతోష్ కూడా హాజరయ్యారు. పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఈ ముగ్గురు నేతల మధ్య జరిగిన చర్చల్లో కొత్త కేంద్ర బృందం రూపకల్పనతో పాటు భవిష్యత్ రాజకీయ వ్యూహాలపై కూడా సమగ్రంగా చర్చించినట్లు సమాచారం. నితిన్ నబిన్ నేతృత్వంలోని కొత్ టీంలో అనుభవజ్ఞులైన సీనియర్ నేతలతో పాటు యువ నాయకులకు కూడా ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలో వివిధ పదవుల్లో ఉన్న కొందరు నేతలను సంస్థాగత బాధ్యతల కోసం తిరిగి పార్టీలోకి తీసుకువచ్చే అవకాశాలపైనా సమావేశంలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాలకు ప్రాధాన్యత కొందరు మంత్రులకు జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించే అంశం పైనా ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

## ప్రభుత్వాస్పత్రుల్లో ఫెర్టిలిటీ వైద్య సేవలను విస్తరించాలి

### గైనకాలజిస్టులతో ప్రత్యేక ఫెర్టిలిటీ ఒపి క్లినిక్‌లు నిర్వహించాలి

### ప్రైవేట్ ఫెర్టిలిటీ సెంటర్లలో నిబంధనల అమలుపై కఠినంగా వ్యవహరించాలి: మంత్రి రాజనర్సింహా

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో సంతాన సాఫల్య (ఫర్టిలిటీ) వైద్య సేవలను విస్తరించాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ గైన కాలజిస్టులతో ప్రత్యేక ఫర్టిలిటీ ఓపీ క్లినిక్‌లు నిర్వహించాలని సూచిం చారు. ప్రైవేట్ ఫర్టిలిటీ సెంటర్లలో నిబంధనల అమలుపై కఠినంగా వ్యవహరిం చాలని ఆదేశించిన మంత్రి ప్రతి నెల తప్పనిసరిగా తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న సెంటర్లపై, అనైతిక చర్యలకు పాల్పడే సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో సంతాన సాఫల్య (ఫర్టిలిటీ) వైద్య సేవల విస్తరణ, ప్రైవేట్ ఫర్టిలిటీ సెంటర్ల నియంత్రణపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి శుక్రవారం సెక్రటేరియట్‌లో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, అసిస్టెంట్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్‌టీ) అండ్ సరోగసి స్టేట్ సూపర్‌వైజరీ బోర్డు సభ్యులు పాల్గొన్నారు. గాంధీ, పెట్లబుర్జులో హాస్పిటళ్లలో 2024లో ప్రారంభించిన ఐవీఎఫ్ సెంటర్ల పనితీరుపై మంత్రి ఆరా తీశారు. జిల్లాల్లోనూ ఫర్టిలిటీ వైద్య సేవలు విస్తరించడంపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటళ్లలో ఎంతో అనుభవం, నైపుణ్యం కలిగిన గైనకాలజిస్టులు పనిచేస్తున్నారని మంత్రి గుర్తు చేశారు. గైనకాలజిస్టులను మెటర్నల్ సర్వీసులకే పరిమితం చేయకుండా, వారి ఆసక్తిని బట్టి వారంలో కనీసం ఒకరోజు ఫర్టిలిటి ఓపీ క్లినిక్ నిర్వహించాలని మంత్రి అధికారులకు సూచించారు. జిల్లాల్లోనూ దశలవారీగా ఐవీఎఫ్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో 464 ఫర్టిలిటీ సెంటర్లు ఉన్నాయని, ఇందులో 60 సెంటర్లకు నోటీసులు ఇచ్చామని అధికారులు వెల్లడించారు. తీవ్ర ఉల్లంఘనలకు పాల్పడిన 2 సెంటర్ల లైసెన్స్‌లను పర్మినెంట్‌గా రద్దు చేశామని, మరో 9 సెంటర్ల లైసెన్స్‌లను సస్పెండ్ చేశామని తెలిపారు. మంత్రి మాట్లాడుతూ.. ప్రైవేట్ ఫర్టిలిటీ సెంటర్లలో పారదర్శకత, ప్రమాణాల అమలుపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## కేంద్ర నిధుల కేటాయింపులో పన్నుల వసూళ్లే పనితీరుకు కొలమానం కావద్దు

### ఆదివాసీ, గిరిజన జిపిలకు ప్రత్యేక వెసులుబాటు కల్పించాలి

### స్థానిక అవసరాల కోసం అన్‌టైడ్ గ్రాంట్లను కొనసాగించాలి

### 16వ ఆర్థిక సంఘం జాతీయ వర్క్‌షాప్‌లో మంత్రి సీతక్క విజ్ఞప్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 3:** 16వ ఆర్థిక సంఘం ప్రతిపాదించిన పనితీరు ఆధారిత గ్రాంట్లు, ఓన్ సోర్స్ రెవిన్యూ వంటి నిబంధనల్లో ఆదివాసి, గిరిజన, షెడ్యూల్డ్ ప్రాంతాలు, వెనుకబడిన గ్రామ పంచాయతీలకు ప్రత్యేక వెసులుబాటు కల్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కోరారు. గ్రామ పంచాయతీల పనితీరును కేవలం పన్నుల వసూళ్లతోనే అంచనా వేయకుండా, ప్రజలకు అందిస్తున్న సేవలు, పారిశుధ్యం, పారదర్శకత, డిజిటల్ పాలన, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

16వ ఆర్థిక సంఘం గ్రామీణ స్థానిక సంస్థల సిఫార్సులపై కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ వర్క్‌షాప్‌లో మంత్రి సీతక్క తెలంగాణ ప్రభుత్వ అభిప్రాయాలను వివరించారు. స్పెషల్ సీఎస్ దానకిశోర్‌తో పాటు ఇతర రాష్ట్రాల మంత్రులు, అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ…జీపీలకు పనితీరు ఆధారిత గ్రాంట్లను తెలంగాణ ప్రభుత్వం స్వాగతిస్తోందని,అయితే ఆదాయ సామర్థం తక్కువగా ఉన్న ఆదివాసీ, గిరిజన, మారుమూల ప్రాంతాల గ్రామ పంచాయతీలపై అదనపు పన్నుల భారం మోపే విధంగా నిబంధనలు ఉండకూడదన్నారు. అభివృద్ధిని ప్రజల ఆర్థిక స్థితితో ముడిపెట్టడం సమంజసం కాదని పేర్కొన్నారు.

షెడ్యూల్డ్ ప్రాంతాల్లో అనేక గ్రామ పంచాయతీల జనాభా చాలా తక్కువగా ఉండటంతో వాటి సొంత ఆదాయ వనరులు కూడా పరిమితంగానే ఉంటాయని తెలిపారు. అలాంటి ప్రాంతాలకు ప్రత్యేక సడలింపులు ఇవ్వాలని, ఆదివాసీ, గిరిజన, షెడ్యూల్డ్ కులాల జనాభా అధికంగా ఉన్న గ్రామ పంచాయతీలు, మండల స్థాయి స్థానిక సంస్థలకు కూడా పనితీరు గ్రాంట్ల అర్హతలో వెసులుబాటు కల్పించాలని కోరారు.

న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల కారణంగా ఎన్నికలు జరగని 62 గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి నిధులు నిలిపివేయడం వల్ల అక్కడి ప్రజలకు అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. కోర్టు ఆదేశాల వల్ల ఎన్నికలు ఆలస్యమైన ప్రత్యేక పరిస్థితుల్లో నిధులు కొనసాగించేలా నిబంధనలు ఉండాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామ అవసరం భిన్నంగా ఉంటుందని, అందువల్ల స్థానిక అవసరాలకు అనుగుణంగా గ్రామ సభలు నిర్ణయాలు తీసుకునేలా అన్‌టైడ్ బేసిక్ గ్రాంట్లను తగిన స్థాయిలో కొనసాగించాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. డిజిటల్ గవర్నెన్స్, ఈగ్రామ్ స్వరాజ్, పీఎఫ్ఎంఎస్ వంటి వ్యవస్థలను తెలంగాణ ప్రభుత్వం స్వాగతిస్తోందని, వాటి అమలుకు అవసరమైన శిక్షణ, సిబ్బంది, ఇంటర్నెట్ కనెక్టివిటీ, సాంకేతిక మౌలిక వసతులను మారుమూల గ్రామాల్లో కేంద్రం బలోపేతం చేయాలని కోరారు. షెడ్యూల్డ్ ప్రాంతాలు, వెనుకబడిన జిల్లాలు, భౌగోళికంగా క్లిష్టమైన ప్రాంతాల్లో ప్రజా సేవలను అందచేసేందుకు అధిక వ్యయం అవుతున్నందున నిధుల కేటాయింపులో అలాంటి ప్రాంతాలకు ప్రత్యేక వెయిటేజ్ ఇవ్వాలని కోరారు.



బలమైన గ్రామ పంచాయతీలు, బలమైన రాష్ట్రాలు కలిసి బలమైన భారత నిర్మాణానికి పునాది వేస్తాయని మంత్రి సీతక్క అన్నారు. బలమైన గ్రామ పంచాయతీలు, బలమైన రాష్ట్రాలు కలిసి బలమైన భారత నిర్మాణానికి పునాది వేస్తాయని మంత్రి సీతక్క అన్నారు. గ్రామీణ స్థానిక సంస్థలను మరింత బలోపేతం చేయాలంటే రాష్ట్రాలకు తగిన ఆర్థిక సామర్థం ఉండాలని, సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను బలోపేతం చేస్తూనే పంచాయతీలను మరింత శక్తివంతం చేసే విధంగా 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు ఉండాలని మంత్రి సీతక్క సూచించారు.

## ఎన్నికల పారదర్శక నిర్వహణలో మీడియా పాత్ర కీలకం




### ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్

### ఢిల్లీలో భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో మీడియా, కమ్యూనికేషన్ నోడల్ అధికారుల జాతీయ సదస్సు

### పాల్గొన్న తెలంగాణ సమాచార, పౌరసంబంధాల శాఖ అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 3:** భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం న్యూఢిల్లీలో నిర్వహించిన ఒకరోజు మీడియా, కమ్యూనికేషన్ నోడల్ అధికారుల జాతీయ సదస్సులో తెలంగాణ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖకు చెందిన జిల్లా పౌర సంబంధాల అధికారులు, మీడియా నోడల్ అధికారులు, సోషల్ మీడియా నోడల్ అధికారులు పాల్గొన్నారు. దేశంలోని 15 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన సుమారు 240 మంది జిల్లా పౌర సంబంధాల అధికారులు హాజరైన ఈ సదస్సులో ఎన్నికల నిర్వహణలో కమ్యూనికేషన్ పాత్ర, మీడియా నిర్వహణ, ఎన్నికల చట్టాలు, డిజిటల్ సాంకేతికత వినియోగం, తప్పుడు ప్రచారాల నియంత్రణ, సోషల్ మీడియా సవాళ్లు, ఎన్నికల సమాచారాన్ని ప్రజలకు వేగంగా చేరవేసే విధానాలపై ఎన్నికల సంఘం అధికారులు సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మాట్లాడుతూ, స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక, పారదర్శక ఎన్నికల నిర్వహణలో మీడియా, ప్రజా సంబంధాల అధికారుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఎన్నికల సంఘం విడుదల చేసే అధికారిక సమాచారాన్ని ప్రజలకు వేగంగా చేరవేయడంతో పాటు తప్పుడు ప్రచారం, అపోహలు, దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాల్సిన బాధ్యత కమ్యూనికేషన్ అధికారులపై ఉందని పేర్కొన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియ ప్రాధాన్యాన్ని వివరిస్తూ, పౌరసత్వ చట్టం1955 నిబంధనలకు అనుగుణంగా అర్హులైన భారతీయ పౌరుల పేర్లు మాత్రమే ఓటరు జాబితాలో ఉండేలా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అపోహలు తొలగించి వాస్తవాలను చేరవేయడంలో మీడియా, ప్రజా సంబంధాల అధికారుల పాత్ర అత్యంత ముఖ్యమని చెప్పారు.

సదస్సులో ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, ఫారం17సీ, ఆర్టికల్324 కింద ఎన్నికల సంఘానికి ఉన్న అధికారాలు, ఎన్నికల ప్రచార నిబంధనలు, పెయిడ్ న్యూస్ నియంత్రణ, సోషల్ మీడియా, కృత్రిమ మేధ వల్ల ఎదురవుతున్న సవాళ్లు, వాటిని ఎదుర్కొనే వ్యూహాలపై ఎన్నికల సంఘం సీనియర్ అధికారులు ప్రత్యేక ప్రజెంటేషన్లు ఇచ్చారు.

అలాగే, ఎన్నికల సంఘం రూపొందించిన సమగ్ర డిజిటల్ వేదిక ఇసిఐనెట్ ద్వారా ఓటరు నమోదు, ఓటరు వివరాల సవరణ, పోలింగ్ కేంద్రాల సమాచారం, అభ్యర్థుల అఫిడవిట్లు, ఎన్నికల ఫలితాలు తదితర సేవలను ఒకే వేదికపై ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన విధానాన్ని వివరించారు. ప్రతి స్మార్ట్‌ఫోన్ వినియోగదారుడు ఇసిఐనెట్‌ను వినియోగించేలా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు.

సదస్సులో ఎన్నికల కమ్యూనికేషన్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించే విధానాలు, మీడియాతో సమన్వయం, సోషల్ మీడియా వినియోగం, ప్రజల్లో ఎన్నికలపై అవగాహన పెంపు, తప్పుడు ప్రచారాన్ని వేగంగా ఖండించే వ్యూహాలపై విస్తృతంగా చర్చించి పలు సూచనలు చేశారు.

తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారుల కార్యాలయం నుంచి అదనపు ప్రధాన ఎన్నికల అధికారి ఎన్.శంకర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రసన్నరాజ్, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ సంయుక్త సంచాలకులు యు. వెంకటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనరేట్ పౌర సంబంధాల అధికారులు ఎం. కిరణ్మయి, ఏ. వనజతో పాటు మీనాక్షిఇందిర, అనిల్, విశ్వేశ్ తదితర జిల్లా ప్రజా సంబంధాల అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రితో మంత్రి సీతక్క భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 3:** రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణాదేవిని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వం అంగన వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అల్పాహారం (బ్రేక్‌ఫాస్ట్), మిల్క్ అందించే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తోందని మంత్రి సీతక్క కేంద్ర మంత్రికి వివరించారు. చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించడంలో ఈ పథకం కీలకంగా మారిందని పేర్కొంటూ, ఈ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల వేతనాల్లో ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కేవలం 20 శాతం మాత్రమే భరిస్తోందని, పెరుగుతున్న జీవన వ్యయాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర వాటాను గణనీయంగా పెంచాలని మంత్రి సీతక్క కోరారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీమ్‌ను యదాతథంగా అమలు చేయాలి

### ఎంపి ఆర్.కృష్ణయ్య, నిఖిల్‌పటేల్

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని యథాతథంగా అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న రూ.8 వేల కోట్ల ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పటేల్ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ నుండి శంకర్ మఠం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న చిన్నచూపును నిరసిస్తూ జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇంజినీరింగ్, ఫార్మసీ, పీజీ, డిగ్రీ కోర్సులు పూర్తయిన విద్యార్థులకు ఫీజు బకాయిల సాకుతో కాలేజీ యాజమాన్యాలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఆర్. కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివల్ల ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు వచ్చినా, విదేశాల్లో ఉన్నత చదువులకు వెళ్లాలన్నా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 33 నెలలు గడుస్తోందని, ఇప్పటికే రూ.4 లక్షల కోట్ల అప్పు తెచ్చిందని.. 14 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం మరో 10 వేల కోట్లు అప్పు తెస్తే ఎవరికీ అభ్యంతరం లేదన్నారు. మొదటి వారంలో 5 లక్షల మంది విద్యార్థులతో హైదరాబాద్ దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎగుమతుల సామర్థ్యం పెంచండి

### కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### కేంద్రమంత్రి పీయూష్‌గోయల్‌తో మంత్రి శ్రీధర్‌బాబు భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్ జులై 3:** తెలంగాణ ఎగుమతుల సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు,ఐటీ శాఖ మంత్ర్తి శ్రీధర్ బాబు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. వ్యవసాయం, ఔషధాలు, వైద్య పరికరాలు, వస్త్ర పరిశ్రమ, ప్రత్యేక ఆర్థిక మండలాలు తదితర రంగాల్లో నాణ్యత, పరిశోధన, మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలను కేంద్రం పరిశీలించాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీలో వాణిజ్య భవన్ బోర్డ్ ఆఫ్ ట్రేడ్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. నిజామాబాద్ ప్రాంతంలో అధిక దిగుబడి, అధిక కర్కుమిన్ శాతం కలిగిన పసుపు విత్తనాల అభివృద్ధికి పరిశోధన చేపట్టాలని... రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని ప్రతిపాదించారు. అలాగే పసుపు ఆరబెట్టడం, నూనె తయారీ కోసం కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేస్తే ఎగుమతులకు మరింత ఊతమిస్తుందని సూచించారు.

కరీంనగర్‌లో స్పైస్ బోర్డు ల్యాబ్‌పసుపు, మిర్చి, అల్లం వంటి సుగంధ ద్రవ్యాల నాణ్యత పరీక్షల కోసం కరీంనగర్ జిల్లాలో స్పైస్ బోర్డు ప్రయోగశాల ఏర్పాటు చేయాలని కోరారు. దీనివల్ల ఎగుమతుల సమయంలో అవసరమైన నాణ్యత ధృవీకరణ సులభతరం అవుతుందని పేర్కొన్నారు. అలాగే వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ కాలాన్ని పెంచేందుకు ఆధునిక ప్యాక్హౌస్తో కూడిన ఇర్రాడియేషన్ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.




వరంగల్ లేదా ఆదిలాబాద్లో పత్తి నాణ్యత పరీక్షా ప్రయోగశాల ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ఔషధ పరిశ్రమకు మద్దతుగా అత్యాధునిక వ్యాక్సిన్ టెస్టింగ్ ల్యాబ్, మెడికల్ డివైజ్‌ల కోసం కామన్ టెస్టింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. ప్రస్తుతం డెవలప్‌మెంట్ కమిషనర్ కార్యాలయం విశాఖపట్నంలో మాత్రమే ఉన్నదని.. తెలంగాణ పారిశ్రామిక, ఎగుమతి రంగాల్లో దేశంలో అగ్రగామిగా ఎదిగిన నేపథ్యంలో హైదరాబాద్లో ప్రత్యేక డెవలప్మెంట్ కమిషనర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**కంటైనర్ తయారీ క్లస్టర్‌కు ప్రతిపాదన**

దేశంలో కంటైనర్ తయారీ సామర్థ్యాన్ని పెంచేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన పథకం కింద తెలంగాణలో కంటైనర్ తయారీ క్లస్టర్ ఏర్పాటు చేయాలని కూడా శ్రీధర్‌బాబు కోరారు. రాష్ట్రంలోని ఇంజనీరింగ్,స్టీల్ ఫ్యాబ్రికేషన్ రంగాలకు ఇది కొత్త అవకాశాలను తీసుకు వస్తుం దని లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రతిపాదలన్నింటికి కేంద్రం ఆమోదం తెలపాలని, తద్వారా తెలంగాణ ఎగుమతుల సామర్థ్యం, నాణ్యత,అంతర్జాతీయ పోటీతత్వం మరింత పెరుగుతుందని విజ్ఞప్తి చేశారు.

## అక్రమాస్తుల కేసులో పట్టుబడిన డిఎస్‌పి భీంరెడ్డికి అరెస్టు నుంచి ఊరట

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో ఎసిబి అధికారులకు పట్టుబడ్డ పోలీసు కంప్యూటర్స్ సైన్స్ డిఎస్‌పి సంకిరెడ్డి భీం రెడ్డికి అరెస్టు నుంచి ఊరట లభించింది. గురువారం నాడు నార్సింగిలోని ఆయన ఇంట్లో ఎసిబి అధికారులు సోదాలు చేబట్టి భారీగా అక్రమాస్తులను వెలికితీయడం తెలిసిందే. బంగారు, వెండి నగలు కిలోల కొద్ది పట్టుబడగా భారీగా ఆస్తుల పత్రాలను జప్తు చే యడం విదితమే. ఎసిబి అధికారుల సోదాలు శుక్రవారం ఉదయం వరకు కొనసాగడం గమనార్హం. ఒక అధికారి ఇంట్లో ఎసిబి అధికారులు 24 గంటల పాటు సోదాలు చేయడం రాష్ట్రంలో ఇదే తొలిసారిగా చెబుతున్నారు. అయితే సోదాల సమయంలో గురువారం రాత్రి భీంరెడ్డి తీవ్రంగా అస్వస్థతకు లోనవడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆయన ఇంకా ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నట్లు అధికారు లు తెలిపారు. ఎసిబి అధికారుల సోదాల సమయంలో ఆరోపణలు ఎదుర్కొనే అధికారి ఇలా తీవ్ర అస్వస్థతకు లోనవడం కూడా మొదటిసారిగా చెబుతున్నారు. ఒకవేళ భీంరెడ్డి కోలుకుని వుంటే శుక్రవారం కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించాలని ఎసిబి అధికారులు భావించారు. అయితే ఆయన ఇంకా కోలుకోక పోవడంతో సిఆర్‌పిసి 41 కింద నోటీసులు జారీ చేసి ఆస్తులకు సంబంధించిన పూర్తి వివరాలు తమ కు తెలపాలని కోరారు. దీంతో పాటు భీంరెడ్డి వద్ద పట్టుబడ్డ అనేక ఆస్తులు బినామీల పేరిట వున్నట్లు తేలడంతో వారిని విచారించిన తరువాత ఆయన అరెస్టుపై తుది నిర్ణయం తీసుకుంటామని ఎసిబి అధికారులు తెలిపారు.

## క్రిస్టియన్ మైనారిటీలకు శుభవార్త

### సంక్షేమ పథకాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జులై 3:** రాష్ట్రంలోని క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం ఆన్‌లైన్ దరఖాస్తులను ప్రారంభించింది. ఈ మేరకు శుక్రవారం మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఓబీఎంఎంఎస్ పోర్టల్‌ను ప్రారంభించారు. అర్హులైన క్రిస్టియన్ మైనారిటీ అభ్య ర్థులు ఈ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచిం చింది. మంత్రి మాట్లాడుతూ.. కుట్టు మిషన్, పెట్టీ బిజినెస్, బైక్, ఈబైక్ వంటి స్వయం ఉపాధి పథకాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జులై 3 నుంచి జులై 18 సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తులను స్వీకరిస్తామని వెల్లడించారు.

## 20వేల కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేయాలి

### సిఎం రేవంత్‌కు కెటిఆర్ బహిరంగ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 3:** రాష్ట్రంలోని పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగార్థుల తరఫున బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ శుక్రవారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై పరీక్షలకు పోటీపడే యువతలో ఎక్కువ శాతం గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవాళ్లే ఉంటారు. తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ, హైదరాబాద్‌కు వచ్చి ఏళ్ల తరబడి పీజీల్లో, హాస్టళ్లలో ఉంటూ రేయింబవళ్లు కష్టపడి వాళ్లు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతారు. అలాంటి పేద యువత ఆశల మీద నీళ్లు చల్లకుండా వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం మీదే ఉందని పేర్కొన్నారు. పోలీస్ నిరుద్యోగ అభ్యర్థుల డిమాండ్ మేరకు కనీసం 20 వేల పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి పేద, మధ్య తరగతి యువతకు న్యాయం చేయాలి. లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున, నిరుద్యోగులకు మద్దతుగా పోరాటానికి పిలుపునిస్తామని హెచ్చరించారు.

## పారదర్శక సేవలతోపాటు టెక్నాలజీని మరింతగా ఉపయోగించాలి

### పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో డిజిపి ఆనంద్ ఆదేశం

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు పారదర్శకంగా పనిచేయాలని డిజిపి ఆనంద్ ఆదేశించారు. శాంతి భద్రతల నిర్వహణ, నేరాల నివారణ, డ్రగ్స్ కట్టడికి. రోడ్డు ప్రమాదాల తగ్గుదలకు టెక్నాలజిని మరింతగా ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్‌పిలు, పోలీసు కమిషనర్లతో పాటు ఎస్‌హెచ్‌ఓలతో డిజిపి ఆనంద్ శుక్రవారం విడియో కాన్ఫరెన్స్ ద్వారా అనేక అం శాలపై సమీక్ష నిర్వహించడంతో పాటు కీలక కేసుల్లో ఎలా వ్యవహరించాలనే దానిపై దిశా నిర్దేశం చేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణ ంగా సాంకేతిక ఆధారిత పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ప్రజలకు పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో వుండాలని, విజిబుల్ పోలీసింగ్‌కు పెద్దపీట వేయాలని డిజిపి ఆదేశించారు. ప్రతీ పోలీసు అధికారి ప్రజలతో మమేకమై పనిచేయాలని ఆయన కోరారు. యూనిట్ అధికారులు తమ పరిధుల్లోని అన్ని పోలీసు స్టేషన్లకు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, అక్కడి పరిస్థితులను పరిశీలించాలని, కేసుల విచారణను గమనించాలని, ప్రజల సమస్యలను చూడాలని డిజిపి ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన వల్ల ప్రజల సమస్యలు నేరుగా తె లుసుకునేందుకు వీలుం టుందని డిజిపి తెలిపారు. పోలీసు స్టేషన్లలో విజిటింగ్ హావర్స్ కచ్చితంగా అమలు చేయాలని, క్యాంప్ కార్యాలయాలకు బదులు అధికారులు తమ కార్యాలయాలలోనే వుండి విధులు నిర్వహించడం ఉత్తమమని డిజిపి వెల్లడించారు. కొంత మంది అధికారులపై ఫి ర్యాదులు వస్తున్నాయని, ఇకముందు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వారిని ఉపేక్షించేది లేదని డిజిపి హెచ్చరించారు. భూ వివాదాలు, సి విల్ తగాదాలలో పోలీసులు జోక్యం చేసు కోరాదని ఆయన తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లపై నిఘా వుంచాలని ఆయన కోరారు. సాంకేతికతను వినియోగించుకోవడంలో మరింత ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ విషయంలో సిసిటిఎన్ఎస్, ఈ సాక్ష్యం వంటి ప్లాట్ ఫాంలను వాడుకోవాలని ఆయన సూచించారు. ప్రతీ ఎఫ్ఐఆర్‌కు సంబంధించిన ఆధారాలను ఈ సాక్ష్యం ప్లాట్ ఫాం పోర్టల్‌లో సకాలంలో లో డ్ చేయాలని డిజిపి ఆదేశించారు. ప్రస్తుతం సిసిటిఎన్ఎస్ అప్‌డేషన్ 60 నుంచి 70 శాతం పూర్తయ్యిందని, ఈ సాక్ష్యం అప్‌డేట్‌లో భూపాల పల్లి. సిద్దిపేట్, నల్లగొండలు పురోగతి సాధించాయని ఆయన అన్నారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కట్టడికి సమన్వయంగా ముందుకు సాగాలని ఆ యన కోరారు. కాగా రోడ్డు ప్రమాదాల నివారణకు అమలు చేస్తున్న అరైవ్ అలైవ్ మంచి ఫలితాలు ఇస్తున్నాయని డిజిపి తెలిపారు. 112 సేవ లను డ్రోన్ ఇంటిగ్రేషన్‌తో అనుసంధానం చేసే కార్యక్రమం త్వరలో ప్రారంభమవుతుందని డిజిపి తెలిపారు. విధుల్లో విశేష ప్రతిభ కనబరచిని పలువురు అధికారులను ఈ సందర్భంగా డిజిపి అభినందించారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల డిజి మహేష్ భగవత్, సిఐడి డిజి చారు సిన్హా, టెక్నికల్ సర్వీస్ డిజి శ్రీనివాస రావు, ఐజిలు చంద్రశేఖర్ రెడ్డి, షా నవాజ్ ఖాసీం సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.




శుక్రవారం ఎస్‌పిలు, పోలీసు కమిషనర్లతోపాటు ఎస్‌హెచ్‌ఓలతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న డిజిపి ఆనంద్

# రూ.52వేల కోట్లతో రక్షణరంగ కొనుగోళ్లు

## రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన డిఎసి ఆమోదం



**న్యూఢిల్లీ,జులై 3:**భారత రక్షణ రంగ బలాన్ని,త్రివిధ దళాల పోరాట సన్నద్ధతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం ఫోకస్ పెంచింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన నేడు జరిగిన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (డీఏసీ) సమావేశంలో రూ.52 వేల కోట్ల అంచనా వ్యయంతో వివిధ కొనుగోలు ప్రతిపాదనలకు పరిపాలనా ఆమోదం లభించింది. ఆర్మీ, నౌకాదళం, వాయుసేన అవసరాల కోసం అత్యంత అధునాతన రక్షణ సాంకేతిక పరిజ్ఞానాన్నిఈ నిధులద్వారా చేకూర్చనున్నారు. ముఖ్యంగా యాంటీ డ్రోన్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్, క్షిపణి వ్యవస్థల వంటి అత్యాధునిక సదుపాయాలను సమకూర్చుకోవడంపై ఈ రక్షణ కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఇది సరిహద్దు భద్రతను మరింత సురక్షితం చేయనుంది. భారత సైన్యానికి లభించనున్న అత్యాధునిక రక్షణ శ్రేణి ఆర్మీకి మరిన్ని అత్యాధునిక ఆయుధాలను సమకూర్చనున్నారు. శత్రువుల ఆధునిక డ్రోన్ల నిఘాను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఆకాశ్ తరంగ్ యాంటీయూఏవీ ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సిస్టమ్‌ను సైన్యంలో ప్రవేశపెట్టనున్నారు. సాయుధ వాహనాల ముప్పును తిప్పికొట్టడానికి పదాతి దళ సామర్థ్యాన్ని పెంపొందించే మ్యాన్ పోర్టబుల్ యాంటీట్యాంక్ గైడెడ్ మిస్సైల్ వ్యవస్థలు సహాయపడతాయి. వైమానిక ముప్పుల నుంచి రక్షణ కల్పించేందుకు సహాయపడే మీడియం రేంజ్ సర్ఫేస్‌టుఎయిర్ మిస్సైల్ ఆయుధ వ్యవస్థకు కూడా ఆమోదం లభించింది. సైన్యం ఉపయోగించే అత్యాధునిక యుద్ధ ట్యాంకుల ప్రాణనష్టాన్ని నివారించడానికి, వాటి మనుగడను పెంచడానికి యాక్టివ్ ప్రొటెక్షన్ సిస్టమ్ సిస్టమ్ కొనుగోళ్లకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అత్యంత సున్నిత, సంక్లిష్ట వాతావరణంలో పనిచేసే మల్టీ స్పెక్ట్రల్ సెన్సింగ్ కలిగిన వెరీ షార్ట్ రేంజ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ రక్షణ కవచంలా పని చేస్తుంది. తక్కువ ఖర్చుతో, అధిక వినాశకర శక్తి ఉన్న జెట్ ఆధారిత కమికాజే డ్రోన్ వ్యవస్థను కూడా సైన్యం సొంతం చేసుకోనుంది. నౌకాదళం, వైమానిక దళాల సామర్థ్యాలకు ప్రాధాన్యం భారత నౌకాదళం బలోపేతం కోసం రక్షణ కొనుగోళ్ల మండలి కీలక కొనుగోళ్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. శత్రు నౌకల కదలికలను నిరోధించేందుకు మల్టీ ఇన్‌ఫ్లుయెన్స్ గ్రౌండ్ మైన్ రక్షణ శిబిరంలో చేర నుంది. దీనితో పాటు సముద్ర విస్తీర్ణంలో నిరంతర నిఘా కోసం నావల్ షిప్‌బోర్న్ అన్‌మ్యాన్డ్ ఏరియల్ సిస్టమ్ ఉపయోగపడు తుంది. నౌకల ఎలక్ట్రిక్ ప్రొపల్షన్ సిస్టమ్ మోటార్లను సురక్షితంగా పరీక్షించడానికి ల్యాండ్ బేస్డ్ టెస్టింగ్ ఫెసిలిటీ ని కూడా ఏర్పాటు చేయనున్నారు. మరోవైపు, భారత వైమానిక దళం (ఐఏఎఫ్) పక్షాన నిఘా వ్యవస్థను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లేలా ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ప్రధానంగా ఫిక్స్‌డ్‌వింగ్ బేస్డ్ హై ఆల్టిట్యూడ్ స్యూడో శాటిలైట్ కొనుగోలుకు డీఏసీ ఆమోదముద్ర వేసింది. ఈ ప్రత్యేకమైన వ్యవస్థ ద్వారా ఎయిర్‌ఫోర్స్ సుదూర ప్రాంతాలలో నిరంతర పర్యవేక్షణ, శత్రు గూఢచర్యాన్ని పసిగట్టే సమాచారం సేకరించడం, కమ్యూనికేషన్ నెట్‌వర్క్ కనెక్టివిటీని మరియు రిమోట్ సెన్సింగ్‌ను సమర్థవంతంగా చేపట్టవచ్చు. మొత్తంగా త్రివిధ దళాల సమగ్ర రక్షణ అవసరాలను తీరుస్తూ స్వదేశీ రక్షణ రంగాన్ని ప్రోత్సహించే విధంగా ఈ కొనుగోళ్ల ప్రతిపాదనలు రూపుదిద్దుకున్నాయి. సరిహద్దుల్లో మారుతున్న భద్రతా సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఈ సరికొత్త ఆయుధ సంపత్తి రక్షణ బలగాల ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తుంది. ఈ పరిణామాలు భవిష్యత్తులో దేశీయ రక్షణ రంగాన్ని స్వావలంబన దిశగా నడిపించడంలో కూడా దోహదపడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఇరాన్ అగ్రనేతల హత్యకు ఇజ్రాయెల్ కుట్ర
### లీక్ చేసిన అమెరికా



**టెహ్రాన్,జులై 3:** అమెరికా, ఇరాన్ మధ్య జరుగుతున్న అత్యంత సున్నితమైన శాంతి చర్చలను దెబ్బతీసేందుకు ఇజ్రాయెల్ ఒక భారీ హత్యాకాండకు వ్యూహం రచించిందనే సంచలన నివేదికను ప్రముఖ అంతర్జాతీయ పత్రిక బయటపెట్టింది. ఇరాన్ తరఫున చర్చల్లో పాల్గొంటున్న ఇద్దరు అత్యున్నత స్థాయి ప్రతినిధులను హతమార్చడానికి ఇజ్రాయెల్ ప్లాన్ చేసిందని, ఈ విషయాన్ని ముందే పసిగట్టిన అమెరికా పశ్చిమాసియా దేశాల ద్వారా ఇరాన్‌ను వెంటనే అప్రమత్తం చేసిందని అమెరికా ఉన్నతాధికారులను ఉటంకిస్తూ ఈ కథనం వెల్లడించింది. ఇజ్రాయెల్ హిట్ లిస్ట్‌లో ఉన్న ఆ ఇద్దరు ముఖ్య నేతలు అబ్బాస్ అరాఘ్చీ, మొహమ్మద్ బాఘేర్ గాలిబాఫ్ యుద్ధ విమానాల దాడి నుంచి తప్పించుకున్న స్పీకర్ ఏప్రిల్ 12న ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ గాలిబాఫ్, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో ఇస్లామాబాద్ (పాకిస్థాన్)లో చర్చలు ముగించుకుని తిరిగి ఇరాన్ వస్తుండగా ఒక భయంకర ఘటన జరిగింది. ఇరాన్ స్పీకర్ ప్రయాణిస్తున్న విమానాన్ని అడ్డుకుని కూల్చివేయడానికి రెండు ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఇరాక్ సరిహద్దులగుండా ఇరాన్ వైమానిక పరిధిలోకి ప్రవేశించాయి. ఈ నిఘా సమాచారాన్ని అమెరికా సాయంతో పసిగట్టిన ఇరాన్ రక్షణ వర్గాలు గాలిబాఫ్ విమానాన్ని వెంటనే ఈశాన్య ఇరాన్‌లోని మషద్ నగరంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేయించాయి. ఆ తర్వాత ఆయన అక్కడి నుండి 8 గంటల పాటు రోడ్డు మార్గంలో ప్రయాణించి సురక్షితంగా టెహ్రాన్ చేరుకున్నారు. గాలిబాఫ్ గతంలో జరిగిన దాడుల శిథిలాల నుంచి కూడా రెండుసార్లు ప్రాణాలతో బయటపడటం గమనార్హం. ఇప్పుడు మిగిలి ఉన్న ఏకైక రాయబారులైన అరాఘ్చీ, గాలిబాఫ్‌లను కూడా చంపేస్తే చర్చలు పూర్తిగా ఆగిపోయి, మళ్లీ పూర్తిస్థాయి యుద్ధం మొదలవుతుందని ఇజ్రాయెల్ భావించింది.

## బలూచిస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం
### లోయలో పడి 40మంది మృతి, 8 మందికి గాయాలు



**క్వెట్టా,జులై 3:**పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. అధిక ప్రయాణికులతో వెళ్తున్న ఒక బస్సు లోయలో పడటంతో దాదాపు 40 మంది మరణించారు. మరో 8మంది గాయపడ్డారు. ఈ ఘటన బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోని, షెరాణిఝోబ్ హైవేపై, దానాసర్ ప్రాంతంలో శుక్రవారం జరిగింది. బస్సు క్వెట్టా నుంచి ఇస్లామాబాద్ వెళ్తుండగా పర్వతాలు కలిగిన రోడ్డులో ప్రమాదం జరిగింది. ఒక బస్సు కెపాసిటీకి మించి ప్రయాణికుల్ని ఎక్కించుకుని హైవేపై వెళ్తోంది. ఇది సరిహద్దు ప్రాంతాలైన బలూచిస్తాన్, ఖైబర్ పక్తుంఖ్వాలను కలిపేరోడ్డు. అయితే, ఈ రోడ్డు చాలా ప్రమాదకరం. పర్వత ప్రాంతం కావడం, రోడ్డు మార్గం సరిగ్గా లేకపోవడం వల్ల అక్కడ అత్యంత ప్రమాదకరమైన రోడ్లలో ఒకటిగా నిలిచింది. అలాంటి ప్రదేశంలో పర్వత మార్గంలో వెళ్తున్న బస్సు ప్రమాదవశాత్తు లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో 40 మంది ప్రయాణికులు మరణించగా, మరో 8 మంది గాయపడ్డారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసుల, రెస్క్యూ, వైద్య బృందాలు అక్కడికి చేరుకున్నాయి. సహాయక చర్యలు ప్రారంభించాయి. బస్సు శిథిలాల నుంచి 40 మంది మృతదేహాల్ని వెలికితీశారు. గాయపడ్డవారిని స్థానిక ఝోబ్ పట్టణంలోని ఆస్పత్రులకు చికిత్స కోసం తరలించారు. చుట్టుపక్కల ప్రాంతాల్లోని సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ప్రమాద స్థలంలో అంబులెన్స్‌లు, ఎమర్జెన్సీ వైద్యబృందం, లైట్ ట్రాన్స్‌పోర్ట్ వెహికిల్స్‌ను అధికారులు సిద్ధం చేశారు. పర్వత ప్రాంతం, పెద్ద లోయ కావడం వల్ల సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ఈ అంశంపై షెరాణి డిప్యూటీ కమిషనర్ హజ్రత్ మాట్లాడారు. గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. బస్సు మొదట 36 మందితోనే బయల్దేరిందని, అయితే, మార్గమధ్యంలో మరికొందరు ప్రయాణికుల్ని ఎక్కించు కుందన్నారు. అందువల్లే బాధితుల సంఖ్య ఎక్కువగా ఉందని తెలిపారు. ఘటనపై దర్యాప్తు జరుపుతున్నామన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలు సరిగ్గా లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## హనీమూన్ మర్డర్ కేసు
### సోనమ్ బెయిల్ రద్దుకు సుప్రీంకోర్టు నిరాకరణ
#### మేఘాలయ ప్రభుత్వ పిటిషన్‌పై విచారణకు అంగీకారం



**న్యూఢిల్లీ, జూలై 3:** హనీమూన్ మర్డర్ కేసులో ప్రధాన నిందితురాలైన సోనమ్ రఘువంశీకి మంజూరైన బెయిల్‌పై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అరెస్ట్ మెమోలో ఒక సెక్షన్‌ను పేర్కొనడంలో జరిగిన అక్షర దోషం (టైపోగ్రాఫికల్ ఎర్రర్) ఆధారంగా హైకోర్టు ఆమెకు బెయిల్ మంజూరు చేయడాన్ని ప్రాథమికంగా తప్పుబట్టినప్పటికీ, న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. ఆమె ఇప్పటికే జైలు నుండి విడుదలైన విషయాన్ని పరిగణనలోకి తీసు కున్న కోర్టు, బెయిల్ ఉత్తర్వులపై స్టే ఇవ్వడానికి నిరాకరించింది. అయితే, ఈ బెయిల్ ఉత్తర్వును సవాలు చేస్తూ మేఘాలయ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను పరిశీలించడానికి మాత్రం అంగీకరించింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ షీల్ నాగులతో కూడిన ధర్మాసనం ప్రతివాది సోనమ్ రఘువంశీకి నోటీసులు జారీ చేసి వారి స్పందనను కోరింది. "హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై మాకు ప్రాథమికంగా కొన్ని సందేహాలున్నాయి. విచారణ ఎలా సాగుతుందో చూస్తాం. అరెస్టుకు గల కారణాలను ఆమెకు తెలియజేశారు. గతంలో బెయిల్ పిటిషన్లలో ఆమె ఈ అంశాన్ని లేవనెత్తలేదు" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. సోనమ్ రఘువంశీ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

## భారీ భద్రత మధ్య అమర్‌నాథ్‌యాత్ర ప్రారంభం
### భక్తులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ



**జమ్ము,జులై 3:** హిందూ భక్తులు ఎదురుచూసిన అమర్‌నాథ్ యాత్ర శుక్రవారం ప్రారంభమైంది. భం భం భోలే,హర హర మహాదేవ్ అంటూ భక్తి నినాదాల మధ్య, భారీ భద్రత మధ్య ఘనంగా యాత్ర ప్రారంభమైంది. అమర్‌నాథ్ గుహలోని మంచు లింగానికి తొలి హారతి నిర్వహించారు. ఈ గుహకు జమ్మూ నుంచి మొదటి భక్తుల బృందాన్ని జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జెండా ఊపి ప్రారంభించారు.నేటినుంచి ప్రారంభమైన ఈ యాత్ర 57 రోజులపాటు సాగుతుంది. రక్షా బంధన్ రోజైన ఆగష్టు 28న యాత్ర పూర్తవుతుంది. భక్తుల భద్రత దృష్ట్యా, ఉగ్రదాడుల ముప్పు నేపథ్యంలో అధికారులు అమర్‌నాథ్ యాత్ర కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. యాత్ర సాగే మార్గంలో భారీగా భద్రతా దళాలు మోహరించాయి. సీఆర్పీఎఫ్, జమ్మూ కాశ్మీర్ పోలీస్, ఇండియన్ ఆర్మీతోపాటు వివిధ బలగాలు ఇక్కడ భద్రత కల్పిస్తున్నాయి. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లతో నిరంతరం భద్రతను పర్యవేక్షిస్తున్నారు. భక్తులు అమితమైన ఉత్సాహం, భక్తి పారవశ్యాల మధ్య మంచు లింగాన్ని దర్శించుకునేందుకు ముందుకు సాగుతున్నారు. హిందూ విశ్వాసాల ప్రకారం ఆషాఢం, శ్రావణం అంటే జూలై, ఆగష్టు నెలల్లో అత్యంత భక్తి శ్రద్ధల మధ్య ఈ యాత్ర నిర్వహిస్తారు. ఈ రెండు నెలల కాలంలో వేలాది మంది భక్తులు మంచు లింగాన్ని దర్శించుకుంటారు. యాత్ర ప్రారంభమైన సందర్భంగా ప్రధాని మోడీభక్తులకు శుభాకాంక్షలు తెలుపుతూ లేఖ రాశారు. ఇది దేశంలోని అత్యంత పవిత్రమైన యాత్రలలో ఒక్కటి అన్నారు. ఈ యాత్ర భక్తి, ఏకత్వం, శ్రద్ధకు ప్రతీకగా మోడీ పేర్కొన్నారు. ఈ యాత్ర చేసే భక్తులు ఐదు సంకల్పాల్ని పాటించాల న్నారు. అవి. యాత్ర పరిసర మార్గాల్లో పరిశుభ్ర తను కాపాడటం, ట్రాఫిక్ రూల్స్, సెక్యూరిటీ రూల్స్ పాటించడం, దేశీయ ఉత్పత్తులనే వాడటం, యాత్ర తర్వాత తల్లి పేరుతో ఒక మొక్క నాటడం, దేశానికే మొదటి ప్రాధాన్యం అనే అంశాన్ని పాటించడం అంటూ మోడీ పేర్కొన్నారు.

# అయోధ్య ట్రస్టు లావాదేవీల రీ ఆడిట్
## అవకతవకలపై దర్యాప్తులో సిట్ నిర్ణయం



**అయోధ్య,జులై 3:**అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణల నేపథ్యంలో యూపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం చోరీ చేసిన సొమ్ము ఎంత అనేది తేల్చేందుకు గత ఐదేళ్లుగా ట్రస్ట్ నిర్వహించిన ఆర్థిక లావాదేవీలన్నింటిపై సమగ్రమైన రీఆడిట్ చేపట్టాలని నిర్ణయించింది. ప్రాథమిక విచారణలో భారీ ఎత్తున అవకతవకలు జరిగినట్లు తేలడంతో లోతైన దర్యాప్తునకు అధికారులు సిద్ధమయ్యారు. ట్రస్ట్ ఖాతాల్లో నమోదైన ఆదాయం, ఖర్చులతో పాటు ఆలయ నిర్మాణానికి వెచ్చించిన నిధులను కూడా పూర్తిస్థాయిలో పరిశీలించనున్నారు. భక్తులు సమర్పించిన నగదు, బంగారం, వెండి ఆభరణాలు, ఇతర విలువైన వస్తువుల లెక్కలను కూడా మరోసారి లెక్కించనున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న అవినాశ్ శుక్లాను అయోధ్య పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. విరాళాల లెక్కింపు ప్రక్రియలో అతడు కీలక బాధ్యతలు నిర్వహించగా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ నేపథ్యంలో గురువారం స్థానిక కోర్టు అవినాశ్ ను 24 గంటల పాటు పోలీసు కస్టడీకి అప్పగించింది. ఇప్పటివరకు అత్యధిక మొత్తంలో నగదు అవినాశ్ శుక్లా వద్ద నుంచే స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. దర్యాప్తులో భాగంగా నిందితుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అవినాశ్ శుక్లా వద్ద నుంచి రూ.20.39 లక్షలు, కరుణేష్ పాండే వద్ద నుంచి రూ.18.07 లక్షలు, అనుకల్ప్ మిశ్రా వద్ద నుంచి రూ.16.82 లక్షలు, లవకుశ్ మిశ్రా వద్ద నుంచి రూ.14.25 లక్షలు, రామశంకర్ మిశ్రా వద్ద నుంచి రూ.7.32 లక్షలు, రామశంకర్ యాదవ్ అలియాస్ తిన్ను వద్ద నుంచి రూ.1 లక్షను స్వాధీనం చేసుకున్నారు. అలాగే 11 గ్రాముల బంగారం, 375 గ్రాముల వెండి, 1,121 అమెరికన్ డాలర్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అవినాశ్ శుక్లా దశాబ్దకాలంగా నివసిస్తున్న అయోధ్యలోని ఓ యోగా కేంద్రంలో సోదాలు నిర్వహించిన అధికారులు రామరాజ్య కోష్ అని రాసి, పేటీఎం క్యూ ఆర్ కోడ్ అమర్చిన విరాళాల పెట్టెను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ విరాళాల పెట్టె వినియోగం ఎలా జరిగిందనే అంశంపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది.

**చోరీకేసులో సూత్రధారి డ్రైవర్ టిన్నూ యాదవ్**

అయోధ్య రామాలయ విరాళాల చోరీ కేసులో రోజుకో కొత్త విషయం వెలుగు చూస్తున్నది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం తన ప్రధాన సహాయకుడు, డ్రైవర్ టిన్నూ యాదవ్ ఈ కేసులో ప్రధాన సూత్రధారి అని ఆలయ ట్రస్ట్ మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తన సన్నిహితులతో చెప్పినట్టు సమాచారం. తనపై రాయ్‌కు ఉన్న నమ్మకాన్ని అవకాశంగా తీసుకొని టిన్నూ యాదవ్ ఈ మోసానికి పాల్పడ్డాడు. పోలీసులకు పట్టుబడే ముందు ఈ సమాచారాన్ని అతడు సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు ఒకరికి లీక్ చేసినట్టు రాయ్ తెలిపారు.

**అయోధ్య నిందితులను కఠినంగా శిక్షించాల్సిందే**
**ఆర్ఎస్ఎస్ కార్యదర్శి దత్తాత్రేయ హోసబలే**

అయోధ్యలోని రామాలయంలో విరాళాలను చోరీ చేసిన ఘటనపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జనరల్ సెక్రటరీ దత్తాత్రేయ హోస్‌బలే స్పందించారు. ఆ ఘటన దురదృష్టకరమైందన్నారు. హిందూ వర్గ ప్రజలు సంయనంతో ఉండాలని, క్లిష్ట పరిస్థితుల్లో ఓపికతో ఉండాలని కోరారు. రామ్‌లల్లా గుడిలోని హుండీ బాక్సుల నుంచి చోరీ జరగడం దురదృష్టకరమని, ఆ ఘటన రాముడి భక్తులను, యావత్ సమాజ మనోభావాలను, భక్తిని గాయపరిచాయన్నారు. ఆ ఘటన తీవ్రంగా బాధపెట్టినట్లు ఆయన చెప్పారు. దర్యాప్తులో దోషులుగా తేలిన వారిని కఠినంగా శిక్షించాలని హోస్‌బలే కోరారు. ఈ ఘటన ఆధారంగా హిందూ వ్యతిరేక శక్తులు.. హిందూ ధర్మాన్ని కించపరిచేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ కుట్రలను ఛేధించేందుకు హిందూ సమాజం ఓపికతో ఉండాలని అన్నారు. రామ్ మందిర్ విరాళాల వివాదంపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శుక్రవారం స్పందించింది. అయోధ్య హుండీల నుంచి డబ్బులు దొంగతనం చేయటంపై ఆర్ఎస్ఎస్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఈ సంఘటన ఎంతో బాధ కలిగించిందని పేర్కొంది. దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. ఆలయ నిర్వహణలో లోపాలను సరిదిద్దాలని కోరారు. దేశ వ్యతిరేక శక్తుల కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.



## ప్రజాసేవ విభాగం ప్రారంభించిన కర్ణాటక సిఎం

**బెంగళూరు,జులై 3:** పాలనకు, పౌర సేవలకు సంబంధించి కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజా సమస్యల్ని త్వరగా పరిష్కరించేందుకు ప్రజా సేవ విభాగాన్ని ప్రారంభించింది. ప్రజల నుంచి సమస్యలపై వినతులు స్వీకరించి, వాటి పరిష్కారానికి ఈ విభాగం కృషి చేస్తుంది. ఈ విభాగానికి ఒక మంత్రి నాయకత్వం వహిస్తారని, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సిబ్బంది సహకారం అందిస్తారని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ తెలిపారు. ప్రభుత్వ అధికారులు వేగంగా స్పందించి, సమస్యల్ని పరిష్కరిస్తారన్నారు. ప్రజా సేవా విభాగంతోపాటు ప్రజా సేవ అభియాన (పీఎస్ఏ) అనే మరో కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం ప్రారంభిస్తున్నట్లు సీఎం చెప్పారు.

## పేరు లేదా జాతీయత ఆధారంగా హిందూ హోదాను నిరాకరించలేం
### మద్రాస్ హైకోర్టు విస్పష్ట తీర్పు



**చెన్నై, జులై 3:** హిందూ మతాన్ని ఆచరించే అమెరికన్ పౌరురాలికి, కేవలం విదేశీ పేరు లేదా విదేశీ పౌరసత్వం ఉన్నంత మాత్రాన హిందువుగా గుర్తింపును నిరాకరించలేమని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. హిందూ మతంలోకి చేరడానికి ఎటువంటి అధికారిక వేడుక లేదా మత మార్పిడి ధ్రువీకరణ పత్రం అవసరం లేదని కోర్టు పేర్కొంది. తంజావూరు జిల్లాలోని శ్రీ అరుల్మిగు అభిష్ట వరదరాజ పెరుమాళ్ ఆలయంలోకి ప్రవేశించకుండా తనను నిరోధిస్తూ, తనను "అమెరికన్ క్రైస్తవ మహిళ"గా పేర్కొంటూ తమిళనాడు హిందూ మత, ధర్మాదాయ శాఖ(హెచ్ఆర్ సిఇ) జారీ చేసిన ఉత్తర్వును సవాలు చేస్తూ లారా ఫ్రాన్సెస్ అయ్యంగార్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ డి. భరత చక్రవర్తి ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది. తమిళనాడు దేవాదాయ శాఖ ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ, అమెరికా పౌరురాలు లారా ఫ్రాన్సెస్ అయ్యంగార్‌ను హిందూ భక్తురాలిగానే పరిగణించాలని ఆదేశించింది. లారా ఫ్రాన్సెస్‌ను 'అమెరికన్ క్రైస్తవ మహిళ'గా పేర్కొంటూ తమిళనాడు దేవాదాయ శాఖ ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు కొట్టివేసింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. విదేశీయులు అనగానే క్రైస్తవులని అంచనా వేయడం తప్పు అని తెలిపింది. మనస్ఫూర్తిగా మతాన్ని ఆచరిస్తూ, హిందూ జీవన విధానాన్ని పాటిస్తే వారు హిందువులే అవుతారని స్పష్టం చేసింది. ఈ మేరకు తంజావూరు ఆలయంలో హిందూ మహిళలకు ఉండే అన్ని పూజా, దర్శన హక్కులు అమెరికన్ మహిళకు కూడా వర్తిస్తాయని తేల్చి చెప్పింది. ఆగమ శాస్త్రాలు, ఆలయ నిబంధనలకు లోబడి విదేశీ హిందూ భక్తురాలికి సమాన హక్కులు కల్పించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తాను అమెరికన్ పౌరురాలినైనప్పటికీ, చాలా యేళ్ల క్రితమే హిందూ మతాన్ని స్వీకరించానని, అప్పటి నుండి హిందూ విశ్వాసాన్ని పాటిస్తున్నానని లారా కోర్టుకు తెలిపారు. భారతదేశంలోని వివిధ హిందూ ఆలయాలను సందర్శించానని, హిందువు అయిన వరద బాలాజీ వెంకటకృష్ణన్‌ను వివాహం చేసుకోకముందే తన వీసా దరఖాస్తులలో కూడా తనను తాను హిందువుగా పేర్కొన్నానని ఆమె చెప్పారు. సెప్టెంబర్ 2023 లో అదే ఆలయంలో వారి వివాహం జరిగింది, ఆ తర్వాత ఆమె వైష్ణవ సంప్రదాయ ఆచారాలలో పాల్గొంటూ వచ్చారు. ఆమె హిందువు కాదనే భావనతో కొందరు స్థానికులు ఆమె ఆలయ ప్రవేశాన్ని వ్యతిరేకించడంతో ఈ వివాదం తలెత్తింది. ఆమె స్వేచ్ఛగా పూజలు చేసుకునేందుకు అనుమతి కోరుతూ ఆమె భర్త చేసిన అభ్యర్థన మేరకు, ఆమెను "అమెరికన్ క్రైస్తవ మహిళ"గా పరిగణిస్తూ ఆ శాఖ ఉత్తర్వు జారీ చేసింది. ఇతర భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉండేందుకు ఆమెకు ఆలయ బయటి ప్రాంగణంలోకి మాత్రమే అనుమతి లభించిందని అందులో పేర్కొంది.

## ముగింపుదశలో ఇరాన్ చర్చలు
### అంతా అమెరికాకు సానుకూలమే: ట్రంప్

**వాషింగ్టన్,జులై 3:** ఇరాన్ అణు కార్యక్రమంపై జరుగుతున్న చర్చలు ముగింపు దశకు చేరుకున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అమెరికాకు అవసరమైన ప్రతి నిబంధనకు ఇరాన్ దాదాపు అంగీకరించిందని ఆయన వెల్లడించారు. టెహ్రాన్ (ఇరాన్ ప్రభుత్వం) ఎట్టిపరిస్థితుల్లోనూ అణ్వాయుధాన్ని సాధించకుండా అడ్డుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ అంతర్జాతీయ ఛానల్‌కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ విషయాలను పంచుకున్నారు. ఇరాన్‌ను అణ్వాయుధ రహిత దేశంగా మార్చడమే తమ అంతిమ వ్యూహమని, ప్రస్తుత చర్చలు అమెరికాకు అనుకూలంగా సాగుతున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మేము ఇరాన్‌తో చర్చలు జరుపుతున్నాము. మాకు కావలసిన ప్రతిదానికి వారు దాదాపు అంగీకరించారని నేను భావిస్తున్నాను. మా లక్ష్యం స్పష్టం ఇరాన్‌ను అణ్వాయుధ రహిత దేశంగా మార్చడం. వారిని అణ్వాయుధాలు కలిగి ఉండటానికి మేము ఎప్పటికీ అనుమతించబోమని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్‌లో తాము అధికార మార్పిడిని ఆశించడం లేదని, కేవలం అణ్వాయుధాలు నివారించడమే తమ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. తాను మళ్లీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత అమెరికా జరిపిన సైనిక చర్యల వల్ల ఇరాన్ రక్షణ సామర్థ్యం పూర్తిగా దెబ్బతిందని ట్రంప్ వ్యాఖ్యానించారు.

# సంక్షిప్త వార్తలు

## చాక్లెట్ చోరీ.. సీనియర్ ఉద్యోగిని తొలగించిన ఫోర్డ్




**వాషింగ్టన్, జులై 3 :** చాక్లెట్ కుకీ దొంగలించాడనే కారణంతో ప్రముఖ వాహన తయారీ సంస్థ ఫోర్డ్ రూ. 1.9కోట్ల జీతం తీసుకునే ఓ ఉద్యోగిని తొలగించింది. ఈ ఘటన అమెరికాలో వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం కెంటకీలోని లూయిస్‌విల్లేలో ఉన్న ఫోర్డ్‌ట్రక్ ఫ్యాక్టరీలో 60 యేళ్ల కర్ట్‌క్రోమ్ 11 యేళ్లుగా పని చేస్తున్నాడు. ఎంతో విధేయతగా సగటున వారానికి 60 గంటలు పనిచేసేవాడినని, అయినప్పటికీ తప్పుడు ఆరోపణలతో తనను ఉద్యోగం నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశాడు. తాను కంపెనీలో రూ. 1.9 కోట్లు సంపాదిస్తున్నానని, గతేడాది ఆఫీస్ క్యాంటీన్‌లో సుమారు రూ. 1.14 లక్షలు ఖర్చు చేశానని తెలిపాడు. ఇటీవల కంపెనీలో ఉన్న సమయంలో షుగర్ లెవల్స్ పడిపోతున్నట్లు అనిపించడంతో ఓ చాక్లెట్ కుకీ (రూ.186)ని కొనుగోలు చేశానని పేర్కొన్నాడు.

## ట్రంప్‌ను నోబెల్‌కు నామినేట్ చేసిన బైడెన్ కుమారుడు..



**వాషింగ్టన్, జులై 3:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఆయన విరోధి హంటర్ బైడెన్ నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేశారు. ట్రంప్‌ను విమర్శిస్తూ వ్యంగ్యంగా నామినేట్ చేస్తూ హంటర్ బైడెన్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. 'నేను అధికారికంగా డొనాల్డ్ జె ట్రంప్‌ను నోబెల్ పీస్ ప్రైజ్‌కు నామినేట్ చేస్తున్నాను. చరిత్రలో ఏ అధ్యక్షుడు ఒకే యుద్ధాన్ని పలుమార్లు ఆపలేదు. మన ప్రియతమ నేత ఇరాన్‌తో యుద్ధాన్ని సిఎన్ఎన్ గణాంకాల ప్రకారం 38 సార్లు ఆపారు. ఇలా గతంలో ఏ అధ్యక్షుడూ చేయలేదు. ఇప్పుడు ఆయన ఆ యుద్ధాన్ని ముగించడానికి చాలా దూరంలోనే ఉన్నారు. ఈ రికార్డు నోబెల్ కమిటీ గుర్తింపునకు అర్హమైందే. ఈ విషయమై దృష్టి పెట్టినందుకు ధన్యవాదాలు' అని ఎక్స్‌లో పోస్టు చేశారు.

## లొంగిపోవడానికి సిద్ధం:అన్మోల్ బిష్ణోయ్



**ముంబయి,జులై 3:** బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ నివాసంపై జరిగిన కాల్పుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో వాంటెడ్ నిందితుడిగా ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ తమ్ముడు అన్మోల్ బిష్ణోయ్, తాను లొంగిపోవడానికి సిద్ధంగా ఉన్నానని, ఇందుకు అనుమతించాలని కోరుతూ ముంబైలోని ప్రత్యేక మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్ (మోకా) కోర్టును ఆశ్రయించాడు. ప్రస్తుతం అన్మోల్ బిష్ణోయ్, గ్యాంగ్‌స్టర్ ఉగ్రవాద నెట్‌వర్క్‌కు సంబంధించిన కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అరెస్టు చేయడంతో ఢిల్లీలోని తిహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు. 2025 నవంబర్‌లో అమెరికా నుంచి అతడిని భారత్‌కు అప్పగించిన విషయం తెలిసిందే.

## ఖమేనీ అంత్యక్రియలకు మొజ్తబా హాజరుకాలేరు..

**న్యూఢిల్లీ,జులై 3:** ఇరాన్ నూతన సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ, తన తండ్రి దివంగత అయతొల్లా అలీఖమేనీ అంత్యక్రియలకు హాజరుకాకపోవచ్చని తెలుస్తోంది. తీవ్రమైన భద్రతా ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో, ఆయన బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొనకపోవచ్చని ఇరాన్ సీనియర్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. ఈ పరిణామం ఇరాన్‌తో పాటు అంతర్జాతీయ రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఫిబ్రవరి 28న అమెరికా ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో అలీ ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. ఆయన అంత్యక్రియలను జులై మొదటి వారం నుంచి భారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇరాన్ చరిత్రలోనే అతిపెద్ద కార్యక్రమాల్లో ఒకటిగా నిలిచిపోయే ఈ అంత్యక్రియలకు లక్షలాది మంది ప్రజలు హాజరవుతారని అంచనా వేస్తున్నారు.

## ఐరాస కార్యాలయంముందు టిబెట్ వ్యక్తి ఆత్మాహుతి..

**న్యూయార్క్,జులై 3:**అమెరికాలోని టిబెట్‌కు చెందిన ఓ వ్యక్తి తన ఒంటికి నిప్పు అంటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.న్యూయార్క్‌లో ఉన్న ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం ముందు ఈ ఘటన జరిగింది. టిబెట్ దేశ జెండాను పట్టుకుని అతను తనను తాను కాల్చుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. 52యేళ్ల వ్యక్తికి తీవ్రగాయాలు కావడంతో అతను మరణించినట్లు న్యూయార్క్ పోలీసుశాఖ వెల్లడించింది. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

ఫ్యాషన్ ఫ్యాషన్

# పరువాల రెమ్మలు






ఒకప్పుడు పండుగలు, పెళ్లిళ్లు అంటూ చిన్న పిల్లల నుంచి టీనేజీ అమ్మాయిలకు గుర్తుకు వచ్చేది పరికిణీ-జాకెట్టు మాత్రమే. అమ్మమ్మల పెట్టెల్లో దాచిన పట్టులంగాలు, మెరిసే జాకెట్లు ఆనాటి సౌందర్యానికి నిదర్శనాలు. కాలం మారేకొద్దీ వాటి స్థానంలో గాగ్రాచోళీలు, లాంగ్ స్కర్ట్‌లు, క్రాప్‌టాప్‌లు-లెహంగాలు.. ఇలా ఎన్నో కొత్త ఫ్యాషన్‌లు వచ్చిచేరాయి. అయితే ఈ తరం అమ్మాయిలు ఆపాత మధురాల్నే ఇష్టపడుతుంటంతో మళ్లీ ట్రెండ్ అవు తున్నాయి. అప్పట్లోలా ఇవి కేవలం టీనేజీ అమ్మాయిలకే పరిమితం కావడం లేదు. యువతులూ వీటిని ఇష్టపడుతున్నారు. డిజైనర్లు సైతం భిన్న ఫ్యాబ్రిక్స్, ఆధునిక కటింగ్స్‌తో వీటిని సరికొత్తగా డిజైన్ చేస్తున్నారు. కొత్తవే కాదు.. పాతకాలపు చీరల్నీ ఇలా మార్చేసి స్టైయినబుల్ ఫ్యాషన్‌కి ప్రాధాన్యం ఇస్తున్నారు. దాంతో ఈ పరికిణీ-జాకెట్లు పార్టీల నుంచి పెళ్లి వేడుకల వరకూ దేనికైనా స్టేట్‌మెంట్‌లుక్ ఇస్తున్నాయి.

## సర్పయాగం

జనమేజయుడు ఎంతో మంచి రాజు ' ఓ రాజా నీ తండ్రిని తక్షకుడు చంపాడు. నీవు సర్పయాగాన్ని చేసి తక్షకుడిని, అతని సహచర పాముల నన్నిటినీ సంహరించు అని అతని మంత్రులంతా సలహా ఇచ్చారు. జనమేజయుడు శ్రేష్ఠులను పిలిపించి శాస్త్రంలో చెప్పిన కొలతల ప్రకారం హోమ గుండాలను, యాగశాలను ఏర్పాటు చేసి మంచి ముహూర్తంలో యాగాన్ని ప్రారంభించాడు.

సర్పా లన్నీ వచ్చి హోమగుండంలో పడి భస్మ మయ్యాయి. అంతలోనే ఆస్తీకుడు వచ్చి, జనమే జయరాజును, మెప్పించి, ఒప్పించి సర్పయాగాన్ని ఆపేశాడు. అగ్ని గుండంలో పడటానికి సిద్ధంగా వున్న తక్షకుడు యాగం ఆగిపోవటం వల్ల బ్రతికి పోయాడు. ఇది శ్రీ మదాంధ్ర మహా భారతము, ఆది పర్వములో వున్న కథ (పుటలు 29-32- రామకృష్ణమఠ ప్రచురణ). దీని నుంచి మనం ఈనాడు గ్రహించవలసిన ముఖ్య అంశా లెన్నో ఉన్నాయి. మంచి వాడైన రాజు మంత్రులి చ్చిన దుష్ట సలహాలను పాటించ దలిచాడు. తన తండ్రిని చంపినది తక్షకుడైతే ఏ పాపమూ చేయని ఇతర పాములను కూడా చంపమని చెప్పిన మంత్రులను దండించాల్సి ఉంటుంది. కానీ వారి సలహాకు తల ఒగ్గాడు. శ్రేష్ఠులు వాస్తు శాస్త్రం ప్రకారం శుభ ముహూ ర్తంలో పూజాది కార్య క్రమాలతో యాగాన్ని ప్రారంభించినా ఏ లక్ష్యంతో సర్పయాగాన్ని చేశాడో ఆ లక్ష్యం మాత్రం నెరవేరలేదు. తక్షకుడు మరణించ లేదు. మరి మహాభారత కథ ఏ నీతిని బోధిస్తున్నది? వాస్తు, జ్యోతిష్యం ఇలా మనం పరిగణనలోకి తీసుకోవలసినది? అందులో ఆరితేరిన ప్రవీణులు ఆ శాస్త్రాల్లో చెప్పబడినట్టు ఉత్తములైన ఋత్విక్కులతో యాగాన్ని చేయిస్తే లక్ష్యం నెరవేరలేదే? వ్యాస భగవానుని, భారతేతి హాస హృదయాన్ని మనం పసిగట్టక, సత్యం కల్పానికి కాక, దూరాలోచనల కు ప్రాధాన్యమిస్తే మూర్ఖులమే అవుతాం. దుష్ట సంకల్పంతో చేయబడే యజ్ఞ యాగాదులు కూడా ఫలించవు. భారతం నేర్పే నీతి అదే. అదే విష యాన్ని సహృదయుడైన ఒక వాస్తు పండితుడు రాజుకు ముందే సూచించాడు కూడా తక్షకుడిని చంపాలని యాగం చేస్తే, తక్షకుడుతప్ప అమాయకులంతా చచ్చారు. □

## ఛాయ్ బిస్కెట్లు ..



బిస్కెట్లలో బోలెడన్ని రకాలుంటాయి కదూ! తమ తమ ఇష్టాలను బట్టి నచ్చేవి కొనుక్కుంటారు. అంతే తప్ప బిస్కెట్లు మన తయారు చేసుకోవడం కొంచెం తక్కువ. ఈ గోధుమపిండితో చేసే డైజెస్టివ్ బిస్కెట్లు చాలా సులువుగా ఇంట్లోనే చేసుకోవచ్చు. దీని కోసం స్వచ్ఛమైన గోధుమపిండి అరకిలో, పలు, పంచదార, రవ్వ, ఎండు కొబ్బరి ఒక్కోటీ కప్పు చొప్పున, సోంపు ఒకటిన్నర స్పూన్, నెయ్యి 3 టేబుల్ స్పూన్లు తీసుకోవాలి. ఒక పాత్రలో ఈ పదార్థాలు అన్నిటినీ వేసి బాగా కలపాలి. మెత్తటి ఈ పిండితో కొంచెం మందమైన రొట్టెలు చేయాలి. దాని మీద గ్లాసు లేదా మూతతో నొక్కి గుండ్రటి ఆకృతులు వచ్చేలా కట్ చేయాలి. వాటి మీద ఫోర్క్‌తో గుచ్చి, రంధ్రాలు చేయాలి అన్నీ పూర్తయ్యాక. కాగుతున్న నూనెలో వేయించుకుంటే సరి. కరకరలాడే బిస్కెట్లు తయారైపోతాయి. ఇవెంతో రుచీ, ఆరోగ్యం కూడా. నచ్చితే మీరూ చేసి చూడండి. పిల్లలూ పెద్దలూ అందరూ ఇష్టంగా తింటారు. ఇవి చాయ్‌లోకి మరింత బాగుంటాయి. □

## పెద్దల సంరక్షణ చూద్దాం.. !



ఇంట్లో అమ్మమ్మ, నాన్నమ్మ, తాతయ్యల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు మారుతున్న సీజన్ తగ్గట్లుగా జాగ్రత్తలు తీసుకొంటూ పరిరక్షించాలి. వర్షాకాలంలో వారినెలా సంరక్షించాలో చూద్దాం.

కాచి చల్లార్చిన లేదా గోరువెచ్చని నీటిని తరచూ తీసుకోవడం అలవాటు చేయాలి. సాధారణ వర్షా కాలంలో నీటి ద్వారా కలరా, టైఫాయిడ్, డయేరియా వంటి అనారోగ్యాలు దరి చేరే ప్రమాదం ఉంది. దీని నిరోధించాలంటే వేడి నీటిని మాత్రమే తాగాలి. స్నానానికి కూడా గోరువెచ్చని నీటిని ఏర్పాటు చేయాలి. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు ఉండాలి. రయిన్‌కోటు వంటి ఏర్పాట్లు ఉండేలా జాగ్రత్త పడాలి.

వ్యాధులెక్కువగా ప్రబలే సీజన్ కావడవంతో వ్యాధినిరోధక శక్తిని పెంచేలా ఆహారాన్ని అందించాలి. వాతావరణంలో మార్పులు, అతి చల్లదనం. తరచూ చినుకుల్లో తడవడంవల్ల జలుబు, జ్వరం దగ్గు బాధిస్తాయి. వీటికి దూరంగా ఉంచాలంటే గింజ ధాన్యాలు, పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించాలి. వాతావరణంలో మార్పులు అతి చల్లదనం, తరచూ చినుకుల్లో తడవడంవల్ల జలుబు, జ్వరం, దగ్గు బాధిస్తాయి. వీటికి దూరంగా ఉంచాలంటే గింజధాన్యాలు, పోషక విలువలు ఉన్న ఆహారాన్ని ఇవ్వాలి. తీపి, నూనె పదార్థాలు, ప్రాసెస్డ్ ఫుడ్‌కు దూరంగా ఉంచాలి. ఇంటి భోజనానికి పెద్దపీట వేసేలా చూడాలి. తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు సహా పీచు ఎక్కువగా ఉండే ఆహారానికి ప్రాధాన్యతనివ్వాలి. దీంతో జీర్ణశక్తి మెరుగు పడుతుంది. త్వరగా అనారోగ్యాలు దరిచేరవు. వీరు విశ్రాంతి తీసుకునే గది, దాని చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉండాలి. గదికి సమీపంలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలి. లేదంటే వాటిపై దోమలు పెరిగే ప్రాదం ఉంది. గదిలో వెలుతు ఉండేలా చూడాలి. ఇండోర్ ప్లాంట్స్ పెంపకం మంచిది. వీరు నిద్రపోయే గది వెచ్చగా ఉంటే రక్తప్రసరణ మెరుగ్గా ఉంటుంది. దోమ లెక్కువగా ఉండే ప్రాంతమైతే ఈ సీజన్‌లో కిటికీలకు నెట్ వేయడం మంచిది. లేదంటే దోమకాటు కూడా తీవ్ర అనారోగ్యాలకు దారి తీస్తుంది. □

## కాఫీతో.. ఎంతో!






డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

కెఫిన్ వల్ల శరీరంలో ఒక రకమైన వ్యాధి నిరోధక శక్తి పెరిగి అనేక వ్యాధులు తగ్గ ముఖం పట్టే అవకాశం ఉంది. కెఫిన్ న్యూరోట్రాన్సిమీటర్స్ అయిన నార్ ఎడ్రినాలిన్, అసిటైల్ కోలిన్, డోపమైన్ స్థాయిల్ని పెంచి ఏకాగ్రత, చురుకుతనం జ్ఞాపకశక్తి మెరుగుపడి, మెటబాలిక్ రేట్ పెరిగి తాత్కాలికంగా హుషారుగా ఉండేటట్లు చేస్తుంది థర్మోజెనిసిస్ (శరీరంలో వేడి)ని మెరుగు పరుస్తుంది. వృద్ధాప్యం దూరమవుతుంది. స్ట్రోక్ 22.25% గుండె వ్యాధులు తగ్గుతాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగవుతుంది. మెదడు సిఆర్‌సిబిఐ అనే ప్రోటీన్ ఉత్పత్తి 600 కేలరీలు ఖర్చు అవడమే కాక జ్ఞాపకశక్తికి మంచిది. అంతేకాకుండా వత్తిడి, తలనొప్పి, బద్ధకం తగ్గుతుంది. క్రొవ్వుని కరిగించడం వల్ల గుండె క్రమబద్ధంగా పనిచేసి గుండెకు రక్షణ కల్గిస్తుంది. పక్షవాతం రాదు. హానికరమైన కాలేయ ఎంజైమ్‌ల స్థాయిల్ని తగ్గించడం వల్ల లివర్ సిర్రోసిస్, గాల్‌స్టోన్స్, పాంక్రియా టైటిస్, ఫ్యాటీ లివర్, లివర్ వ్యాధులు కొంతవరకు తగ్గుతాయి. టైప్-2 డయాబెటిస్, కొనరీ ఆర్టరీ డిసీజెస్, ట్రైగ్లిజరైడ్స్‌ను తగ్గిస్తుంది. ఆలోచనా సామర్థ్యాన్ని పెంచుతుంది. నర్వస్‌నెస్, డిమెన్షియా తగ్గుతుంది. స్థూలకాయుల్లో కొంతవరకు బరువు తగ్గుతారు. గుండె వైఫల్యాన్ని తగ్గిస్తుంది. అధిక ఆంటీ ఆక్సి డెంట్స్ వల్ల ఫ్రీ రాడికల్స్ నుండి శరీరాన్ని డ్యామేజ్ కాకుండా కాపాడడం వల్ల డిఎన్ఎ బలంగా ఉడడం వల్ల ఓవేరియన్ ప్రోస్టేట్, గొంతు, థైరాయిడ్, గ్యాస్ట్రిక్, కోలన్ రెక్టల్, స్టమక్ కేన్సర్స్‌ని కొంత మేర తగ్గిచడంలో, ఉపయోగపడతాయి. ఆపరేషన్స్ అయిన తర్వాత గ్యాస్ట్రిక్ కదలికలు, బవల్‌మూవ్‌మెంట్స్‌ని కల్గిస్తుంది. ఇది నాన్ ఆల్కహాలిక్స్‌కి కొంత మేలు కల్గిస్తుంది. పార్కిన్‌సన్ డిసీజ్, ఆటిజమ్, మెంటల్ ఎలర్ట్‌నెస్‌కి మంచిది డిప్రెషన్ రోగుల్లో, మూడ్ ఛేంజ్స్ ఉన్నప్పుడు, మలబద్ధకం, అధిక ఆకలిని తగ్గిస్తుంది.

**స్త్రీలలో కాఫీ చేసే మేలు :** ఆల్జీమర్స్ బాధపడే అమెరికన్స్‌లో మూడింట రెండువంతులు మహిళలున్నారు. మహిళల్లో మరణానికి నాల్గవ ప్రధాన కారణం స్ట్రోక్, డిప్రెషన్ 8% తగ్గుతుంది. 23% స్త్రీలలో పెద్ద ప్రేగు కేన్సర్ ఎండోమెట్రియల్ కేన్సర్ థైరాయిడ్, రొమ్ము, కలోరెక్టల్ కేన్సర్స్ పిరియాడ్స్ అగిపోయిన తర్వాత వచ్చే అవకాశాల్ని తగ్గిస్తుంది. వినికిడి శక్తిని పెంచుతుంది. గర్భిణీలు కాఫీ అలవాటుని మానివేస్తే మంచిది. మానివేయాని ఎడల రోజుకి 1-2 కప్పులు తీసుకోవాలి. ఎక్కువగా, ఎక్కువసార్లు తీసు కుంటే అబార్షన్ కావడం, నెలలు నిండకుండా కాన్పు కావడం, తక్కవ బరువు పిల్లలు పుడతారు. బాలింతలు పాలు ఎక్కవగా వేసుకొని కాఫీ డీకాషన్ తక్కువగా ఉండేలా ఒక కప్పు వరకు తీసుకోవచ్చు. క్రొవ్వు కణాల్ని డీహైడ్రేట్ చేసి సెల్యులైట్ రూపాన్ని తాత్కాలికంగా తగ్గిస్తుంది.

**సౌందర్యపోషణలో కాఫీ పాత్ర:** కాఫీలోని కెఫిన్ మీ చర్మాన్ని బిగుతుగా చేసి వాపుల్ని తగ్గిస్తుంది. రక్త ప్రసరణని మెరుగుపరిచి మృదువైన చర్మ ఆకృతిని ప్రోత్సహిస్తుంది. పొడిచర్మంగలవారు వారానికొకసారి, జిడ్డు చర్మం గలవారు వారా నికి 2-3సార్లు కాఫీపొడిని స్క్రబ్‌గా వాడడం వల్ల చర్మంకాంతి వంతంగా అవుతుంది. కాఫీ ఫేస్ మాస్కులలో ముఖం, చేతులపై సన్ ట్యాన్‌ని, గీతలు, మొటిమలు, మచ్చలు, ముడతలు, వృద్ధాప్య సంకేతాలు తగ్గుతాయి. చర్మకేన్సర్ రాకుండా నిరోధించే శక్తి కాఫీకి ఉంది. కాఫీలోని క్లోరోజెనిక్ ఆసిడ్, ట్రైగోనెల్లిన్, కెఫిక్ ఆసిడ్, డైఫినాల్స్ వంటి ఆంటి ఆక్సిడెంట్స్ వల్ల ముఖం, చర్మ సౌందర్యం ఇనుమడిస్తుంది. □

## 'VISA- వింటారా సరదాగా' రెండో గీతం విడుదల



'VISA - వింటారా సరదాగా' చిత్ర బృందం రెండో గీతం 'చింగారి'ని విడుదల చేసింది. హృదయాన్ని హత్తుకునే బాణీలు అందించడంలో పేరుగాంచిన విజయ్ బుల్గానిన్ అద్భుతమైన సంగీతాన్ని సమకూర్చిన ఈ మెలోడీ గీతాన్ని, తన ప్రత్యేకమైన గానంతో శ్రోతలను అలరించే సిద్ శ్రీరామ్, లిప్సిక ఎంతో అందంగా ఆలపించారు. సనారే రచించిన 'చింగారి' పాట ప్రతి ఒక్కరి గుండెల్ని తాకేలా ఉంది. ప్రేమ లోని నిశ్శబ్ద వేదనను, మనసులో రగిలే భావోద్వేగాలను ఎంతో కవితాత్మకంగా ఆవిష్కరిస్తుంది. 'VISA వింటారా సరదాగా' చిత్రం ప్రతి అప్‌డేట్‌తో ప్రేక్షకుల్లో అంచనా లను భారీగా పెంచుతోంది. ఈ చిత్ర టీజర్ ఒక సరికొత్త కథనంతో, విదేశా ల్లోని తెలుగు విద్యార్థుల జీవితాన్ని ఆవిష్కరిస్తూ ప్రేక్షకు లను ఎంతగానో ఆకట్టుకుంది. తొలి గీతం 'అనగనగా అమెరికా' ఒక హుషారైన పాటగా నిలిచి, అన్ని వేదికల్లో అందరి మనసులను గెలుచుకుంది. ఇప్పుడు విడుదలైన 'చింగారి' పాటతో ఈ చిత్రం తనలోని రొమాంటిక్ కోణాన్ని ఆవిష్కరించింది. హృదయాన్ని తాకే స్వరాలు, సాహిత్యంతో ఈ పాట సంగీత ప్రియుల మనసులను గెలుచుకుంటోంది. నూతన దర్శకుడు ఉద్భవ్ రఘు దర్శకత్వంలో రూపొందు తున్న ఈ చిత్రంలో అశోక్ గల్లా, శ్రీ గౌరీ ప్రియ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్, సత్య, వైవా హర్ష, గుండు సుదర్శన్ ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. అమెరికాలోని తెలుగు విద్యార్థుల జీవితాల నేపథ్యంతో ఎంతో వైవిధ్యంగా, హృద్యమైన భావోద్వేగాలతో ఈ సినిమా రూపొందుతోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రేక్షకుల అభిరుచులకు తగ్గట్టుగా సినిమాలు తీసే అభిరుచి గల నిర్మాతలు కావడంతో 'VISA - వింటారా సరదాగా' పై నమ్మకం మరింత పెరిగింది.

## 'బాలన్ ది బాయ్' పై మణిరత్నం ప్రశంసలు




గ్రాండియర్ ఫిలిం మేకింగ్ కు మారుపేరైన కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మించిన మూవీ "బాలన్ ది బాయ్". ఈ చిత్రానికి 'ఆవేశం' ఫేమ్ డైరెక్టర్ జితూ మాధవన్ అందించిన స్క్రిప్ట్‌తో "మంజుమ్మెల్ బాయ్స్" చిత్ర దర్శకుడు చిదంబరం దర్శకత్వం వహించారు. వెంకట్ కె నారాయణ, శైలజా దేశాయి ఫెన్ నిర్మాతలుగా వ్యవహరించారు. ఈ సినిమా తెలుగులో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. హీరో నాగచైతన్యతో పాటు పలువురు టాలీవుడ్ సెలబ్రిటీలు "బాలన్ ది బాయ్" సినిమాకు సపోర్ట్ గా నిలిచారు. మలయాళంలో డైరెక్టర్ ప్రియదర్శన్ అప్రిషియేట్ చేశారు. మరోవైపు కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, జ్యోతిక దంపతుల ప్రశంసలు అందుకుందీ మూవీ. తాజాగా లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం "బాలన్ ది బాయ్" సినిమాపై ప్రశంసలు కురిపించారు. "బాలన్ ది బాయ్" సినిమా స్పెషల్ స్క్రీనింగ్ కు హాజరైన డైరెక్టర్ మణిరత్నం ఈ చిత్రాన్ని తిలకించారు. ఈ సినిమా స్క్రిప్ట్ ను, నటీనటుల పర్ ఫార్మెన్స్ ను మణిరత్నం అభినందించారు. మణిరత్నం ప్రశంసలు ఎంతో విలువైనవిగా భావిస్తున్నట్లు మూవీ టీమ్ ప్రకటించారు.

## 'ఇమ్మోర్టల్' నుంచి 'లవ్‌వు లవ్‌వు రాకాసి' సాంగ్ రిలీజ్



మల్టీ ట్యాలంటెడ్ జి.వి. ప్రకాష్ కుమార్, కయదు లోహార్ జంటగా నటిస్తున్న డార్క్ ఫాంటసీ సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'ఇమ్మోర్టల్' మరియప్పన్ చిన్న దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అరుణ్ కుమార్ ధనశేఖరన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలోని 'లవ్‌వు లవ్‌వు రాకాసి' సాంగ్ రిలీజ్ చేశారు. యువతను అలరించే క్యాచీ ట్యూన్, ఉత్సాహభరితమైన బీట్‌లతో రూపొందిన ఈ పాట ఇప్పటికే మంచి స్పంద నను అందుకుంటోంది. ఈ పాటకు సామ్ సి.ఎస్ అద్భుతమైన ట్యూన్ అందించగా, అరవింద్, రేష్మా శ్యామ్ తమ ఎనర్జిటిక్ వోకల్స్ తో పాటకు ప్రత్యేక ఆకర్షణ తీసుకొచ్చారు. ప్రేమలోని సరదా, అల్లరి భావాలను ప్రతిబిం బించేలా రాజ్‌శ్రీ సుధాకర్ సాహిత్యాన్ని అందిం చారు. మెలోడీ, బీట్, లిరిక్స్ సమన్వయంతో రూపొందిన ఈ పాటలో జి.వి. ప్రకాష్ కుమార్, కయదు లోహార్‌ల మధ్య కెమిస్ట్రీ ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. కలర్ ఫుల్ విజువల్స్, ఆకట్టుకునే డాన్స్ మూవ్‌మెంట్స్, స్టైలిష్ ప్రెజెంటేషన్‌తో రూపొందిన ఈ గీతం సినిమా మీద అంచనాలను మరింత పెంచుతోంది.

## 'వదలా' జూలై 17న థియేటర్లలో రిలీజ్



వెర్సటైల్ యాక్టర్ జగపతి బాబు సస్పెన్స్, మిస్టరీ, బలమైన భావోద్వేగాలతో కూడిన సైకలాజికల్ థ్రిల్లర్ 'వదలా'లో ఇంటెన్స్ పాత్రలో కనిపించను న్నారు. అకెళ్ల వి. కృష్ణ దర్శ కత్వం వహిస్తున్న ఈ చిత్రంలో లయ, హృతిక శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. చరిత చిత్ర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కిషోర్ నాయుడు చిరుమామిళ్ల, తమ్మారెడ్డి భరద్వాజ్ నిర్మిస్తున్న ఈ చిత్రం, ఇప్పటికే 'ఫస్ట్ గ్లింప్స్'తో ఆసక్తిని రేకెత్తించగా, టీజర్ అంచనాలను మరింత పెంచింది. ఈ చిత్రం జూలై 17న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ఆకట్టుకునే కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. విడుదల తేదీ పోస్టర్ సినిమా మిస్టీరియస్ వాతావరణాన్ని ఆసక్తికరంగా ప్రతిబింబిస్తోంది. రెడ్ బ్యాక్ డ్రాప్ లో హృతికా శ్రీనివాస్ లోలోపల ఎన్నో రహస్యాలు దాచుకున్నట్లుగా కనిపించే ఎక్స్‌ప్రెషన్‌తో ఆకట్టుకుంటున్నారు. విడుదల తేదీ ఖరారైన నేపథ్యంలో రానున్న రోజుల్లో సినిమా ప్రమోషన్స్‌లో మరింత జోరు పెంచనున్నారు. త్వరలోనే థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి ఛోటా కె. నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, కార్తీక్ కొడకండ్ల సంగీతం సమకూరుస్తున్నారు. కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్‌గా, లక్ష్మీ భూపాల కథా రచయితగా, బజ్జా బ్రహ్మయ్య ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు.


# తెర

## 'అమీర్ లోగ్' ను రిలీజ్ చేయబోతోన్న రానా 'స్పిరిట్ మీడియా'



'అమీర్ లోగ్' ను భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్న రానా 'స్పిరిట్ మీడియా' అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి బ్యానర్ పై మాధవి రెడ్డి సోమ నిర్మాణంలో రమణా రెడ్డి సోమ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'అమీర్ లోగ్. ఎంసీ హరి, మనోజ్, శశిధర్ హీరోలుగా నటించిన ఈ చిత్రంలో వేద జలంధర్, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయియోగి పలువురు కీలక పాత్రలు పోషించారు. ఇప్పటి వరకు ఈ మూవీ నుంచి వచ్చిన ప్రతీ కంటెంట్ ఆడియెన్స్‌ని ఆకట్టుకుంది. ఫస్ట్ లుక్ పోస్టర్, రాహుల్ సిప్లిగంజ్ పాడిన అవ్వల్ దావత్ సాంగ్, టీజర్ ఇలా అన్నీ బజ్‌ను క్రియేట్ చేశాయి. యూత్ ఫుల్ ఎంటర్టైనర్‌గా, అవుట్ అండ్ అవుట్ కమర్షియల్ కామెడీ చిత్రంగా రాబోతోంది 'అమీర్ లోగ్'. రానా 'స్పిరిట్ మీడియా' ఈ 'అమీర్ లోగ్' మూవీ హక్కుల్ని సొంతం చేసుకుంది. ఈ మూవీని స్పిరిట్ మీడియా రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోంది. ఈ చిత్రాన్ని చూసి.. అందులోని కంటెంట్ నచ్చి.. రిలీజ్ చేసేందుకు ముందుకు వచ్చింది. హైదరాబాద్ గల్లీలోని ముగ్గురు స్నేహితుల మధ్య జరిగే కథ, వారి ప్రయాణాన్ని, యూత్‌కి ఇచ్చే సందేశం ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా ఉంటుంది. అందుకే స్పిరిట్ మీడియా'అమీర్ లోగ్'ను విడుదల చేయబోతోంది.

## 'పినాక' అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల



గోల్డెన్ మెగాస్టార్ గణేష్ పుట్టినరోజు సందర్భంగా 'పినాక' చిత్ర నిర్మాతలు సినిమాలోని ఆసక్తికరమైన ప్రపంచాన్ని పరిచయం చేసే ఒక ఆకట్టుకునే కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఒక పురాతన రహస్యాన్ని ఛేదించడంలో నిమగ్నమైన గణేష్‌ను ఒక ప్రత్యేకమైన గెటప్‌లో చూపిస్తున్న ఈ పోస్టర్, సాహసం, పురాణాలు, రహస్యాలు, అద్భుతాలతో నిండిన ఒక సినిమా ప్రయాణ మైన 'పినాక' సారాంశాన్ని సంపూర్ణంగా ఆవిష్కరిస్తుంది. ఈ ఈ పోస్టర్ ఇప్పటికే ప్రేక్షకులలో ఆసక్తిని రేకెత్తించింది. ఈ సందర్భంగా చిత్రబృందం గోల్డెన్ మెగా స్టార్ గణేష్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాం క్షలు తెలియజేస్తూ 'పినాక'లో ఆయనను ప్రేక్షకులు ఇప్పటివరకు చూడని కొత్త కోణంలో చూడబోతున్నారని, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని తెలియజేశారు. అక్టోబర్ 2న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుందని ప్రకటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టి.జి. విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, బి. ధనంజయ దర్శకత్వం వహిస్తున్నారు.

# నేడు ఇంగ్లండ్‌తో రెండో టి-20





## టీమిండియా నుంచి ఇద్దరు స్టార్స్ ఔట్

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్‌తో జరిగే రెండో టి-20 మ్యాచ్‌కు టీమిండియా తుది జట్టులో మార్పులు జరిగే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా ఇద్దరు స్టార్ బ్యాట్స్‌మెన్ల స్థానంలో ఇద్దరు యంగ్ ప్లేయర్లకు అవకాశం ఇచ్చే ఛాన్స్ కనిపిస్తోంది. ఐర్లాండ్ సిరీస్‌లో విఫలమైన టీమిండియా ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టి-20లో బ్యాటింగ్ పరంగా ఆకట్టుకుంది. ఈనెల 1న వర్షం కారణంగా రద్దయిన మొదటి టి-20లో టీమిండియా బ్యాటింగ్ లైనప్‌లో కొందరి ప్రదర్శన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా సూర్య కుమార్ యాదవ్ కెప్టెన్సీలో బుల్లెట్ రైళ్లలా దూసుకుపోయిన ఇద్దరు స్టార్ హిట్టర్లు శ్రేయస్ అయ్యర్ సారథ్యం చేపట్టగానే ఒక్కసారిగా సంజూ శాంసన్, తిలక్ వర్మ ప్యాసింజర్ ట్రైన్‌లా నత్తనడక బ్యాటింగ్‌తో నిరాశపరుస్తున్నారు. తొలి టి-20లో బ్యాటింగ్ ఎంచుకున్న శ్రేయాస్ సేనలో ఓపెనర్ అభిషేక్ శర్మ (59), శివమ్ దూబే (42) మెరుపులు మెరిపించగా, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (68) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఈ మ్యాచ్‌లో ఓపెనర్ సంజూ శాంసన్ ఏడు బంతులు ఎదుర్కొని ఒక పరుగు చేయగా, తిలక్ వర్మ 13 బంతుల్లో 13 పరుగులు మాత్రమే చేశారు. టి-20 వరల్డ్ కప్‌లో అదరగొట్టిన ఈ ఇద్దరు స్టార్ బ్యాట్స్‌మెన్లు ఇంగ్లాండ్‌తో తొలి మ్యాచ్‌లోనే కాదు దీనికి ముందు జరిగిన ఐర్లాండ్ సిరీస్‌లోనూ విఫలమయ్యారు. ఐర్లాండ్‌తో జరిగిన మొదటి మ్యాచ్‌లో సంజూ 4 బంతుల్లో 5 రన్స్ చేయగా, రెండో మ్యాచ్‌లో డకౌట్ అయ్యాడు.

ఇక తిలక్ వర్మ పరిస్థితి చూస్తే టి-20 మ్యాచ్‌ను వన్డే తరహాలోఆడాడు. ఐర్లాండ్‌పై మొదటి మ్యాచ్‌లో 21 బంతుల్లో 19 పరుగులు చేసిన తిలక్ రెండో మ్యాచ్‌లో 46 బంతులుతిని 55 పరుగులు చేశాడు. ఇటీవలి టి-20 వరల్డ్ కప్‌లోనూ వీరిద్దరూ విధ్వంసకర ఇన్నింగ్స్‌లతో అలరించారు. అయితే కెప్టెన్ మారిన వెంటనే గత మూడు మ్యాచ్‌లుగా వీరిద్దరి బ్యాటింగ్ తీరు మారిపోయింది.

అటాకింగ్ గేమ్ కాకుండా డిఫెన్సివ్ మోడ్‌లో ఆడడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలోనే శనివారం జరిగే రెండో టి-20 మ్యాచ్‌లో తుది జట్టులో మార్పులు ఉండే అవకాశం కనిపిస్తోంది. సంజూ శాంసన్ తిరిగి ఫామ్ అందుకోవడంతో పాటు తిలక్ వర్మ తన స్ట్రైక్ రేట్‌ను మెరుగు పరుచుకోవాల్సి ఉంది. లేదంటే వీరిద్దరిపై వేటు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఐపిఎల్‌లో అదరగొట్టిన వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ అరంగేట్రం కోసం ఎదురుచూస్తున్నాడు. వైభవ్‌కు అవకాశం ఇవ్వాలని అన్ని వైపులా నుంచి డిమాండ్లు వస్తున్నాయి. అదేవిధంగా తిలక్ వర్మ స్థానంలో ఆల్‌రౌండర్ సూర్యాంశ్ షెడ్గేను బరిలోకి దించేందుకు మేనేజ్‌మెంట్ ఆలోచిస్తోంది.



## ఆసియా కప్ బ్రిడ్జ్ ఛాంపియన్‌షిప్..
## భారత్‌కు నాలుగు పతకాలు

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ బ్రిడ్జ్ ఛాంపియన్‌షిప్‌లలో ఆతిథ్య దేశమైన భారతదేశం, మూడు రజత పతకాలు, ఒక కాంస్య పతకంతో తన ప్రచారాన్ని ముగించింది. లీగ్ దశలో అగ్రస్థానంలో నిలిచిన ఇండియా బి సీనియర్స్ జట్టు అత్యద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. ఆ తర్వాత జపాన్‌పై 126-125 (1కీలక గోల్) తేడాతో నాటకీయ సెమీఫైనల్ విజయాన్ని నమోదు చేసి, టోర్నమెంట్‌లోని అత్యంత చిరస్మరణీయ విజయాల్లో ఒకటిగా నిలిచి గోల్డ్ మెడల్ ఫైనల్‌లో స్థానం సంపాదించింది. ఆస్ట్రేలియాతో హోరాహోరీగా జరిగిన పోరులో జట్టు చివరికి రజత పతకంతో సరిపెట్టుకుంది. సుకమల్ దాస్, హేమంత్ జలన్, జితేంద్ర సోలానీ, అనిల్ పధ్యే, రాజేష్ దలాల్, రాజు తోలానీలతో కూడిన ఇండియా బి సీనియర్స్ జట్టు అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది, దీని ఫలితంగా ఫైనల్ చివరి దశల వరకు భారత్ టైటిల్ పోటీలో నిలిచింది. పురుషుల టీమ్ ఛాంపియన్‌షిప్‌లో ఇండియా ఎ జట్టు కాంస్య పతకాన్ని కూడా సాధించింది. మ్యాచ్ పాయింట్ ఫైనల్స్‌లో మహిళల పెయిర్స్‌లో సప్లీన్ ధడానీ, సాధనా గుప్తా రజత పతకాలను, సీనియర్స్ పెయిర్స్‌లో సుబీర్ మజుందర్, సుజిత్ కుమార్ భట్టాచార్జీ రజత పతకాలను కైవసం చేసుకున్నారు. టీమ్‌లో స్వర్ణ పతకాలను ఆసియాలోని ప్రముఖ బ్రిడ్జ్ దేశాలు పంచుకున్నాయి. సీనియర్స్ టైటిల్‌ను ఆస్ట్రేలియా గెలుచుకోగా, పురుషుల విభాగంలో హాంకాంగ్ చైనా ఛాంపియన్‌గా నిలిచింది, మహిళల టైటిల్‌ను ఇండోనేషియా కైవసం చేసుకోగా, మిక్స్‌డ్ టీమ్స్ కిరీటాన్ని చైనా కైవసం చేసుకుంది. అరుణ్ బాపత్-అజయ్ ఖరే 616.64 పాయింట్లతో ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణంగెలుచుకొని ఛాంపియన్‌లుగా నిలిచారు, కాగా కామ్నా శర్మ-అభిజిత్ పాల్ 586.82 పాయింట్లతో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు,

## ప్రపంచ ఆర్చరీలో.. భారత్ మిక్స్‌డ్, రికర్వ్ టీమ్‌లకు రెండు స్వర్ణాలు



**న్యూఢిల్లీ:** ప్రపంచ ఆర్చరీ పారా సిరీస్‌లో భారత్ కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ స్వర్ణాన్ని గెలుచుకుంది. నోవే మెస్టోలో జరిగిన ఈ ఆర్చరీ సిరీస్ ఫైనల్‌లో శీతల్ దేవి, శ్యామ్ సుందర్ స్వామి ఇండోనేషియాను 147-143 తేడాతో ఓడించడంతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. టైటిల్ పోరులో భారత జంట సంయమనంతో కూడిన ప్రదర్శన కనబరిచి, నాలుగు ఎండ్‌లలోనూ తమ స్థిరత్వాన్ని కొనసాగించి, ప్రత్యర్థులపై నాలుగు పాయింట్ల ఆధిక్యంతో అగ్రస్థానంలో నిలిచింది. సెమీఫైనల్స్‌లో ఫ్రాన్స్‌పై 156-144 తేడాతో తిరుగులేని విజయం సాధించారు. ఆ మ్యాచ్‌లో ఈ జంట ఆరంభం నుండి ముగింపు వరకు ఆధిపత్యం చెలాయించి స్వర్ణ పతక పోరులో స్థానం ఖాయం చేసుకుంది. రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ కూడా స్వర్ణ పతకాన్ని సాధించింది. రికర్వ్ మిక్స్డ్ టీమ్ ఈవెంట్ ఫైనల్‌లో భావనా, హార్విందర్ సింగ్‌లు ఇండోనేషియాను 6-2 తేడాతో ఓడించడంతో భారత్ మరో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. భారతదేశపు అతిపెద్ద పారా ఆర్చరీ స్టార్లలో ఒకరైన శీతల్, పారాలింపిక్స్, ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లు, ఆసియా పారా గేమ్స్‌లో పతకాలు గెలుచుకుని, ఈ క్రీడలో వేగంగా ఎదిగారు. మరోవైపు, శ్యామ్ పలు అంతర్జాతీయ పోడియం విజయాలతో భారతదేశపు కాంపౌండ్ టీమ్ ఈవెంట్లలో ఒక నమ్మకమైన ఆటగాడిగా తనను తాను నిరూపించుకున్నారు.





## గ్రాండ్ చెస్ టూర్..రెండో స్థానానికి గుకేశ్

**న్యూఢిల్లీ:** గ్రాండ్ చెస్ టూర్ జాగ్రెబ్‌లో ప్రపంచ ఛాంపియన్ భారత గ్రాండ్‌మాస్టర్ డి గుకేశ్ సంయుక్తంగా రెండో స్థానానికి చేరుకున్నాడు. గుకేష్, ఆరంభంలో ఎదురైన ఎదురుదెబ్బ నుండి కోలుకుని, రెండవ రోజు శుక్రవారం ఈవెంట్‌లో ఆరు రౌండ్ల తర్వాత ఈ స్థానంలో నిలిచాడు. జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్, ఫ్రాన్స్‌కు చెందిన మాక్సిమ్ వాచియర్‌లాగ్రావ్, రొమేనియాకు చెందిన బోగ్డాన్‌డేనియల్ డీక్‌లతో కలిసి రెండవ స్థానాన్ని పంచుకుంటున్నాడు. అలీరెజా ఫిరౌజ్జా తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ, 12 పాయింట్లకు గాను తన ఆధిక్యాన్ని 10 పాయింట్లకు పెంచుకున్నాడు. ర్యాపిడ్ విభాగంలోని చివరి మూడు రౌండ్లలోకి ప్రవేశిస్తున్న తరుణంలో, ఈ ఫ్రెంచ్ గ్రాండ్‌మాస్టర్ తన తర్వాతి పోటీదారుల కంటే మూడు పాయింట్ల ఆధిక్యంలో ఉన్నాడు. ఆరంభంలో ఓటమి తర్వాత గుకేశ్ కోలుకున్నాడు బోగ్డాన్‌డేనియల్ డీక్ చేతిలో ఓటమితో గుకేష్ రోజు ప్రారంభమైనప్పటికీ, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ జోర్డెన్ వాన్ ఫోరెస్ట్‌ను ఓడించి బలంగా పుంజుకున్నాడు, ఆ తర్వాత ఫైనల్ రౌండ్‌లో గిరిని అధిగమించాడు. తెల్ల పావులతో గిరిని ఎదుర్కొన్న గుకేశ్ తన ప్రత్యర్థి యొక్క పొరపాట్లను సద్వినియోగం చేసుకుని ఆ ఆధిక్యాన్ని సొంతం చేసుకున్నాడు. ఇక రెండో రోజు కూడా ఆర్ ప్రజ్ఞానందకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. వాన్ ఫోరెస్ట్‌పై విజయంతో రోజును ప్రారంభించిన ఈ భారత ఆటగాడు, నోదిర్‌బెక్ అబ్దుసత్తరోవ్ చేతిలో ఓడిపోయి, ఆ తర్వాత టోర్నమెంట్ లీడర్ ఫిరౌజ్జా చేతిలో మరో పరాజయాన్ని చవిచూశాడు.





## కెనడా ఓపెన్‌లో.. ఆకర్షి, తాన్యలు నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** ఆకర్షి కశ్యప్, తాన్య హేమంత్ రెండో రౌండ్‌లో ఓటమి పాలవడంతో బిడబ్ల్యూఎఫ్ సూపర్ 300 టోర్నమెంట్‌లో భారత్ ప్రయాణం ముగిసింది. ఒంటారియోలో జరిగిన మహిళల సింగిల్స్ పోటీలో ప్రపంచ ర్యాంకింగ్‌లో 71వ స్థానంలో ఉన్న ఆకర్షి, అమెరికాకు చెందిన నాలుగో సీడ్ బెయివెన్ జాంగ్‌ను ఓడించేంత దగ్గరకు వచ్చి, గంటా ఏడు నిమిషాల పాటు సాగిన పోరులో 20-22, 21-17, 21-17 తేడాతో ఓడిపోయింది.అమెరికన్ క్రీడాకారిణి భారీ ఆధిక్యంతో రెండవ గేమ్‌పై పట్టు సాధించింది, కానీ ఆకర్షి చివరి నిమిషాల్లో పుంజుకున్నప్పటికీ అది ఫలించలేదు. నిర్ణయాత్మక గేమ్ 17-17 స్కోరు వరకు సమంగానే సాగింది. ఆ తర్వాత జాంగ్ వరుసగా చివరి నాలుగు పాయింట్లు గెలుచుకుని మ్యాచ్‌ను కైవసంచేసుకుంది. ఈ ఓటమితో జాంగ్‌పై ఆకర్షి ఓటమిరికార్డు 0-3కి చేరింది. అంతకుముందు, జపాన్‌కు చెందిన మూడవ సీడ్ రికో గుంజీ చేతిలో కేవలం 31 నిమిషాల్లో 21-11, 21-11 తేడాతో ఓడిపోవడంతో తాన్యా హేమంత్ ప్రస్థానం ముగిసింది. యూఎస్ ఓపెన్ తొలి రౌండ్‌లో కూడా ఈ జపనీస్ షట్లర్ చేతిలో తాన్యా ఓడిపోయిన తర్వాత, ఇన్ని వారాల వ్యవధిలో గుంజీ చేతిలో ఆమెకు ఇది రెండవ ఓటమి.

## హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌కు యూరప్ కంపెనీతో
# రూ.9,500 కోట్ల మెగా ఒప్పందం




**ముంబయి,జులై 3:** దేశీయ ఐటీ దిగ్గజం హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ యూరప్‌కు చెందిన ఫార్చ్యూన్ గ్లోబల్-50 కంపెనీ నుంచి 1.14 బిలియన్ డాలర్ల విలువైన ఐటీ సేవల కాంట్రాక్ట్‌ను దక్కించుకుంది. భారత కరెన్సీలో ఈ ఒప్పందం విలువ రూ.9500 కోట్లు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2026-27లో భారతీయ ఐటీ సంస్థ ప్రకటించిన తొలి బిలియన్ డాలర్ల మెగా డీల్ ఇదే కావడం గమనార్హం.ఈ ఒప్పందం ఐదేళ్ల పాటు అమల్లో ఉంటుంది. 2026 జూలై నుంచి 2031 డిసెంబర్ వరకు కొనసాగనున్న ఈ కాంట్రాక్ట్‌ను మరో ఐదేళ్లు పొడిగించుకునే అవకాశం కూడా ఉంది. ఈ ఒప్పందం ద్వారా హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌కు యేటా సుమారు 228 మిలియన్ డాలర్ల ఆదాయం సమకూరే అవకాశముందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ఈ ప్రాజెక్టు కింద క్లయింట్‌కు చెందిన గ్లోబల్ డిజిటల్ వర్క్‌ప్లేస్, ఎంటర్‌ప్రైజ్ నెట్‌వర్క్‌ల కోసం కృత్రిమ మేధస్సు ఆధారిత ఆపరేటింగ్ మోడల్‌ను హెచ్‌సీఎల్ రూపొందించనుంది. మొత్తం 1.14 బిలియన్ డాలర్ల విలువైన ఈ ఒప్పందం పూర్తిగా కొత్త వ్యాపారం కావడం మరో ప్రత్యేకతగా కంపెనీ వెల్లడించింది.ఈ మెగా డీల్ హెచ్‌సిఎల్‌కే కాకుండా భారతీయ ఐటీ రంగానికి కీలక మైలురాయిగా భావిస్తున్నారు. 2024 జనవరి తర్వాత భారతీయ ఐటీ రంగానికి లభించిన నాలుగో బిలియన్ డాలర్లకు పైబడిన ఒప్పందం ఇదే. ప్రపంచవ్యాప్తంగా ఐటీ సేవల డిమాండ్ మందగించిన పరిస్థితుల్లో కూడా భారీ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని ఈ ఒప్పందం స్పష్టం చేస్తోంది.మరోవైపు, హెచ్‌సిఎల్‌కు మూడేళ్ల తర్వాత లభించిన తొలి మెగా కాంట్రాక్ట్ ఇదే. గతంలో 2019లో జిరాక్స్ సంస్థతో 1.3 బిలియన్ డాలర్ల విలువైన ఐటీ అవుట్‌సోర్సింగ్ ఒప్పందాన్ని హెచ్‌సీఎల్ కుదుర్చుకుంది. ప్రస్తుతం సంస్థ సీఈఓగా ఉన్న విజయకుమార్ నాయకత్వంలో కంపెనీ సాధించిన మూడో బిలియన్ డాలర్ల మెగా డీల్‌గా ఇది నిలిచింది.

# మూడోరోజూ లాభాల్లోనే సెన్సెక్స్, నిఫ్టీ




## ఐటి, హెల్త్‌కేర్, మెటల్ షేర్ల మద్దతు

**ముంబయి,జులై 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజు లాభాలతో ముగిశాయి. అమెరికా ఉపాధి గణాంకాలు అంచనాలకు తగ్గట్టుగా లేకపోవడంతో ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోతపై ఆశలు పెరగడం మార్కెట్లకు ఊతమిచ్చింది. ఐటీ, హెల్త్‌కేర్, మెటల్ షేర్లలో కొనుగోళ్లు పెరగడంతో సెన్సెక్స్ 262 పాయింట్లు పెరిగి 77 వేల 764 వద్ద ముగియగా నిఫ్టీ 95 పాయింట్లు లాభపడి 24 వేల 271 స్థాయికి చేరుకుంది. గత మూడు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ దాదాపు 1.7 శాతం, నిఫ్టీ 1.7 శాతం మేర ర్యాలీ తీసాయి.భారతి ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు మార్కెట్‌కు ప్రధాన మద్దతిచ్చాయి. బిఎస్ఇలో మిడ్‌క్యాప్‌సూచీ 0.25శాతం క్షీణించగా స్మాల్‌క్యాప్‌సూచీ మాత్రం 0.09శాతంపెరిగింది. మొత్తంగాచూస్తే బాంబే స్టాక్ఎక్స్ఛేంజిలో 2257 కంపెనీల షేర్లుపెరిగితే 1986 షేర్లు క్షీణించాయి. 202 షేర్లుమాత్రం స్థిరంగా కొనసాగాయి. డాలరుతో రూపాయి మారకం విలువలు 95.18వద్ద ముగిసింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు 1.43శాతంపెరిగి రూ.1,47,850వద్ద కొనసాగింది. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు ఫ్యూచర్ ధరలు బ్యారెల్‌కు 71.85 డాలర్లవద్దకొనసాగాయి ఇక షేర్లపరంగాచూస్తే పిబి ఫిన్‌టెక్ షేరు దాదాపు 6 శాతం పడిపోయింది. భారీ బ్లాక్‌డీల్‌ల కారణంగా ఈ షేరుపై అమ్మకాల ఒత్తిడి కనిపించింది. బజాజ్ ఫైనాన్స్ తొలి త్రైమాసికంలో కొత్త రుణాలు 20 శాతం పెరగడంతో షేరు లాభపడింది. సుమిటోమో కెమికల్ ఇండియా 13 శాతానికిపైగా ఎగిసింది.

సెమీకండక్టర్ గ్లాస్‌కోర్ సబ్‌స్ట్రేట్ వ్యాపారంలో జాయింట్‌వెంచర్ ఒప్పందం ఇందుకుకారణమైంది.హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ యూరప్‌కు చెందిన ఫార్చ్యూన్ గ్లోబల్50 కంపెనీతో కృత్రిమ మేధస్సు ఆధారిత డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఒప్పందం కుదుర్చుకోవడంతో షేరు దాదాపు 6 శాతం పెరిగింది.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిట్లు వరుస త్రైమాసికంతో పోలిస్తే తగ్గడంతో షేరు దాదాపు 4శాతం నష్టపోయింది. జైడస్ లైఫ్‌సైన్సెస్ క్యాన్సర్ గుర్తింపు పరీక్ష కోసం అపోలో హాస్పిటల్స్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడంతో షేరు లాభపడింది. పిసి జువెల్లర్ తొలి త్రైమాసిక ఆదాయం 21 శాతం పెరగడంతో షేరు 4 శాతం ఎగిసింది. మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్షియల్ సర్వీసెస్ అంచనాలకుతగ్గ డేటాతో షేరు 5శాతానికి పైగా పడిపో యింది. ఐపీఓ అప్‌డేట్‌నాక్ ప్యాకేజింగ్ ఐపీఓకు పెట్టుబడిదారుల నుంచి భారీ స్పందన లభించింది. ఈ ఇష్యూ చివరి రోజు నాటికి 83.14 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఒక్కో షేరు ధరను 161 నుంచి 170 రూపాయల మధ్య నిర్ణయించారు.

## ఇన్సూరెన్స్‌దేఖో-రెన్యూబైల విలీనం
### రూ.4 వేల కోట్ల ఐపిఒకు సన్నాహాలు




**న్యూఢిల్లీ,జులై 3:** దేశంలోని ప్రముఖ బీమా పంపిణీ వేదిక ఇన్సూరెన్స్ దేఖో, ఇన్సూర్‌టెక్ సంస్థ రిన్యూబై విలీన ప్రక్రియ తుది దశకు చేరుకుంది. మరో కొద్ది రోజుల్లో ఈ విలీనం పూర్తయ్యే అవకాశముంది. ఈ విలీనం అనంతరం ఏర్పడే సంయుక్త సంస్థ 2026-27 ఆర్థిక సంవత్సరంలో భారీ స్థాయిలో ఐపిఒకు సన్నాహాలు చేస్తోంది.ఇన్సూరెన్స్‌దేఖో వ్యవస్థాపకుడు అంకిత్ అగ్రవాల్, రిన్యూబై చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఇంద్రనీల్ చటర్జీ మాట్లాడుతూ విలీన ప్రక్రియ చివరి దశలో ఉందన్నారు. 2027 మార్చి 31 నాటికి స్టాక్ ఎక్స్ఛేంజీల్లో కంపెనీని లిస్ట్ చేయడమే లక్ష్యమని, సుమారు రూ.3,500 కోట్ల నుంచి రూ.4,000 కోట్ల పరిమాణంలో ఐపిఒను తీసుకురావాలని సంస్థ యోచిస్తున్నట్లు తెలిపారు. ఇందులో కొత్త ఈక్విటీ షేర్ల జారీతో పాటు ప్రస్తుతం ఉన్న వాటాదారులు విక్రయించే ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉంటుంది. సెప్టెంబరునాటికి సెబీకి డిఆర్‌హెచ్‌పిదాఖలుచేయాలని నిర్ణయించారు. విలీనం ద్వారా ఇన్సూరెన్స్‌దేఖోకు ఉన్న డిజిటల్ బీమా మార్కెట్‌ప్లేస్ బలం, రిన్యూబైకి ఉన్న ఏజెన్సీ ఆధారిత పంపిణీ వ్యవస్థ ఒకే వేదికపైకి రానున్నాయి. జీవిత బీమా, ఆరోగ్య బీమా, సాధారణ బీమా విభాగాల్లో సంస్థ మరింత బలోపేతం కావడంతో పాటు రెండుమూడుశ్రేణి నగరాల్లో విస్తరణకు ఊతం లభించనుంది. భారత్‌లో డిజిటల్ బీమా, ఆర్థిక సేవల రంగాలపై పెట్టుబడిదారుల ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఐపిఒకు ప్రాధాన్యం ఏర్పడింది. వ్యాపార విస్తరణ, సాంకేతికతలో పెట్టుబడులు, పంపిణీ వ్యవస్థ బలోపేతం కోసం మూలధనం సమీకరించడమే ఈ పబ్లిక్ ఇష్యూ ప్రధాన లక్ష్యంగా సంస్థ భావిస్తోంది. ప్రణాళిక ప్రకారం ముందుకు సాగితే, 2026-27 ఆర్థిక సంవత్సరంలో భారత ఇన్సూర్‌టెక్ రంగంలో అత్యంత ప్రాముఖ్యమైన ఐపీఓలలో ఇది ఒకటిగా నిలిచే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## ఐపిఒకు వస్తున్న పార్లేజీ
### రూ.9530 కోట్లు సేకరణ లక్ష్యం




**ముంబయి,జులై 3:** ప్రముఖ ఆహార ఉత్పత్తులసంస్థ పార్లేజి స్టాక్ మార్కెట్లోకి ప్రవేశిస్తోంది. వచ్చే యేడాది భారీ ఐపిఒకు రావాలని కంపెనీ నిర్ణయించింది. ఈ ఐపిఒ ద్వారా రూ.9,530 కోట్లు నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఐపిఒ సమయంలో కంపెనీ వ్యాల్యుయేషన్‌ను 10.5 బిలియన్ డాలర్లకు సుమారు రూ.1 లక్ష కోట్లకు పైగా అంచనా వేస్తున్నారు. దాదాపు వందేళ్లుగా ప్రైవేట్ సంస్థగా కొనసాగుతున్న పార్లే ప్రొడక్ట్స్ పబ్లిక్ ఇష్యూకు రానుండటం భారత కార్పొరేట్ రంగంలో ఒక ముఖ్యమైన పరిణామం. ఈ ఐపిఒ ప్రక్రియను నిర్వహించేందుకు కంపెనీ ఇప్పటికే కోటక్ మహీంద్రా క్యాపిటల్, యాక్సిస్ క్యాపిటల్, హెచ్‌ఎస్‌బిసి సెక్యూరిటీస్‌లను సలహాదారులుగా నియమించుకున్నట్లు తెలుస్తోంది. 1929లో ముంబైలోని విలే పార్లేలో ప్రారంభమైన ఈ సంస్థను చౌహాన్ కుటుంబం ప్రమోట్ చేస్తోంది. పార్లేజీ, క్రాక్‌జాక్, మొనాకో, హైడ్ అండ్ సీక్ వంటి ఐకానిక్ బిస్కెట్లతో పాటు మ్యాంగో బైట్, మెలోడీ, పాపిన్స్ వంటి మిఠాయిలతో ఈ బ్రాండ్ దేశ ప్రజలకు దగ్గరైంది. అమెరికా, యూకే, కెనడా, మధ్యప్రాచ్యం, ఆఫ్రికా దేశాలతో పాటు పలు దేశాల్లో పార్లే ఉత్పత్తులకు బలమైన మార్కెట్ ఉంది. 2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ కార్యకలాపాల ఆదాయం 8.5 వృద్ధితో రూ.15,568 కోట్లకు చేరింది. నికరలాభాలు రూ.979 కోట్లుగా నమోదయ్యాయి. ఐపిఒ ఊహాగానాలపై స్పందించిన కంపెనీ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మయాంక్ షా, ప్రస్తుతం వ్యాపార వృద్ధిపైనే దృష్టి సారిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ ఐపిఒ వస్తే ఇది భారత ఎఫ్ఎంసజి రంగంలోని అతిపెద్ద ఐపిఒలలో ఒకటిగా నిలిచిపోతుంది.

## ఇపిఎఫ్ఒలో 31లక్షల నిష్క్రియఖాతాలు




**న్యూఢిల్లీ,జులై 3:** కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల భవిష్య నిధి (ఇపిఎఫ్) చందాదారుల కోసం సరికొత్త ఇపిఎఫ్ స్కీమ్2026ను నోటిఫై చేసి డిజిటల్ లావదేవీలకు శ్రీకారం చుట్టింది. మరోవైపు దేశవ్యాప్తంగా సుమారు 31 లక్షల నిరుపయోగ ఇపిఎఫ్ ఖాతాల్లో దాదాపు రూ.9,330 కోట్లకు పైగా కార్మికుల సొమ్ము క్లెయిమ్ చేయకుండా మూలుగుతోందన్న సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. 1952 నాటి పాత పథకం స్థానంలో జూన్ 29 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త ఇపిఎఫ్ స్కీమ్ 2026, నిబంధనలను సరళతరం చేయడం, వ్యవస్థను డిజిటలైజ్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల దేశవ్యాప్తంగా సుమారు 8 కోట్ల మంది యాక్టివ్ చందాదారులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ సంస్కరణల నేపథ్యంలో కార్మికుల పదవీ విరమణ పొదుపు ఎంత పెద్ద మొత్తంలో వారికి చేరకుండా నిలిచిపోయిందో కూడా తెలుస్తోంది. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ సమాచారం ప్రకారం 2026 మార్చి 31 నాటికి దేశవ్యాప్తంగా 30,91,862 నిరుపయోగ ఖాతాలు ఉన్నాయి. వీటిలో సుమారు రూ.9,330 కోట్లు క్లెయిమ్ చేయని నిల్వలు ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే పరిస్థితి స్వల్పంగా మెరుగుపడినప్పటికీ, సమస్య తీవ్రత మాత్రం తగ్గలేదు. 2025 మార్చి 31 నాటికి 31.83 లక్షల ఖాతాల్లో రూ.10,181 కోట్లు ఉండగా, యేడాది వ్యవధిలో నిరుపయోగ ఖాతాల సంఖ్య 92,000, క్లెయిమ్ చేయని మొత్తం రూ.851 కోట్లు తగ్గింది. ఇప్పటికీ దాదాపు 31 లక్షల ఖాతాలు నిద్రాణంగా ఉండటం ఆందోళన కలిగించే అంశం. ఆధార్‌తో అనుసంధానమైన నిరుపయోగ ఖాతాలు, వాటిలోని మొత్తం, ఆటోసెటిల్‌మెంట్ స్థితి వంటి వివరాలను ఇపిఎఫ్ఒ గోప్యంగా ఉంచింది. రూ.5 లక్షలకు పైగా బ్యాలెన్స్ ఉన్న నిరుపయోగ ఖాతాల వివరాలు కోరగా, ఆ ఫార్మాట్‌లో డేటా నిర్వహించడం లేదని బదులిచ్చింది. కొత్త సంస్కరణలు అమలు చేస్తున్నప్పటికీ, కార్మికుల కష్టార్జితం వారికి చేరడంలో దశాబ్దాలుగా ఉన్న సవాళ్లు ఇంకా కొనసాగుతున్నాయని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

## బులియన్ రంగంలో తప్పని ఒడిదుడుకులు

**ముంబయి,జులై 3:** అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అమెరికా సహా వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకుల వడ్డీ రేట్ల విధానాలు, పెట్టుబడిదారుల సెంటిమెంట్ రాబోయే రోజుల్లో బంగారం ధరలను శాసించనున్నాయని ప్రపంచ పసిడిమండలి నివేదించింది. 2026 యేడాది మొదటి భాగం బంగారం మార్కెట్‌కు అత్యంత అస్థిరమైన కాలంగా నిలిచింది. జనవరి నెల చివరలో అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ధర ఔన్స్‌కు 5,405 డాలర్ల చారిత్రక రికార్డు స్థాయికి చేరిన పసిడిధరలు అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు మారడం, డాలర్ బలోపేతంకావడం, ఇన్వెస్టర్లు పెద్దఎత్తున లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో జూన్ చివరి నాటికి ధర 4,002 డాలర్లకు పడిపోయింది.

ఇది రికార్డు గరిష్ఠం నుంచి దాదాపు 26 శాతం భారీపతనంకావడం గమనార్హం. అమెరికా ఇరాన్ మధ్యరేగిన సైనిక ఉద్రిక్తతలు బంగారానికి రక్షణగానిలిచాయి. డబ్ల్యుజిసి నివేదిక ప్రకారం, ఆసియా, అమెరికా ట్రేడింగ్ సమయాల్లోనే బంగారంధరల్లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. అంతర్జాతీయ పసిడి మార్కెట్‌లో ప్రస్తుతం ఆసియా దేశాల పెట్టుబడిదారులే అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని డబ్ల్యూజీసీ వెల్లడించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.